
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



16

కడప

మంగళవారం 1 ఆగస్టు 2017



6 లో

నేటి నుంచి ఎమ్మార్ టీకా

7.63 లక్షల మంది పిల్లలు లక్ష్యం



16 లో

కార్పొరేట్‌తో ప్రైవేటు విద్యాసంస్థలను ముడిపెట్టొద్దు

కార్పొరేట్ విద్యాసంస్థలతో ప్రైవేటు పాఠశాలలను ముడిపెట్టవద్దని జిల్లా ప్రైవేటు పాఠశాలల ఐక్యవేదిక నాయకులు ధ్వజమెత్తారు. తమపై కమర్షియల్, ప్రొవిజనల్ ట్యాక్స్‌లు విధిస్తే విద్యార్థులపై ఫీజుల భారం తప్పదని తెలిపారు. నగరంలో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు.



6 లో

కస్తూర్బా స్కూళ్లలో భయం..భయం

కస్తూర్బా స్కూళ్లకు రక్షణ కరువైంది. పాఠశాలలు అయితే నిర్మించారు కానీ.. వాటికి ప్రహరీలు నిర్మించకపోవడంతో.. స్కూళ్లలోకి యథేచ్ఛగా పాములు, తేళ్లు వంటి విషపురుగులు వస్తుండడంతో.. విద్యార్థులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటున్నారు.



రైల్వేకోడూరు ప్రాంత రైతులను వణికిస్తున్న ఏనుగులు

గజ.. గజ

వివరాలు మధ్యపేజీల్లో

రైల్వేకోడూరు ప్రాంతంలో ఏటా పండ్లతోటలపై ఏనుగులు పడి ధ్వంసం చేస్తున్నాయి. అటవీ శివారు గ్రామాల్లో ఏనుగులు పండ్లతోటలపైపడి నాశనంచేస్తున్నాయి. సహజంగా అడవుల్లో ఆహారం దొరకనప్పుడు అటవీ శివారుగ్రామాల్లో ఉన్న పండ్లతోటలపై పడుతున్నాయి. ఆదివారంరాత్రి, సోమవారం తెల్లవారుజామున రైల్వేకోడూరు మండలంలోని ఎస్.కొత్తపల్లె పరిసరప్రాంతాల్లో పండ్లతోటలపై గజరాజులు పడి ధ్వంసం చేశాయి. రాత్రివేళల్లో బొప్పాయి, అరటి, మామిడితోటల్లోపడి నాశనం చేస్తుండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



ఏనుగుల దాడిలో దెబ్బతిన్న అరటి తోట

ఒకప్పుడు అక్కడ 1.18 ఎకరాల విస్తీర్ణంలో శ్మశానం ఉండేది. ఏటేటా బక్కచిక్కిపోయి ఇప్పుడది కేవలం 8 సెంట్లకు తగ్గిపోయింది. కడప నగర శివారులోని ఈ ప్రాంతంలో భూముల రేట్లు భారీగా పెరగడంతో కబ్జాదారులు దీన్ని కొంచెం కొంచెంగా ఆక్రమించుకున్నారని స్థానికులు చెబుతున్నారు. చింతకొమ్మదిన్నె మండలం నరసరామయ్యగారిపల్లెలో పరిస్థితి ఇదీ... సర్వే నిర్వహించాలని గ్రామస్థులు కోరుతున్నారు.



6 లో

శ్మశానం కబ్జా!

- విలువ రూ.కోటి
- పాతగుంతల్లోనే శవాల ఖననం
- పట్టించుకోని అధికారులు

డ్వాక్రా రుణాల్లో గిల్లుడు

- రుణం కావాలంటే డబ్బులివ్వాల్సిందే
- కుయ్యో..మొర్రో అంటున్న మహిళలు



మహిళ సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి వారిని ఆర్థికంగా ప్రోత్సహించేందుకు రుణాలను మంజూరు చేస్తోంది. పావలావడ్డీ రుణాలు, బ్యాంకు లింకేజీ ద్వారా కోట్లాది రూపాయలను అందజేస్తోంది. అయితే డ్వాక్రా మహిళలకు ఇచ్చే రుణాల్లోను కొంతమంది గిల్లుడు కార్యక్రమం మొదలెట్టారు. రుణం కావాలంటే ఇచ్చే డబ్బును బట్టి పర్సంటేజీ ఇవ్వాల్సిందే. లేకుంటే రుణం.. గిణం జాన్తానై. సంఘాల సభ్యుల నుంచి వసూలు చేసేది కొంతమంది లీడర్లయినప్పటికీ డబ్బులు మాత్రం పైస్థాయి అధికారుల వరకు ముడుతున్నట్టు ఆరోపణలు వున్నాయి.

6 లో

ఆంధ్రజ్యోతి కడప సిటీ కథనం 6లో

అర్జీదారుల ఖర్చులకు చేతికిస్తా

- సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వీడాలి
- జాప్యం చేస్తే తహసీల్దార్ల జీతాల్లో కోత : కలెక్టర్




ప్రజా వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్, ఆయేషా తల్లికి ఇంటిస్థలం పత్రం అందిస్తున్న కలెక్టర్, జేసీ

కడప, కోటిరెడ్డిసర్కిల్ : రెవెన్యూ పరమైన సమస్యల పరిష్కారంలో తహసీల్దార్లు నిర్లక్ష్యం వీడాలి. అర్జీదారులకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో జాప్యం చేస్తే ఆయా మండలాల తహసీల్దార్ల నుంచి అర్జీదారులకు బస్సు చార్జీలు, ఖర్చులకు వారి జీతాల్లో నుంచి చెల్లించాల్సి ఉంటుందని కలెక్టర్ బాబూరావునాయుడు హెచ్చరించారు. స్థానిక కలెక్టరేట్‌లోని మీ కోసం సమావేశంలో సోమవారం ప్రజా వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా మండలాల సమస్యలు మండల కార్యాలయాల్లోనే పరిష్కరించాలన్నారు. ఇందులో ఏమాత్రం అశ్రద్ధ వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల విన్నపాలను కలెక్టర్ వినడంతో పాటు అర్జీలను స్వీకరించి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

● రాజంపేట మండలం నుంచి 10 మంది అర్జీదారులు రెవెన్యూ పరమైన సమస్యలను కలెక్టర్ దృష్టికి తెచ్చారు. వీటిపై స్పందించిన కలెక్టర్ సమస్య పరిష్కారంలో జాప్యం చేసిన ఆ మండల తహసీల్దార్ జీతంలో కోత విధించి అర్జీదారుల బస్సు చార్జీలు, ఖర్చులు చెల్లించే విధంగా ఆదేశించారు.

● కడప నగరం అగాడికి చెందిన ఆయేషాకు కాళ్ళు, చేతులు పనిచేయకపోవడం వల్ల పడుతున్న ఇబ్బందులకు జాయింట్ కలెక్టర్ శ్వేత తెవతియా దృష్టికి తెచ్చారు. ఈ విషయమై వెంటనే స్పందించిన జేసీ ఆయేషా సంరక్షణ కోసం చొరవ తీసుకుని శివానందపురంలో ఇంటి స్థలం కేటాయించి కలెక్టర్ బాబూరావు నాయుడు చేతుల మీదుగా తల్లి షేక్‌ఆస్మాకు పట్టా పత్రం అందించారు. అదేవిధంగా వివిధ సమస్యలపై ప్రజలు అందించిన వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో నరసింహారావు, స్పెషల్ కలెక్టర్ నాగేశ్వరరావు, డీఆర్‌డీఏ పీడీ రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

కడప, ఐటీఐ సర్కిల్ : 2016-17 విద్యా సంవత్సరంలో బీఎస్సీ నర్సింగ్, ఎంఎల్‌టీ, ఆయుర్వేదిక్, హోమియోపతి, బీఎస్సీ అగ్రికల్చర్, బీవీఎస్‌వీ కోర్సుల్లో అడ్మిషన్ పొందిన విద్యార్థులు ఉపకార వేతనాల కోసం జ్ఞానభూమి వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు సరస్వతి తెలిపారు. నూతన కలెక్టరేట్ డి.బ్లాక్‌లో గల తన కార్యాలయంలో మాట్లాడుతూ జిల్లాలో ఆయా కళాశాలల్లో వివిధ కోర్సుల్లో చదువుకునే విద్యార్థులు ఉపకార వేతనాలు పొందడానికి ఈ-పాస్ ద్వారా దరఖాస్తు చేసుకునే వారన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ వారు గతేడాది డిసెంబరు 15న ఈ-పాస్ వెబ్‌సైట్‌ను రద్దు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు భారం తగ్గించి ఆయా కళాశాలల్లో అడ్మిషన్ పొందిన ప్రతి విద్యార్థికి ఉపకార వేతనాలు అందించాలనే లక్ష్యంతో ఈ-పాస్ స్థానంలో ప్రభుత్వం నూతనంగా జ్ఞానభూమి వెబ్‌సైట్‌ను ప్రవేశపెట్టి ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు బాధ్యతలను అప్పజెప్పిందన్నారు. గత డిసెంబరులో ఈ-పాస్ విధానం రద్దు చేయడంతో తరువాత కౌన్సెలింగ్ జరిగిన కోర్సుల్లో విద్యార్థులు ఉపకార వేతనాలు పొందే అవకాశం కోల్పోయారన్నారు. దీంతో 2016-17 విద్యా సంవత్సరంలో ఫ్రెష్ అడ్మిషన్ పొందిన బీఎస్సీ నర్సింగ్ (నాలుగేళ్లు), రెండేళ్ల బీఎస్సీ నర్సింగ్, పోస్టు బేసిక్ బీఎస్సీ నర్సింగ్, బీపీటీ, ఎంపీటీ, బీఎస్సీ ఎంఎల్‌టీ, బీఏఎంఎస్ బీహెచ్‌ఎంఎస్, బీఎస్‌వైఎస్ బీయుఎంఎస్ ఎండీ (ఆయుర్వేదిక్), ఎండీ (హోమియో) బీఎస్సీ (అగ్రికల్చర్) బీడీఎస్, లా కోర్సుల్లో జాయిన్ అయిన వారు పోస్టుమెట్రిక్ స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తు చేసుకోలేకపోయారన్నారు. ఇలా నష్టపోయిన విద్యార్థులకు 2016-17 విద్యాసంవత్సరంలో ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకుని ఫ్రెష్ విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంఘీక సంక్షేమ శాఖ 01.08.17 తేదీ నుంచి 30.8.17 వరకు జ్ఞానభూమి వెబ్‌సైట్ ద్వారా ఉపకార వేతనాలు పొందడానికి అవకాశం కల్పించిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



జిల్లాలో ఓ మోస్తరు వర్షం

కడప, ఐటీఐసర్కిల్ : జిల్లాలో ఆదివారం రాత్రి ఓ మోస్తరు వర్షం కురిసింది. సరాసరి వర్షపాతం 6.7 మి.మీ. కాగా మైలవరంలో అత్యధికంగా 38.6 మి.మీ. నమోదైంది. కడప డివిజన్ పరిధిలో గల 18 మండలాల్లో మొత్తం 141.2 మి.మీ., సరాసరి 7.8 మిమీ నమోదు కాగా టి.సుండుపల్లెలో 27.4 మి.మీ. వర్షపాతం నమోదైంది. రాజంపేట డివిజన్ పరిధిలోకి 17 మండలాల్లో 110.6 మి.మీ. సరాసరి 6.5 మి.మీ. నమోదు కాగా రాజంపేటలో 25 మి.మీ., జమ్మలమడుగులో 16 మండలాల్లో 90.2 మి.మీ., సరాసరి 5.6 మిమీ కాగా అత్యధికంగా మైలవరంలో 38.6 మి.మీ. వర్షపాతం నమోదైంది. కడపలో 13 మి.మీ., వల్లూరులో 12.4, పెండ్లిమర్రిలో 13.4, సీకేదిన్నెలో 3.2, చెన్నూరులో 10.6, కమలాపురంలో 16.3, ఎర్రగుంట్ల 2.4, రాయచోటి 5.8, చిన్నమండెం 7.4, సంబేపల్లె 2.4, వీరబల్లి 7.2, టిసుండుపల్లె 27.4, ఎల్‌ఆర్‌పల్లె 2.8, రామాపురం 10.2, గాలివీడు 6.2, రాజంపేట 25, నందలూరు 13.4, కోడూరు 24.2, ఓబులవారిపల్లె 12.8, పుల్లంపేట 9, చిట్వేలి 14.6, పోరుమామిళ్ల 3, కాశినాయన 3.2, ఒంటిమిట్ట 5.4, జమ్మలమడుగు 26, మైలవరం 38.6, కొండాపురం 4, ప్రొద్దుటూరు 9.2, మైదుకూరు 2.2, రాజుపాలెం 2, పులివెందుల 2, లింగాల 2.2, సింహాద్రిపురం 4.2 మి.మీ., వర్షపాతం నమోదైంది.



మధ్య తరగతి పారిశ్రామికవేత్తలకు

రూ.10 లక్షల సబ్సిడీ

రామచంద్రారెడ్డి, కాపు కార్పొరేషన్ ఈడీ



ఇంటర్వ్యూ

కడప, కోటిరెడ్డిసర్కిల్

కాపు, తెలగ, బలిజ, ఒంటరి సామాజిక వర్గం గ్రూపునకు ప్రభుత్వ సూచనల మేరకు ఎంపిక చేయబడిన లబ్ధిదారులకు, మధ్య తరగతి పారిశ్రామికవేత్తలకు రూ.10 లక్షలు సబ్సిడీ, ఆర్థిక సహాయంగా లభిస్తుందని కాపు కార్పొరేషన్ ఈడీ రామచంద్రారెడ్డి తెలిపారు. కార్పొరేషన్ ద్వారా కాపు సామాజికవర్గానికి అందించనున్న ఎంఎస్‌ఎంఈ పథక అమలు తీరు తెన్నులను ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో ఆయన వెల్లడించారు.

ప్రశ్న: గ్రూపులో ఎంతమంది పారిశ్రామికవేత్తలు ఉండాలి..?

జవాబు: కనీసం 3 నుంచి 5 మంది కాపు సామాజికవర్గ పారిశ్రామిక వేత్తలు కలిసి ఓ కొత్త ఎంఎస్‌ఎంఈ పరిశ్రమను ప్రారంభించవచ్చు.

ప్రశ్న: రుణ సౌకర్యం ఏ మేరకు కల్పిస్తున్నారు..? సబ్సిడీ, బ్యాంకు రుణం ఎంత..?

జవాబు: మొత్తం రూ.25 లక్షల రుణ సౌకర్యం ఉంటుంది. ఇందులో లబ్ధిదారుడి వాటా రూ.5 లక్షలు కాగా ప్రభుత్వ సబ్సిడీ రూ.10 లక్షలు, బ్యాంకు రుణం 10 లక్షలు ఉంటుంది.

ప్రశ్న: లబ్ధిదారులు తిరిగి ఎంత చెల్లించాల్సి ఉంటుంది..?

జవాబు: బ్యాంకు రుణం రూ.10 లక్షలకు వడ్డీతో సహా మొత్తం చెల్లించాలి.

ప్రశ్న: ఈ పథకం ద్వారా జిల్లాలో ఎన్ని యూనిట్లు ఏర్పాటు చేస్తున్నారు..?

జవాబు: వంద యూనిట్ల స్థాపన లక్ష్యంగా పెట్టుకున్నాం. దరఖాస్తులు కూడా అధికంగానే వచ్చాయి.

ప్రశ్న: ఈ పథకం పొందడానికి కావాల్సిన అర్హత ఏమిటి..?

జవాబు: గ్రూపులోని సభ్యులందరూ కాపు సామాజిక వర్గానికి చెందిన వారై ఉండాలి. ఏపీలోనే పరిశ్రమ ఏర్పాటు చేసుకోవాలి. వార్షికాదాయం రూ.6 లక్షలకు మించరాదు. ఈ పథకానికి రిజిస్ట్రేషన్ చేయించడానికి అభ్యర్థులు 21 నుంచి 50 సంవత్సరాల లోపు వయస్సు ఉన్నవారు అర్హులు.

ప్రశ్న: ఎంపిక ప్రక్రియ ఎలా ఉంటుంది..?

జవాబు: జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన ఎంపిక ప్రక్రియ ఉంటుంది. ఈ కమిటీలో డీఐసీ జీఎం, ఎల్‌డీఎం, డీడీఎం, కాపు కార్పొరేషన్ ఈడీ, న్యాబ్‌కాన్స్ నుంచి ఒక ప్రతినిధి ఉంటారు.

ప్రశ్న: ఎంపికైన వారికి ఏదైనా శిక్షణ ఇస్తున్నారా..?

జవాబు: వ్యాపార అభివృద్ధి కార్యక్రమం కింద మూడు రోజుల పాటు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు శిక్షణ ఇస్తాం.

ఎస్సీలపై చిన్నచూపు చూస్తున్నారని కలెక్టర్‌కు మాలమహానాడు వినతి

కడప, అర్బన్ : పెండ్లిమర్రి మండలం గంగన్నపల్లెకు చెందిన దాదాపు 20 మంది మాదిగలు, 20 మంది మాలలు కలిసి సర్వే నెంబరు 1438లో 80 ఎకరాలు చెట్లు తొలగించి సాగు చేసిన భూమిని కొంతమంది ఫారెస్టు అధికారులు ఈ భూమి ఫారెస్టు డిపార్టుమెంట్‌దని సాగు చేస్తున్న భూమిలో నుంచి పంపివేశారని ఎస్సీలంటే అంత చిన్నచూపు ఎందుకని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు వెంకటన్న సోమవారం కలెక్టర్‌ను కలిసి న్యాయం చేయాలని వినతిపత్రం సమర్పించారు.

క్రైమ్ జోన్

దోపిడీకి పాల్పడ్డ దంపతుల అరెస్టు

55 గ్రాముల బంగారు నగలు స్వాధీనం



నిందితుల వివరాలు తెలియజేస్తున్న డీఎస్పీ నాగేశ్వర్‌రెడ్డి

కడప, క్రైం : కడప నగరం నబీకోటలో ఈనెల 13వ తేదీ మధ్యాహ్నం ఇంట్లో దుస్తులు కొనుగోలకు వెళ్లి ఒంటరిగా వున్న మహిళపై దాడి చేసి బంగారు నగలు, నగదును దోపిడీ చేసిన దంపతులను బిల్టప్ సర్కిల్ వద్ద తాలూకా పోలీసులు అరెస్టు చేశారు. సీసీఎస్ పోలీసుస్టేషన్‌లో సోమవారం సీసీఎస్ డీఎస్పీ నాగేశ్వర్‌రెడ్డి అర్బన్ సీఐ భాస్కర్‌రెడ్డి, తాలూకా ఎస్ఐ రాజరాజేశ్వర్‌రెడ్డితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించి దంపతుల వివరాలను వెల్లడించారు. కర్నూలు జిల్లా చాగలమర్రి మండలం నారాయణపల్లి గ్రామానికి చెందిన గాలిపోతుల రాజేష్ అలియాస్ శేఖర్, గాలిపోతుల కళావతి అలియాస్ బుజ్జి జీవనోపాధి నిమిత్తం వీరు కడపకు వచ్చి ఆచారి కాలనీలో నివాసం వుంటున్నారు. నబీకోటకు చెందిన జ్యోతి ఇంట్లోనే వస్త్ర వ్యాపారం నిర్వహించుకుంటుండేది. గతంలో దంపతులు జ్యోతి వద్దనే పలు దుస్తులు కొనుగోలు చేశారు. ఈనెల 13న భార్యాభర్తలు మధ్యాహ్నం 2 గంటలకు జ్యోతి ఇంటికి వెళ్లారు. ఇంట్లో ఆమె ఒక్కతే వుండడంతో జ్యోతి కాళ్లు, చేతులు కట్టి దాడికి పాల్పడ్డారు. జ్యోతి ఒంటిపై వున్న 55 గ్రాముల బంగారు నగలు, రూ.3 వేలు నగదు దోచుకుని భార్యాభర్తలు పరారైనట్లు తెలిపారు. దొంగిలించిన బంగారు నగలతో కర్నూలుకు వెళ్లేందుకు బిల్టప్ సర్కిల్ వద్ద వున్నట్లు సమాచారం వచ్చింది. అర్బన్ సీఐ భాస్కర్‌రెడ్డి, తాలూకా ఎస్ఐ రాజరాజేశ్వర్ రెడ్డి, సిబ్బందితో భార్యాభర్తలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 55 గ్రాముల బంగారు నగలు స్వాధీనం చేసుకొని వారిని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు.

సిబ్బందిని అభినందించిన ఎస్పీ : దోపిడీ కేసును ఛేదించడంలో కృషి చేసిన సీఐ భాస్కర్‌రెడ్డి, ఎస్ఐ రాజరాజేశ్వర్‌రెడ్డి, ఏఎస్ఐ మల్లయ్య, హెడ్ కానిస్టేబుళ్లు విశ్వనాధరెడ్డి, మురళి, జగన్, శ్రీదేవి,మురళీక్రిష్ణుడు, పీసీలు వెంకటసుబ్బయ్య, బాషలను సీసీఎస్ డీఎస్పీ అభినందించారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

జమ్మలమడుగు రూరల్ : జమ్మలమడుగు పట్టణంలోని కోటవీధిలో సోమవారం ఉదయం ఇళ్ల నాగరత్న అనే మహిళ తలకు పూసుకునే మందు తాగి ఆత్మహత్యాప్రయత్నం చేసింది. స్థానికులు, బంధువులు వెంటనే ఆమెను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం 108 వాహనంలో ప్రొద్దుటూరు ఆస్పత్రికి తీసుకెళ్లారు. బాధితురాలి భర్త చిట్టీల వ్యాపారం చేస్తూ అప్పుల బాధతో ఇది వరకే మృతి చెందాడు. అప్పులిచ్చిన వారి బెదిరింపులతోనే తాను ఆత్మహత్యాప్రయత్నం చేసినట్లు పోలీసులకు ఫోన్‌లో తెలిసింది.

వేర్వేరు ఘటనల్లో 9 మందిపై కేసు నమోదు

వేంపల్లె : వేంపల్లె బిడాలమిట్టలో జరిగిన వేర్వేరు ఘటనల్లో తొమ్మిది మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నరేంద్రకుమార్ తెలిపారు. బిడాలమిట్టకు చెందిన పటాన్ రజియా ఆమె కుమారుడు సలీంలపై దాడి చేసినందుకు అబ్దుల్ రజాక్, బిడాలమిట్ట వల్లి, అబ్దుల్ మరో నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అలాగే అబ్దుల్ రజాక్ పేరు చెప్పుకొని బిడాలమిట్ట ప్రాంతంలో ప్రజల వద్ద ఇంటి పన్ను, జనన ధ్రువీకరణ పత్రాల కోసం అక్రమంగా డబ్బులు వసూలు చేసి తమకు చెడ్డపేరు తీసుకొస్తున్నారని రహీం, సలీంలపై కేసు నమోదు చేశామన్నారు. అబ్దుల్ రజాక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గునిపాటి కేశవులు హఠాన్మరణం

ఓబులవారిపల్లె/రైల్వేకోడూరు: ప్రముఖ పారిశ్రామిక వేత్త, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మంగంపేట మాజీ సర్పంచ్ గునిపాటి కేశవులు సోమవారం ఉదయం గుండెపోటుతో మరణించారు. గునిపాటి మరణ వార్త విన్న మంగంపేట గ్రామం మూగబోయింది. మంగంపేటలో గునిపాటి రంగమ్మ-చెన్నయ్యలకు రెండవ సంతానం గునిపాటి కేశవులు 1953లో జన్మించారు. పేద కుటుంబంలో జన్మించిన గునిపాటి అంచలంచెలుగా ఎదిగి తన కుటుంబానికి సమాజంలో ఒక గుర్తింపు తెచ్చారు. పేదరికం నుంచి ఎదిగిన వ్యక్తి గునిపాటికి పేదలంటే అభిమానం. ఒక వ్యక్తి తనకు ఆపద వచ్చిందని ఆశ్రయిస్తే ఎదుటి వ్యక్తి కష్టాలను తన కష్టంగా భావించే వ్యక్తి గునిపాటి. ఇంటగెలిచి రచ్చ గెలవాలన్న సామెతలాగా గ్రామంలో కులమతాలకతీతంగా పేద ధనికుడు అందరూ సమానమేనని అందరి వాడయ్యాడు. 1988లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గునిపాటి కేశవులను సర్పంచ్ అభ్యర్థిగా నిలపాలని అప్పట్లో గ్రామం కోరింది. పోటీ అనివార్యం అయ్యింది. అప్పట్లో జరిగిన ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిచి ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో 2001 వరకు ఏకగ్రీవ సర్పంచ్‌గా పేరుగాంచారు. 2003లో ఏపీఎండీసీండీసీ బైరైటీస్ గనుల విస్తరణలో స్వచ్ఛందంగా డేంజర్ జోన్‌లోని కట్టడాలను తొలగించి గ్రామ పరిరక్షణ కమిటీ గౌరవాధ్యక్షుడిగా సంస్థ అభివృద్ధికి తోడ్పడి నిర్వాసితులకు తగు పరిహారం అందడంలో గునిపాటి కృషి విశేషం. 1998 నుంచి 2004 వరకు మూడుసార్లు జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో పార్లమెంట్ నియోజకవర్గం నుంచి తన తమ్ముడు గునిపాటి రామయ్యకు తెలుగుదేశం అభ్యర్థిగా టికెట్టు తెచ్చుకోవడంలో పట్టువీడని విక్రమార్కుడిలా కృషి చేశారు. బైరైటీస్ గనుల విస్తరింపునకు కట్టడాలను తొలగించాలని ప్రభుత్వం ఆదేశిస్తే నిర్వాసిత కుటుంబాలకు సంస్థలో ఉద్యోగాలిస్తేనే ఖాళీ చేస్తామని స్పష్టం చేస్తూ బైరైటీస్ గనుల్లో పనులు స్తంభింపచేసి గ్రామ పరిక్షణ కమిటీ ద్వారా రిలే దీక్షలకు దిగి సంస్థలో నిర్వాసిత కుటుంబాలకు ఉద్యోగాలు వచ్చే వరకు పట్టువిడని దీక్షా పరుడు గునిపాటి. ఈరోజు ఏపీఎండీసీ మంగంపేట శాఖలో సుమారు 500 మంది ఉద్యోగాలు చేస్తున్నారంటే అది కేవలం గునిపాటి చలవే. ఏపీఎండీసీలో ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న నిర్వాసిత కుటుంబాల ఉద్యోగస్తులను పర్మినెంట్ చేయాలన్నదే గునిపాటి చివరి కోరిక. మంగంపేట గ్రామ పంచాయతీలో పేదరికం లేకుండా ప్రత్యక్షంగానో.. పరోక్షంగానో ఏదో విధంగా ప్రతి కుటుంబానికి ఉపాధి కల్పించి గ్రామస్తులకు అండగా ఉండాలన్న గునిపాటి సోదరుల కోరిక తీరకనే కాలం చెల్లడంతో మంగంపేట గ్రామ ప్రజల గొంతు మూగపోయింది. కేశవులుకు భార్య వెంకటలక్షుమ్మ, కుమారుడు గునిపాటిచెన్నరాయుడు, కుమార్తెలు రేవతి, భారతి, సుభాషిణి ఉన్నారు. ఆయన మరణవార్త వినగానే నాయకులు, కార్యకర్తలు, బంధువులు, మిత్రులు వేలాదిగా తరలివచ్చారు. కేశవులు కుమార్తె అమెరికాలో ఉన్నందున ఆమె రావడానికి మంగళవారం రాత్రి కావచ్చునని, బుధవారం ఉదయం అంత్యక్రియలకు ఏర్పాట్లు చేస్తున్నారు. మంగంపేటలోనే ఆయకు అంత్యక్రియలు చేస్తామని బంధువులు తెలిపారు. కేశవులు మరణవార్త తెలుసుకున్న టీడీపీ నాయకులు, కేంద్ర మాజీ మంత్రి సాయిప్రతాప్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే సుగుణమ్మ, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి హరిప్రసాద్, బీజేపీ నాయకులు గల్లా శ్రీనివాసులు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కట్టాబాలాజీ, ఓబులవారిపల్లె జడ్పీటీసీ సభ్యులు నాయుడోరిరమణ, టీడీపీ నాయకులు అతికారి వెంకటయ్య, కల్లాచలపతి, అనుములగుండం చంద్రమోహన్, కొవ్వూరునారాయణ, జోగినేనిమణి, గిద్దలూరు భాను, సీపీఐ నాయకులు శంకరయ్య, సీఐటీయూ నాయకులు చంద్రశేఖర్, గునిపాటి కుటుంబసభ్యులు, ఏపీయండీసీ సీఈవో కేధార్ నాధ్‌రెడ్డి, త్రివేణి జనరల్ మేనేజర్ రాంకుమార్, సర్వేసెక్షన్ అధికారి బెనర్జీ, కేశవులు స్నేహితులు నారాయణరెడ్డి, వైసీపీ నాయకులు ముద్దాబాబుల్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ సీహెచ్‌రమేష్‌బాబు, తదితరులు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.





విలపిస్తున్న కేశవులు భార్య వెంకటలక్షుమ్మ, నివాళులర్పిస్తున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు వాసు

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ అధికారుల దాడి

సుండుపల్లె : మండల కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై సోమవారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ నాగరాజు విలేకర్లతో మాట్లాడుతూ సుండుపల్లె సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంటల్స్, రిజిస్ట్రేషన్లకు సంబంధించి నిబంధనల రుసుం కంటే ప్రజల వద్ద నుంచి అధికంగా వసూలు చేసినట్లు సమాచారం రావడంతో దాడులు చేపట్టినట్లు తెలిపారు. అలాగే ఓ ప్రైవేటు వ్యక్తిని నియమించుకుని అతని ద్వారా లోఫీజు అని ప్రజల నుంచి అధిక మొత్తాన్ని వసూలు చేస్తున్నారనే ఆరోపణలు అందాయన్నారు. తమ దాడుల్లో రూ.66 వేల 75 నగదును స్వాధీనం చేసుకుని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్నామని వారు తెలిపారు. సాధారణంగా సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో నగదుతో పని లేదని, అన్నీ చలానాలు స్టాంపు రూపంలో ఉన్నాయని తెలిపారు. 9 మంది డాక్యుమెంట్లను పరిశీలించగా నగదు ఉన్నట్లు వారు తెలిపారు. అనంతరం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రికార్డులు పరిశీలించడంతో పాటు సబ్ రిజిస్ట్రార్ మహబూబ్ బాషాను విచారించారు. ఈ దాడుల్లో ఏసీబీ సీఐలు సుధాకర్‌రెడ్డి, రామచంద్ర, ఏసీబీ సిబ్బంది పాల్గొన్నారు.



సబ్‌రిజిస్ట్రార్ మహబూబ్‌బాషాను విచారిస్తున్న ఏసీబీ అధికారులు

చైన్‌స్నాచర్ అరెస్టు

మూడు బంగారు చైన్లు, బైక్, 5 సెల్‌ఫోన్లు స్వాధీనం

ప్రొద్దుటూరు క్రైం : ఒంటరిగా వెళ్తున్న మహిళలను టార్గెట్ చేసుకుని, ఏడాది కాలంగా పట్టణంలో, పరిసర గ్రామాల్లో గొలుసు, సెల్‌ఫోన్ల చోరీలకు పాల్పడుతూ వచ్చిన చెన్నుపల్లి ప్రసన్నకుమార్ అనే చైన్‌స్నాచర్‌ను ప్రొద్దుటూరు మూడవ పట్టణ పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. అతడి నుంచి రూ.3.25 లక్షల విలువ చేసే మూడు బంగారు చైన్లు, ఐదు సెల్‌ఫోన్లు, ఒక బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. సోమవారం సాయంత్రం స్థానిక డీఎస్పీ కార్యాలయం అవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇన్‌చార్జి డీఎస్పీ భక్తవత్సలం పై వివరాలను వెల్లడించారు. డీఎస్పీకి వచ్చిన సమాచారంతో అర్బన్ సీఐ సదాశివయ్య, మూడవ పట్టణ ఎస్ఐలు కృష్ణంరాజునాయక్, నరసయ్యలు తమ సిబ్బంది గంగాధర్, రఘునాధరెడ్డి, ప్రసాద్‌లతో కలిసి జమ్మలమడుగు రోడ్డు పొట్టిపాడు క్రాస్ వద్ద నిందితుడు ప్రసన్నకుమార్ ఉండగా అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో ప్రసన్నకుమార్ సూపర్‌బజార్‌రోడ్డు నాగుల కట్టవీధికి చెందిన వాడని, ఇతను ఇంటర్మీడియట్ వరకు చదువుకుని విలాసాలకు అలవాటుపడి గొలుసు దొంగతనాలతో పాటు, సెల్‌ఫోన్లు దొంగిలించేవాడని తెలిసిందని డీఎస్పీ భక్తవత్సలం వివరించారు. ఇతను గత ఏడాది జూలైలో చాపాడు మండలం పల్లవోలు నుంచి ఖాదరపల్లికి వెళ్లే మార్గంలో ఓ మహిళ మెడలోని మూడున్నర తులాలు బంగారు తాళిబొట్టు సరుడును తెంచుకుని పారిపోయాడన్నారు. అదే నెల చివరలో గోకుల్‌నగర్‌వీధిలో ఓ మహిళ మెడ నుంచి 3 తులాలు బంగారు తాళి బొట్టు సరుడును, ఈ ఏడాది జూన్ 22న సూపర్‌బజార్‌రోడ్డులో ఓ ఇంటిలోకి జొరబడి ఐదు సెల్‌ఫోన్లను దొంగిలించాడు. జూలై 17న వైఎంఆర్ కాలనీ అరవిందాశ్రమం క్రాస్ వద్ద ఒంటరిగా వెళ్తున్న మహిళ మెడలోని రెండున్నర తులాలు చైన్‌ను తెంచుకునిపారిపోయినట్లుగా విచారణలో నిందితుడు ప్రసన్నకుమార్ అంగీకరించినట్లు డీఎస్పీ తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా, మేజిస్ట్రేట్ రిమాండుకు అదేశించినట్లు డీఎస్పీ చెప్పారు. సమావేశంలో సీఐలు సదాశివయ్య, వెంకటశివారెడ్డి, ఓబులేసు, ఎస్ఐలు కృష్ణంరాజునాయక్, నరసయ్య, మధుమల్లేశ్వరరెడ్డి, చిన్నపెద్దయ్య, సిబ్బంది ఉన్నారు. ఈ ఘటనకు సంబంధించి మరొకరిని అరెస్టు చేయాల్సి ఉందని డీఎస్పీ తెలిపారు.



నిందితుడి అరెస్టు వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ భక్తవత్సలం

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు

ఒంటిమిట్ట : ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు తప్పవని రాజంపేట ఆర్డీవో వీరబ్రహ్మం హెచ్చరించారు. ఆయన సోమవారం సాయంత్రం తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ భూములు ఎక్కడెక్కడ ఆక్రమణకు గురైయ్యాయో గుర్తించి నివేదిక తయారు చేయాలని తహసీల్దార్‌కు సూచించారు. అలాగే అర్హులైన పేదప్రజలందరికీ ఇళ్ళ స్థలాలు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈయన వెంట తహసీల్దార్ శ్రీనివాసులరెడ్డి ఉన్నారు.

పండ్లతోటల పెంపకం లాభదాయకం



సదస్సులో మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాసులరెడ్డి, హాజరైన రైతులు

ఒంటిమిట్ట : రైతులు పండ్లతోటల పెంపకం చేపట్టడం మంచి లాభదాయకమని తహసీల్దార్ శ్రీనివాసులరెడ్డి అన్నారు. మండల పరిషత్ సభాభవనంలో సోమవారం వెలుగు అధ్వర్యంలో పండ్లతోటల పెంపకంపై రైతులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండ్లతోటల పెంపకం కోసం ప్రభుత్వం అనేక ప్రోత్సాహక బహుమతులను అందిస్తోందని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఎంపీడీవో వెంకటప్రసాద్ మాట్లాడుతూ మండలంలో ఉపాధి హామీ పథకం కింద 150 ఎకరాల్లో పండ్లతోటల పెంపకం చేపట్టడం జరుగుతోందన్నారు. రైతుల తమ పొలాల్లో వెంటనేగుంతలు తీయించుకొని పండ్లమొక్కలను నాటుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల మొక్కలు, వాటి సంరక్షణ, నీటి సరఫరా ఎరువులను ఉచితంగా అందించడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ సమావేశంలో ఉపాధి ఏపీవో పార్థసారధి, టీడీపీ నాయకులు బొడ్డే సుబ్బానాయుడు, వెలుగు ఏపీఎంలు వెంకటేష్, ప్రకాష్, రైతులు పాల్గొన్నారు.

ఎంఆర్ టీకాలపై అవగాహన ర్యాలీ

సిద్దవటం : చిన్నపిల్లలకు ప్రాణాంతకమైన మీజిల్స్, రూబెల్లా వ్యాధులను నిర్మూలించాలని ఎంఆర్ వ్యాక్సిన్‌పై ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించామని పొన్నవోలు పీహెచ్‌సీ వైద్యాధికారి వర్ధన్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని సిద్దవటం ఎగువపేట హైస్కూల్ నుంచి పోలీస్ లైన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ఎంఆర్ వ్యాక్సిన్ 9నెలల వయస్సు నుంచి 15 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు టీకాలు వేయించాలని అవగాహన కల్పించామన్నారు. మీజిల్స్(తట్టు), రూబెల్లా ద్వారా పిల్లల్లో నిమోనియా, మెదడు వ్యాధి మొదలగు వ్యాధులు సోకే అవకాశం ఉందన్నారు. రూబెల్లా వలన పుట్టబోయే పురిటి బిడ్డకు లోపాలు, మొదడకు సంబంధించి వ్యాధులు వస్తాయని విద్యార్థులకు అవగాహన కల్పించామన్నారు. మండలంలో ఎంఆర్ వ్యాక్సిన్ ఆగస్టు 1వ తేదీ నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు అన్ని పాఠశాలలో అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో వేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంఈవో హేమలత, ఏపీఎండీవో జయసింహ, ఉపాధ్యాయులు సీహెచ్‌వో బాలకేశమ్మ, ఏఎన్ఎం సిబ్బంది పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

కడపలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించాలని రాస్తారోకో



రాస్తారోకో చేస్తున్న ఆర్‌టీయూ జిల్లా కార్యదర్శి బి.ఓబయ్య

సిద్దవటం : కడపలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించాలని సిద్దవటంలో సోమవారం ఆర్‌టీయూ జిల్లా కార్యదర్శి బి.ఓబయ్య అధ్వర్యంలో మండల ఆటో యూనియన్ కార్మికులతో కలిసి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ కడప జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి కావాల్సినంత భూమి అందుబాటులో ఉండి విద్యుత్ రవాణాకు, రైల్వే, విమాన మార్గం కడపలో ఉన్నాయని ఆయన కొనియాడారు. కడపలో నాణ్యమైన ఉక్కు గనులు, ఖనిజ సంపద కూడా ఉందని తెలిపారు. కడప జిల్లాలోని పెండ్లిమర్రి నుంచి లింగాల వరకు చిత్తూరు జిల్లాలో ఉక్కు కొండలుగా పేరుగాంచిన గుర్రంకొండ గనులు ఉన్నాయన్నారు. గతంలో విశాఖ, ఉక్కు చట్టంలో లేనప్పటికీ ఆంధ్రుల హక్కుగా పోరాటాలు జరిగిన కారణంగా విశాఖలో ఉక్కు పరిశ్రమ ఏర్పడిందని తెలిపారు. అదేవిధంగా కడపలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించాలని విభజన చట్టం షెడ్యూల్ 13లో పొందు పరిచారన్నారు.

కడపలో ఉక్కు పోరాట కమిటీ చేపట్టిన నిరాహార దీక్షలు 25వ రోజుకు చేరుకున్న ప్రభుత్వం స్పందించలేదన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కనకరాజు, బాలసుబ్బయ్య, ఆటో యూనియన్ అధ్యక్షులు, కార్యదర్శి ఇమామ్, వరప్రసాద్, వెంకట సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

దేవాదాయ శాఖ భూములు వేలం

సిద్ధవటం : మండల పరిధిలోని పలు దేవాలయాలకు సంబంధించిన భూములకు సోమవారం వేలం పాటు నిర్వహించామని దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి సుబ్బారెడ్డి తెలిపారు. స్థానిక రంగ నాయకస్వామి ఆలయంలో సోమవారం వేలంపాట నిర్వహించగా శాకరాజుపల్లెలోని 74 సెంట్లు భూమికి మాత్రమే కౌలు రైతు దక్కించుకున్నారు. వెలుగుపల్లె, మూలపల్లె, జంగాలపల్లె, వంతాటిపల్లె గ్రామాలలోని భూములను ఆయా ఆలయాల పూజారులు సాగు చేసుకుంటు వాడుచున్నారన్నారు. మిగిలిన భూములకు నీటి వసతి లేనందున కౌలు రైతులు ముందుకు రాలేదని వీటికి త్వరలో మళ్ళీ ఒక రోజు కేటాయిస్తామని ఆయన తెలిపారు.

దాడి కేసులో జైలు శిక్ష

సిద్దవటం : మండల పరిధిలోని లింగంపల్లె గ్రామ నివాసి చెన్నయ్యకు ఘర్షణ కేసులో జడ్జి 6నెలలు జైలు శిక్ష, 3వేలు జరిమానా విధించినట్లు ఏఎస్ఐ చెన్నయ్య తెలిపారు. నంబుల చిన్నచెన్నయ్య అదే గ్రామానికి చెందిన శివ అనే వారిద్దరి మధ్య గత ఏడాది 12-08-2016వ తేదీన వాదులాట జరగడంతో మాటామాట పెరిగి ఘర్షణకు దిగి చెన్నయ్యను శివ కర్రతో కొట్టి తలపై రక్తగాయ పరచడంతో కోర్టులో వాదోపవాదాలపై సోమవారం సిద్దవటం జడ్జి రాజశేఖర్ 6 నెలలు జైలు శిక్ష, 3వేల జరిమానా విధించినట్లు ఏఎస్ఐ చెన్నయ్య తెలిపారు.

పండ్లతోటలను పెంపొందించాలి

నందలూరు : పండ్లతోటలు, గడ్డిపెంపకం, అవెన్యూ ప్లాంటేషన్‌ను పెంపొందించాలని ఎంపీడీవో మల్లీశ్వరి పేర్కొన్నారు. సోమవారం మండల సమాఖ్య కార్యాలయంలో పండ్లతోటలు, గడ్డిపెంపకం, అవెన్యూ ప్లాంటేషన్‌పైన లబ్ధిదారులు, రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పండ్లతోటల పెంపకంలో భాగంగా ప్రతి రైతు తమ పొలాల్లో గుంతలుఈ నెల 7వ తేదీ లోపు అలాగే మొక్కలు గుంతులు ఈ నెల 20వ తేదీలోపు పూర్తి చేయాలన్నారు. ఇప్పటికీ 10 మంది రైతులు 22 ఎకరాల్లో గుంతలు తీయడం మొదలు పెట్టారని అన్నారు. మిగిలిన రైతులు కూడా గుంతలు తీయాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్‌ను కూడా మొదలు పెట్టాలని సూచించారు.

గడ్డి పెంపకంలో భూమి లీజుకు ఇచ్చే యజమానికి సంవత్సరానికి ఎకరాకు 19 వేలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గడ్డి పెంచుకునే వారికి జాబ్‌కార్డు ఉంటే సంవత్సరానికి పొలం ఖర్చులకు 15 వేలు డబ్బు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి వ్యవసాయాధికారి నాగలక్ష్మీ, ఏపీఎం సంజీవరావు, ఈజీఎస్ సిబ్బంది, వెలుగు సీసీలు రైతులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ పంపిణీ

సిద్దవటం : మండలంలోని టక్కోలు గ్రామ పంచాయతీ ఖాజీపల్లెకు చెందిన ఆనంద్‌రెడ్డికి సీఎం రిలీఫ్‌ఫండ్ మంజూరైందని ఎంపీపీ ఆర్.నరసింహారెడ్డి తెలిపారు. ఆనందరెడ్డికి మోకాళ్ళ ఆపరేషన్ జరిగి 7లక్షలు ఖర్చు అయ్యిందన్నారు. ఈ మేరకు సీఎం రిలీఫ్‌ఫండ్‌ను దరఖాస్తు చేసుకోగా 5,10,426 రూపాయలు మంజూరైందని తెలిపారు. నగదు చెక్కును టీడీపీ మండల ఇన్‌చార్జి మేడా మధుఊధన్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు ఎస్.మోహన్‌రెడ్డి, శంకర్‌రెడ్డి మరికొందరు పాల్గొన్నారు.



బాధితునికి చెక్కును అందజేస్తున్న మండల ఇన్‌చార్జి మేడా మధుసూధన్‌రెడ్డి

వికలాంగులకు ఇళ్ళ స్థలాల మంజూరుకు తహసీల్దార్‌కు వినతి

సిద్దవటం : సిద్దవటం వికలాంగులకు ఇళ్ళ స్థలాల మంజూరు కొరకు సోమవారం తహసీల్దార్ మహబూబ్‌చాంద్‌కు వికలాంగుల మండల అధ్యక్షుడు బత్తెన వెంకటయ్య వినతిపత్రం అందజేశారు. వినతిపత్రంతో పాటు ఇళ్ళస్థలాల పట్టాల దరఖాస్తులు కూడా అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ తక్షణమే చర్యలు చేపట్టి ఇళ్ళ పట్టాలు మంజూరు చేస్తామని తహసీల్దార్ తెలిపారని అధ్యక్షుడు వెంకటయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ నాయకులు ఎన్.బాల సుబ్బయ్య, కనకరాజు, కె.యానాది పాల్గొన్నారు.



వికలాంగుల అధ్యక్షుడు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

సినిమా గైడ్

రాజంపేట

సమద్ :నిన్నుకోరి
సుదర్శన్ :నాకు నేనే తోపు తురుము
పీవై : ఫిదా
బీఎస్: డిజె
(దువ్వాడ జగన్నాథమ్)
ఎన్ఎస్ఆర్:గౌతమ్‌నంద

శాన్విస్కూల్‌ను సందర్శించిన రిటైర్డ్ జడ్జి

రాజంపేట రూరల్ : రాజంపేట మండల పరిధిలోని బోయనపల్లెలో ఏర్పాటు చేసిన శాన్విస్కూల్‌ను కడప జిల్లా రిటైర్డ్ జడ్జి గౌస్‌బాషా సోమవారం సందర్శించారు. సీబీఎస్ఇ రికగ్నేషన్ వచ్చిన సందర్భంగా స్కూల్‌ను పరిశీలించారు. పాఠశాలలో ఉన్నటువంటి వసతులు, తరగతి గదుల నిర్మాణం, చుట్టుపక్కల వాతావరణం, విద్యార్థులకు అందిస్తున్న భోజన సదుపాయాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నాజర్, జానీబాషా, ప్రభుత్వ జేఏపీ లక్ష్మీనారాయణ, రమేష్‌నాయుడు, గుల్జార్‌బాషా, జ్యోతీశ్వర్‌బాషా, సురాజ్, సహారా విశ్వనాథరెడ్డి, సీఈవో శంకర్‌రాజు, శాన్వి ప్రిన్సిపాల్ సోమశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరమైన వ్యాధుల నివారణ కోసం ఎంఆర్ వ్యాక్సిన్

రాజంపేట : ఎంతో ప్రమాదకరమైన మీజిల్స్, రూబెల్లా వ్యాధుల నివారణ చర్యల్లో భాగంగా భారతదేశం వ్యాప్తంగా పిల్లలకు అన్ని పాఠశాలలో ఎంఆర్ వ్యాక్సిన్‌లను అందజేయడం జరుగుతుందని రాజంపేట ఆర్డీవో వీరబ్రహ్మం సోమవారం పేర్కొన్నారు. రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రి నుంచి రాజంపేట పాత బస్టాండు వరకు విద్యార్థులు, ఉపాధ్యాయులు అంగన్‌వాడీ కార్యకర్తలు, రాజంపేటలోని ప్రముఖులు, మండల స్థాయి అధికారులతో కలిసి రాజంపేట పాతబస్టాండు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఆర్ వ్యాక్సిన్‌లపై అవగాహన కార్యక్రమంలో భాగంగా పాంప్లెట్లను హెల్పింగ్ హ్యాండ్స్ అధ్వర్యంలో పంపిణీ చేశారు. 40 రోజుల పాటు ఈ వ్యాక్సిన్‌లను విద్యార్థులకు అందించడం జరుగుతుందన్నారు. ఆగస్టు 1వతేదీ నుంచి అన్ని పాఠశాలలోని పిల్లలకు సెప్టెంబర్ 8వతేదీ వరకు టీకాలు వేయించడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ సానె శేఖర్, ఎంపీడీవో బాలమునిస్వామి, మున్సిపల్ కమీషనర్ రమణారెడ్డి, డాక్టర్ శివకుమార్, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మెన్ వడ్డె రమణ, పట్టణ టీడీపీ అధ్యక్షులు సంజీవరావు, జన్మభూమి కమిటీ సభ్యులు అబ్దుల్లా, హెల్పింగ్‌హ్యాండ్స్ అధ్యక్షులు రమణా, కనికిరెడ్డి, రామ్మోహన్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.




రాజంపేటలో ర్యాలీని ప్రారంభిస్తున్న ఆర్డీవో వీరబ్రహ్మం, ఒంటిమిట్టలో ఎంఆర్ వ్యాక్సిన్‌పై ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

ఒంటిమిట్టలో..

ఒంటిమిట్ట : తహసీల్దార్ శ్రీనివాసులరెడ్డి, ఎంపీడీవో వెంకటప్రసాద్, వైద్యాధికారి రాజశేఖర్‌లు అన్నారు. ఎంఆర్ వ్యాక్సిన్‌పై సోమవారం వైద్య ఆరోగ్య శాఖ అధ్వర్యంలో అధికారులు ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ జనార్ధన్‌రెడ్డి, ఈవోపీఆర్‌డీ సుబ్బరాయుడు, పీహెచ్ఎన్ ఉమామహేశ్వరి, టీడీపీ నాయకులు సుబ్బానాయుడు, హెల్త్‌సూపర్ వైజర్‌బాషాలతో పాటు ఏఎన్ఎంలు ఆశాలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నందలూరులో...

నందలూరు : మీజిల్స్, రూబెల్లా వ్యాధులు ప్రభళకుండా ఎంఆర్ వ్యాక్సిన్‌తో తరిమికొట్టాలని తహసీల్దార్ దార్ల చంద్రశేఖర్ ఎంపీడీవో మల్లీశ్వరి పేర్కొన్నారు. సోమవారం డాక్టర్ షమీరాభాను అధ్వర్యంలో విద్యార్థులచే మండల ప్రాధమిక ఆరోగ్య కేంద్రం నుండి బస్టాండు కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో పిచ్చయ్య, పీహెచ్ఎన్ షంషాద్‌బేగం, హెల్త్ సూపర్‌వైజర్‌లు జయరామయ్య, విజయకుమారి, పీడీ గోపాలకృష్ణ, వైద్యసిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సుండుపల్లెలో..

సుండుపల్లె : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి మిజిల్స్, రుబెల్లా టీకాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి సమీర మాట్లాడుతూ ఈ టీకా రెండు వ్యాధులకు ఒక్కటే టీకా వేయించాలన్నారు. దీని వల్ల తట్టు, కంటిలోపం సమస్యలను నివారించవచ్చునని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి




లారీని ఢీకొన్న టాటా మ్యాజిక్, మ్యాజిక్‌లో ఇరుక్కుపోయిన డ్రైవర్, మరో వ్యక్తి

రాజంపేట టౌన్ : రాజంపేట మండలం ప్రమాదాలకు నిలయమైన ఎర్రబల్లి, నూతన ఆర్టీవో కార్యాలయ సమీపంలో ఎక్కువగా ప్రమాదాలు జరగడం అనవాయితీగా మారింది. సోమవారం కూడా టాటామ్యాజిక్, లారీ ఢీకొన్న సంఘటనలో ఒక వ్యక్తి మృతి చెందగా ఇరువురికి తీవ్రగాయాలైయ్యాయి. సోమవారం మధ్యాహ్నం కడప నుంచి టాటా మ్యాజిక్ వస్తుండగా, రాజంపేట నుంచి కడపకు లారీ వెళుతుండగా ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. లారీని టాటా మ్యాజిక్ ఢీకొనడంతో టాటా మ్యాజిక్ నుజ్జునుజ్జు అయ్యింది. అందులోని ఒక వ్యక్తి మృతి చెందాడు. దాదాపు 40-45 సంవత్సరాలలోపు వయసు కలిగి ఉంటుందని, ఇతను ఒంటిమిట్ట మండలం మాధవరంలో టాటా మ్యాజిక్ ఆటోలో ఎక్కినట్లు సమాచారం. మృతి చెందిన వ్యక్తి యొక్క వివరాలు తెలియకపోవడంతో గుర్తు తెలియని మృతదేహంగా కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. టాటా మ్యాజిక్ డ్రైవర్ మల్లారెడ్డి తాళ్ళపాక గ్రామానికి చెందిన వెంకటేశ్వర్‌రాజులకు తీవ్రగాయాలైయ్యాయి. వీరికి మెరుగైన వైద్యం కోసం తిరుపతి ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న డీఎస్పీ రాజేంద్ర, ఎస్ఐ మహేష్ సంఘటనా స్థలానికి వెళ్ళి ప్రమాదానికి గల కారణాలను గుర్తించారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేష్ పేర్కొన్నారు.

12వ రోజూ రిలే దీక్షలు

రాజంపేట టౌన్ : రాజంపేటలోని పట్టణ కరెంటు సబ్‌స్టేషన్ ఎదురుగా 11 రోజులుగా చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు 12వ రోజుకు చేరుకున్నాయి. 12వ రోజు వర్గీకరణ దీక్షలో భాగంగా ఎంఆర్‌పీఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం చంద్రబాబునాయుడు మాదిగల పట్ల నిర్లక్ష్య ఆలోచన ధోరణి విడనాడి వెంటనే జరగబోవు అసెంబ్లీలో తీర్మానంచేసి అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకుపోవాలని ఎంఆర్‌పీఎస్ జాతీయ నాయకులు, కడప జిల్లా ఇన్‌చార్జి వెలగచెర్ల శివయ్యమాదిగ తెలియజేశారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలన్నారు.

'అన్నమాచార్య'లో క్యాంపస్ ఇంటర్వ్యూలు

రాజంపేట రూరల్ : స్థానిక అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల ఆదివారం, సోమవారం క్యాంపస్ ఇంటర్వ్యూలు జరిగాయి. జీజీకే టెక్నాలజీస్ హైదరాబాద్ సంస్థ వారు క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. క్యాంపస్ ఇంటర్వ్యూలకు అన్నమాచార్య విద్యార్థులు ఈఈఈ, ఈసీఈ, సీఎస్ఇ, ఐటీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు హాజరైయ్యారు. ఇందులో నిర్వహించిన మౌలిక పరీక్షల్లో భాగంగా 64 మంది విద్యార్థులు అర్హత సాధించినట్లు చివరగా హెచ్‌ఆర్ విభాగంలో 9 మంది విద్యార్థులు ఉద్యోగఅవకాశాలు పొందినట్లు ప్రిన్సిపాల్ నారాయణ పేర్కొన్నారు. ఇందులో సరిత, హెడ్ టాలెంట్ అక్విజిషన్ మరియూ కాష్ ఎగ్జిక్యూటివ్ టాలెంట్ అక్విజిషన్ సభ్యులు ఈ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ప్లేస్‌మెంట్ ఆఫీసర్ శ్రీనివాసరావు, కార్యదర్శి గంగిరెడ్డి, డైరెక్టర్ రామచంద్రారెడ్డి, వైస్ ఛైర్మన్ యల్లారెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అభిషేక్‌రెడ్డి, డైరెక్టర్ ప్రభాకర్‌రావు, విద్యార్థులను ప్రత్యేకించి అభినందనలు తెలిపారు.



పరీక్షలు రాస్తున్న విద్యార్థిని, విద్యార్థులు

మూతపడ్డ ప్రైవేటు పాఠశాలలు

రాజంపేట : పట్టణంలోని అన్ని ప్రైవేటు పాఠశాలలను సోమవారం మూసి వేసి నిరసన తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలల యూనియన్ నాయకుల ఆదేశాల ప్రకారం సోమవారం పాఠశాలలకు సెలవు ప్రకటించాల్సిందిగా జిల్లా నాయకులు ఆదేశించడంతో రాజంపేటలో అన్ని ప్రైవేటు పాఠశాలలు మూతపడ్డాయి. ముఖ్యంగా కమర్షియల్ ట్యాక్స్‌లు, ప్రొబిషన్ ట్యాక్స్‌లను రద్దు చేయాలని, ఇది వరకున్న విద్యుత్ చార్జీలను కేటగిరి 2 నుంచి 7 వరకు మార్చాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టాలనే 2017 సెల్ఫ్‌ఫైనాన్స్‌డ్ విద్యాచట్టంలోని మార్పులను విద్యావేత్తలతో చర్చలు జరపాలని వారు ప్రధానంగా డిమాండ్ తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు, ఎస్పీకి వినతిపత్రం అందజేశారు.



మూతపడి ఉన్న ప్రైవేటు పాఠశాల

విద్యుత్ ఒప్పంద కార్మికుల క్రమబద్ధీకరణపై అత్యవసర సమావేశం

రాజంపేట రూరల్ : ఈ నెల 2వ తేదీన విద్యుత్ ఒప్పంద కార్మికులు ఔట్‌సోర్సింగ్ సిబ్బంది క్రమబద్ధీకరణ అంశంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 2వ తేదీన సీఐటీయూ ఆఫీసులో అత్యవసర సమావేశం నిర్వహిస్తున్నట్లు రాజంపేట సీఐటీయూ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణా ప్రభుత్వం క్రమబద్ధీకరించిన అంశంలో భాగంగా ఇక్కడ కూడా ఎన్నో సంవత్సరాల నుంచి వెట్టిచాకిరి చేస్తున్న విద్యుత్ కార్మికులను రెగ్యులర్ చేసే విధానంపై ఒక కార్యచరణను రూపొందించుకునే అంశంలో భాగంగా అత్యవసర సమావేశం నిర్వహిస్తున్నట్లు డివిజనల్ సెక్రటరీ పి.బాలకృష్ణ పేర్కొన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర జనరల్ సెక్రటరీ బాలకాశి ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. ఈ సమావేశానికి విద్యుత్ కార్మికులు అధిక సంఖ్యలో హాజరుకావాల్సిందిగా సమావేశాన్ని విజయవంతం చేయాలని డివిజనల్ నాయకులు సుధాకర్, సురేంద్ర పిలుపునిచ్చారు.

10గంటలైనా ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందికి తెల్లవారదే..

రాజంపేట రూరల్ : పట్టపగలు ఉదయం 10 గంటలు అయినా రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన హైవిద్యుత్ బల్బులను ఆర్పే నాధుడే కరువైయ్యాడు. రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రాత్రి సమయంలో వేసిన లైటు ఉదయం 10 గంటలు అయినా ఆర్పేవారు లేకపోవడం శోచనీయం.

కస్తూర్బా స్కూళ్లలో భయం.. భయం


రాయచోటి కస్తూర్బా బాలికల పాఠశాలలో ఆరుబయట ఏర్పాటు చేసిన బట్టలు ఉతికే దిమ్మెలు

బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలి *కేంద్ర ప్రభుత్వ లక్ష్యం*

చదువు బాగానే ఉన్నా రక్షణ లేదు. *విద్యార్థుల తల్లిదండ్రులు*

ఊరికి దూరంగా కంపచెట్ల మధ్య ప్రహరీగోడలు లేక విషపురుగులు పాఠశాల లోపలకు వస్తున్నాయి. కలెక్టర్ స్పందించి ప్రహరీగోడలు ఏర్పాటు చేయాలి *విద్యార్థులు*


గాలివీడు కస్తూర్బా గాంధీ పాఠశాల చుట్టూ కంపచెట్లు మధ్య

రాయచోటి

బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలన్న లక్ష్యంతో దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కస్తూర్బా స్కూళ్ళకు రక్షణ కరువైంది. పాఠశాలలు అయితే నిర్మించారు కానీ.. వాటికి ప్రహరీ గోడ నిర్మించకపోవడంతో స్కూళ్ళలోకి యథేచ్ఛగా పాములు, తేళ్లు వంటి విషపురుగులు వస్తుండడంతో విద్యార్థులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటున్నారు. చదువు బాగానే ఉన్నా రక్షణ లేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

జిల్లాలోని 51 మండలాల్లోని 29 మండలాల్లో ఈ పాఠశాలలు ఏర్పాటు చేశారు. ఇక్కడ విద్యార్థులకు ఉచితంగా భోజనంతో పాటు, పుస్తకాలు, వసతి, కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వం చెల్లిస్తుంది. ఇదే సమయంలో గతంలో ఈ పాఠశాలల్లో చదివిన పలువురు విద్యార్థులు మంచి మార్కులు సాధించి ట్రిపుల్ ఐటి వంటి ప్రతిష్టాత్మక సంస్థలకు ఎంపిక అయ్యారు. మంచి ఉద్యోగాలు సైతం సాధించారు. ఫలితంగా కస్తూర్బా పాఠశాలల్లో చేరడానికి గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారని చెప్పవచ్చు.

ఊరికి దూరంగా స్కూళ్లు..

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలు అన్ని మండలాల్లోనూ ఊరికి దూరంగా గుట్టలు, బండ రాళ్ల మధ్యలో ఈ పాఠశాలలను ఏర్పాటు చేశారు. రాయచోటి మండలంలో సుండుపల్లె మార్గంలో కస్తూర్బాగాంధీ పాఠశాల పూర్తిగా పెద్ద పెద్ద బండరాళ్ళు, కంపచెట్ల మధ్యలో ఏర్పాటు చేశారు. పాఠశాలకు ఎదురుగా మామిడి తోట ఉంది. బట్టలు ఉతుక్కోవడానికి ఏర్పాటుచేసిన దిమ్మెలు ఆరుబయట ఉన్నాయి. అయితే ఈ పాఠశాలకు ప్రహరీ గోడ లేదు. దీంతో యథేచ్ఛగా ఇక్కడికి తేళ్లు, మండ్రగబ్బలు వస్తున్నాయి. ఎందరో విద్యార్థులు వీటిబారిన పడినట్లు సమాచారం. గత ఏడాది ఒకసారి పాఠశాలలోకి పాము కూడా వచ్చినట్లు తెలిసింది. అదేవిధంగా చిన్నమండెం మండలంలో ఏర్పాటుచేసిన కస్తూర్బాగాంధీ పాఠశాల కూడా మండల కేంద్రానికి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో రాయచోటి మార్గంలో ఉంది. ఇక్కడ కూడా స్కూల్ ఎడమ వైపున పెద్ద బండరాళ్లు, కంపచెట్లు ఉన్నాయి. ఈ స్కూల్‌లో కూడా గత ఏడాది రాత్రి వేళల్లో పాము వచ్చినట్లు విద్యార్థులు తెలిపారు. ఇక తేళ్లు, జర్రి వంటి వాటి గురించి చెప్పనవసరమే లేదు. సుండుపల్లె మండలంలో సైతం మండల కేంద్రానికి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో అడవిలో ఈ పాఠశాల ఉంది. ఇక్కడ కూడా తరుచూ విద్యార్థులు వీటి బారిన పడినట్లు సమాచారం.

అదేవిధంగా వీరబల్లి మండలంలోనూ మండల కేంద్రానికి దూరంగా రాయచోటి మార్గంలో పాఠశాలను ఏర్పాటు చేశారు. ఈ స్కూల్‌కు సమీపంలో ముళ్ళపొదలు, కంపచెట్లు ఉన్నాయి. రామాపురం మండలంలో జాతీయ రహదారికి సమీపంలో మండల కేంద్రానికి దాదాపు రెండున్నర కిలోమీటర్ల దూరంలో ఈ పాఠశాలను ఏర్పాటు చేశారు. ఈ విద్యాసంవత్సరం ప్రారంభం నుంచే ఇప్పటివరకు మూడుసార్లు దాదాపు ఎనిమిది మంది విద్యార్థులను తేళ్ళు కుట్టగా అర్ధరాత్రుల్లో సిబ్బంది వారిని ఆసుపత్రికి తరలించాల్సి వచ్చింది. అదేవిధంగా దాదాపు పది రోజుల కిందట ఒక నాగుపాము పిల్ల పాఠశాలలోకి వచ్చినట్లు, అయితే సిబ్బంది అప్రమత్తతో ఆ పామును చంపేసినట్లు తెలిసింది. లక్కిరెడ్డిపల్లె మండలంలో ఉన్న పాఠశాల కూడా ఊరికి వంకగడ్డన దూరంగా ఉంది. అసలు ఈ పాఠశాలకు సరైన దారి లేదు. కంపచెట్లు ఉన్నాయి. ఈ మార్గంలో మందుబాబుల హడావుడి ఎక్కువగా ఉంటుంది. గాలివీడు మండలంలోనూ మండల కేంద్రానికి కిలోమీటరు దూరంలో కొండ మీద ఈ పాఠశాలను ఏర్పాటు చేశారు. పాఠశాల చుట్టూ పెద్ద పెద్ద కంపచెట్లు, ముళ్ళపొదలు ఉన్నాయి. ఈ పాఠశాలల్లో తరుచూ పాములు, తేళ్లు, జెర్రి వంటి విషపురుగులు వస్తున్నట్లు విద్యార్థులు వాపోతున్నారు.

ప్రహరీగోడలు ఎప్పటికో ?

దాదాపు మూడు సంవత్సరాల కిందట కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలకు ప్రహరీగోడల నిర్మాణం కోసం టెండర్లు పిలిచారు. పనులు దక్కించుకున్న వాళ్లు ఆ తరువాత పనులు చేయకుండా నిలిపేశారు. దీంతో అప్పటి నుంచి ఈ విషయాన్ని పట్టించుకున్న నాధుడే కరువయ్యాడని చెప్పవచ్చు. నిత్యం విద్యార్థులకు ప్రమాదం పొంచి ఉన్నా ప్రహరీగోడల నిర్మాణం కోసం చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. అసలే పాఠశాలలు ఊరికి దూరంగా కంపచెట్ల మధ్యలో ఏర్పాటు చేశారు. వాటికి ప్రహరీగోడలు లేకపోవడంతో విషపురుగులు పాఠశాల లోపలకు వస్తున్నట్లు విద్యార్థులు వాపోతున్నారు. ఇకనైనా కలెక్టర్ స్పందించి కస్తూర్బాగాంధీ పాఠశాలలకు ప్రహరీగోడలు ఏర్పాటు చేయాలని విద్యార్థులు తల్లితండ్రులు కోరుతున్నారు.

శ్మశానం కబ్జా!

శ్మశానాన్ని సర్వే చేయించాలి

- గంగన్న, నరసరామయ్యగారిపల్లె

మా గ్రామంలోని శ్మశాన స్థలాన్ని కొలతలు వేయించి ఆక్రమణకు గురైన మేరకు తిరిగి స్వాధీనం చేసుకోవాలి. పాత గుంతల్లోనే ఒకే చోటనే శవాలను పూడ్చిపెట్టాలి. శవాలను పూడ్చిపెట్టాలంటే కష్టసాధ్యంగా మారింది.

రోడ్డు వేయించాలి

- రామక్రిష్ణ, నరసరామయ్యగారిపల్లె

శ్మశానానికి వెళ్లే రోడ్డు వేయించాలి. పంట పొలాలు సాగులో వున్నప్పుడు శవాలను శ్మశానానికి తీసుకువెళ్లాలంటే వరి పంటలో మోకాళ్లలోతు కాళ్లు ఇరుక్కుపోతాయి. రోడ్డు లేకపోవడంతో పొలాల్లోనే వెళ్లాలి.

ప్రహరీ ఏర్పాటు చేయాలి

- గురయ్య, నరసరామయ్యగారిపల్లె

శ్మశానానికి ప్రహరీ ఏర్పాటు చేయకపోతే వున్న కాసింత స్థలం కూడా లేకుండా పోతుంది. అధికారులు పరిశీలించి శ్మశానానికి రక్షణ కల్పించాలి. ఇప్పటికే ఇది పూర్తిగా కనుమరుగైంది. ఆలస్యం చేస్తే శ్మశానం అడ్రస్ లేకుండా పోతుంది.

కడప, ప్రకాష్‌నగర్

కడప నగరంలో భూరాబందులు శ్మశానాలనూ వదలడం లేదు. నగర పరిసర ప్రాంతాల్లో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. దీంతో ఆక్రమణదారులు ప్రభుత్వ భూమి కనిపిస్తే చాలు పక్కాగా కాజేస్తున్నారు. సంబంధిత అధికారులకు కాసులు ఎర చూపి ప్రభుత్వ భూమిని తమ వశం చేసుకుంటున్నారు. ప్రభుత్వ భూములనే కాదు... శ్మశానాలను కూడా వదలడం లేదు. శ్మశానానికి ప్రహరీగోడ లేకపోవడంతో ప్రతి ఏడాది అటు వైపు కొంత భాగం, ఇటు వైపు కొంతభాగం క్రమేనా శ్మశానం హారతి కర్పూరంలా హరించుకుపోతుంది. గ్రామంలో ఎవరైనా మృతి చెందితే ప్రజలు శ్మశానానికి తీసుకెళ్లారు. అయితే... శ్మశానం కొద్ది కొద్దిగా ఆక్రమణకు గురవుతోంది.

చింతకొమ్మదిన్నె మండలం నరసరామయ్యగారిపల్లె గ్రామానికి చెందిన శ్మశానం కబ్జా కోరల్లో ఇరుక్కుపోయింది. క్రిష్టాపురం పొలం సర్వే నెంబర్ 4/16లో స్మశానం 1.18 ఎకరాలు వుండేది. ప్రస్తుతం ఆ శ్మశానం 8 సెంట్లు మాత్రమే మిగిలింది. ఈ శ్మశానం రింగురోడ్డు పక్కనే వుండడంతో సెంటు రూ.లక్ష విలువ చేస్తుంది. ఈ లెక్కన శ్మశానం రూ. 1.20 కోట్ల విలువ చేస్తుందని సమాచారం. శ్మశానం చుట్టూ రైతుల పొలాలు ఉన్నాయి. వాటి మధ్యలో శ్మశానం వుంది. ఈ కారణంగా పంట పొలాలు సాగులో ఉన్నపుడు శవాలను పూడ్చాలంటే గుంతలో నీళ్లు ఊరుతుంటాయి. శవాన్ని గుంతలో వేయాలంటే నీళ్లపై తేలాడుతున్న సంఘటనలు కూడా లేకపోలేదు. అక్కడ సమాధులు నిర్మిస్తే కొత్త గుంతలు తీసేందుకు వీలు లేదు. పాత గుంతల్లోనే మృతదేహాలను పూడుస్తున్నారు. గతంలో శ్మశాన స్థలాన్ని రెవెన్యూ అధికారులు 9(2) ప్రకారం కొంతమందికి పత్రాలు ఇచ్చినట్లు తెలిసింది. చివరకు రెవెన్యూ లెక్కలో కేవలం 8 సెంట్లు మాత్రమే మిగిలింది. అది కూడా కాలక్రమేణా తరిగిపోతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నరసరామయ్యగారిపల్లె గ్రామంలో దాదాపు 200 కుటుంబాలు పైబడి నివాసముంటున్నారు. శ్మశానం పూర్తిగా ఆక్రమణకు గురవుతుండడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు సర్వే జరిపి ఆక్రమణకు గురైన శ్మశానాన్ని కాపాడి ప్రహరీగోడ రోడ్డు వేయించాలని ప్రజలు కోరుతున్నారు.

నేటి నుంచి ఎంఆర్‌టీకా కార్యక్రమం ప్రారంభం

కడప, వినాయకనగర్

జిల్లావ్యాప్తంగా జిల్లావైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మంగళవారం నుంచి మెజిల్స్, రూబెల్లా టీకా కార్యక్రమం ప్రారంభంకానుంది. జిల్లాలో 9 నెలల నుంచి 15ఏళ్లలోపు 7.63లక్షల మంది పిల్లలను అధికారులు గుర్తించారు. ఈ కార్యక్రమం మంగళవారం నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు జిల్లాలో కొనసాగుతున్నది. ఈ టీకాలు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలో సుశిక్షితులైన వైద్యఆరోగ్య కార్యకర్తలు పిల్లలకు టీకాలు వేయనున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు స్వచ్ఛందంగా టీకా కేంద్రాలకు తీసుకెళ్లి టీకాలు వేయించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, సమాజంపై వుంది. జిల్లావ్యాప్తంగా 7.489 టీకా కేంద్రాలను వైద్యఆరోగ్యశాఖ ఏర్పాటు చేసింది. అందులో 3765 పాఠశాలల్లో కూడా వున్నాయి.

డ్వాక్రా రుణాల్లో గిల్లుడు

కడప సిటీ, ఆంధ్రజ్యోతి

డ్వాక్రా స్వయంశక్తి గ్రూపులకు రుణాల మంజూరులో అధికారులు చేతివాటం ప్రదర్శిస్తున్నట్టు తీవ్ర ఆరోపణలు విన్పిస్తున్నాయి. గ్రూపు సభ్యులకు ఇచ్చే రుణాన్ని బట్టి పర్సంటేజీలు వసూలు చేస్తున్నారు. ఈ పర్సంటేజీలు లక్షల్లో వసూలు చేస్తున్నట్లు ప్రచారం వుంది. జిల్లాలో దాదాపు 26 వేల పైచిలుకు స్వయం సహాయక సంఘాలు వున్నాయి. మొత్తం 3 లక్షల పైచిలుకు సభ్యులు వున్నారు. గ్రూపు ఫెర్ఫార్మెన్స్, బ్యాంకుకు సక్రమంగా తిరిగి చెల్లించిన అప్పులను పరిగణలోకి తీసుకొని రూ.5 లక్షల పైబడి రుణాలు ఇస్తుంటారు. ఈ ఏడాది కేవలం 9 మున్సిపాలిటీలలో వున్న 11 వేల సంఘాలకు రూ.220 కోట్ల రుణాలు బ్యాంకు లింకేజీ ద్వారా ఇవ్వాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నారు. జిల్లా వ్యాప్తంగా అయితే దాదాపు రూ.500 కోట్లు పైబడి వుంటుందని అంచనా.

గిల్లుడే గిల్లుడు...

డ్వాక్రా సంఘాల సభ్యులకు రుణాలు మంజూరైన వెంటనే కొంతమంది ఆర్పీసీలు, టీమ్ లీడర్లు పర్సంటేజీలు వసూలు చేస్తున్నట్లు చెబుతున్నారు. రుణాన్ని బట్టి డబ్బులు తీసుకుంటున్నారు. ఒక్కో సభ్యురాలికి లక్ష వస్తే రూ.3 నుంచి 4 వేలు వసూలు చేస్తున్నట్లు చెబుతున్నారు. కడపలో అయితే పర్సంటేజీల కోసం సభ్యులపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తెస్తున్నట్లు చెబుతున్నారు. తిరిగి మరలా రుణం కావాలంటే డబ్బులివ్వాల్సిందేనని తెగేసి చెబుతున్నట్లు సమాచారం. గ్రూపులో పదిమంది సభ్యులుంటే లోన్ మంజూరు కాగానే ఒక్కొక్కరు లోన్ డబ్బులో నుంచి రూ.వెయ్యి ఇచ్చుకోవాల్సి వస్తుంది. అంటే మొత్తం రూ.10 వేలు సమర్పించుకోవాలి. రూ.వెయ్యిలో రూ.500 ఒక అధికారికి మిగతా రూ.500 గ్రూపు లీడర్లు తీసుకుంటున్నట్లు సమాచారం. ఎర్రముక్కపల్లె, చిన్నచౌకు, నాగరాజుపేట, సాయిపేట, అశోక్‌నగర్, ఐటీఐసర్కిల్, బాలాజీనగర్ ఇలా చాలా చోట్ల మహిళల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు చెబుతున్నారు. డబ్బులు ఇవ్వకపోతే ఎక్కడ రుణం రాదోనన్న భయంతో మహిళలు పర్సంటేజీలు ఇస్తున్నట్లు చెబుతున్నారు. మొత్తానికైతే జిల్లా అధికారులు స్పందించి ఈ దందాను అరికట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



ఆ భూములు వైవీయూవే

ఆరోపణలు కాదు..ఆక్రమణ వాస్తవం
నిర్ధారించిన రెవెన్యూ అధికారులు

కడప, వైవీయూ : ఇటీవల కొందరు గుర్తు తెలియని వ్యక్తులు వైవీయూ పరిధిలోని తూర్పు దిశగా వున్న భూములను కబ్జా చేశారు. వర్సిటీ అధికారులు కలెక్టర్‌కు, తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. విద్యార్థి సంఘాల ఆందోళనతో రెవెన్యూ అధికారులు సోమవారం వైవీయూ భూములను పరిశీలించారు. కబ్జా చేసిన భూములు వైవీయూవేనని రెవెన్యూ అధికారులు మ్యాప్ ఆధారంగా నిర్ధారించారు. ముందుగా వైవీయూలోని పరిపాలన భవనంలో వీసీ రామచంద్రారెడ్డి, రిజిస్ట్రార్ చంద్రయ్యలు పెండ్లిమర్రి తహసీల్దార్ ఆంజనేయులు, సర్వేయర్ చంద్రశేఖర్, వీఆర్వో వెంకటసుబ్బయ్యలు వర్సిటీ భూముల వివరాల గురించి చర్చించారు. అనంతరం తహసీల్దార్ తన సిబ్బందితో కబ్జాకు గురైన భూములను పరిశీలించి సర్వే నెంబర్ 1445, 1823, 1493, 1494, 1495, 1496, 17 సర్వే భూములు వైవీయూకు 1985లోనే ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేయించిందని రెవెన్యూ అధికారులు స్పష్టం చేశారు. వారంలోగా వైవీయూకు 652.34 ఎకరాలకు సంబంధించినంత వరకు సరిహద్దులను గుర్తించి వర్సిటీ అధికారులకు తెలియజేస్తామన్నారు. 385.93 ఎకరాలు సేకరించాల్సి వుందని వర్సిటీ అధికారులు రెవెన్యూ శాఖకు లేఖ రాస్తే వారి ఆదేశాల మేరకు సేకరించేందుకు సిద్ధంగా వున్నామని తహసీల్దార్ తెలిపారు. వైవీయూకు 652.34 ఎకరాలు రిజిష్టర్ అయిందని మిగతా 385.93 ఉందన్నారు. విద్యార్థి సంఘాల నేతలు నాగార్జున సీమక్రిష్ణ, నరసింహులు రిజిస్ట్రార్‌ను తహసీల్దార్‌ను కలిసి వర్సిటీ భూములను రక్షించాలని, హద్దులు కేటాయించాలని కోరారు. అధికారులు భూములపై వర్సిటీ అధికారులు అవగాహన కలిగి వుండాలన్నారు. భూముల సర్వేలో వైవీయూ డీఈ రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.



భూములను పరిశీలిస్తున్న తహసీల్దార్, సిబ్బంది, వీసీ రామచంద్రారెడ్డితో మాట్లాడుతున్న తహసీల్దార్

ఆరేళ్ల క్రితమే సూచించిన ఆంధ్రజ్యోతి

వైవీయూ భూములు అన్యాక్రాంతమవుతున్నాయని ఆరేళ్ల క్రితం హెచ్చరిస్తూ 'తవ్వుకుపోయినా అడిగేదెవరు' అనే శీర్షికన కథనం ప్రచురించింది. వైవీయూకు చెందిన భూమిలో కొందరు ఎక్స్‌కవేటర్లతో మట్టిని తవ్వుకుని సొంతానికి వాడుకుంటున్నారని ఆ కథనంలో స్పష్టం చేసింది. అప్పటి వైస్‌ఛాన్సలర్ అర్జుల రామచంద్రారెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించి పెండ్లిమర్రి తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు.

అనంతరం ఎక్స్‌కవేటర్ సహా ట్రాక్టర్లు, ఇతర సామాగ్రిని పోలీసుస్టేషన్‌కు తరలించారు. అయితే అప్పటి నుంచి వైవీయూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా కబ్జాల పర్వానికి తెరలేపింది. ఆంధ్రజ్యోతి కథనం వెలువడిన రోజు నుంచే కంచెవేసి వుంటే ఈ కబ్జాల వ్యవహారం జరిగేది కాదని విద్యార్థులు చెప్పుకొస్తున్నారు.

వైసీపీ నాయకుడు సుధీర్‌రెడ్డికి జగన్ పరామర్శ

ఎర్రగుంట్ల: కర్నూలు జిల్లా డోన్ వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ జమ్మలమడుగు వైసీపీ ఇన్‌చార్జి డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డిని ఆ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం హైదరాబాదులోని సిటీ నీరో ఆసుపత్రికెళ్లి పరామర్శించారు. తీవ్రగాయాలతో ఆదివారం కర్నూలు ఆసుపత్రిలో చేరిన సుధీర్‌రెడ్డిని మెరుగైన చికిత్స కోసం హైదరాబాదు బంజారాహిల్స్‌లోని సిటీ నీరో ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. సోమవారం ఉదయం వైఎస్ జగన్, కడప లోక్‌సభ సభ్యుడు వైఎస్ అవినాష్‌రెడ్డి, నాయకులు ఆసుపత్రికెళ్లి పరామర్శించారు. సుధీర్‌రెడ్డి ఆరోగ్యం గురించి జగన్ వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయనతో మాట్లాడారు.



సుధీర్‌రెడ్డిని పరామర్శిస్తున్న జగన్, అవినాష్‌రెడ్డి, తదితరులు

ప్రమాదం నుంచి గట్టెక్కారని, నెలరోజుల పాటు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించినట్లు వైసీపీ నాయకులు తెలిపారు. సుధీర్‌రెడ్డితో పాటు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వైసీపీ నాయకులు జయరామక్రిష్ణారెడ్డి, ముద్దనూరు మండల కన్వీనర్ శ్రీధర్, డ్రైవర్ రాజు కర్నూలు ఆసుపత్రిలోనే చికిత్స పొందుతున్నట్లు తెలిసింది. కాగా జమ్మలమడుగు నియోజవర్గం నుంచి నాయకులు, కార్యకర్తలు, బంధువులు సుధీర్‌రెడ్డి వద్దకు తరలివెళ్లారు.

పరిహారం చెల్లించేంత వరకు పనులు జరగనివ్వం

గాలివీడు: తూముకుంట పంచాయతీలో ఏర్పాటు చేయనున్న సోలార్ విద్యుత్ ప్లాంటు వల్ల భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించేంతవరకు పనులు జరగనివ్వమని గ్రామ ప్రజలు తెలిపారు. తూముకుంట పంచాయతీలో జరుగుతున్న సోలార్ పనులను సోమవారం అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా పరిహారం చెల్లించడంలో జాప్యం చేస్తున్నారన్నారు. పనులు చేస్తే భూములకు సంబంధించిన నష్టపరిహారం అందివ్వాలని తెలిపారు. కాబట్టి నష్టపరిహారం చెల్లించిన తరువాతనే పనులను ప్రారంభించాలని కోరారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ సోలార్ పనులు జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి రైతులతో మాట్లాడారు. త్వరలోనే రైతులందరికీ నష్టపరిహారం అందజేస్తామని హామీ ఇచ్చారు.



సోలార్ పనులను అడ్డుకుంటున్న గ్రామస్తులు

ప్రధానమంత్రి సహాయ నిధి నుంచి రూ.19.65 లక్షలు విడుదల

కడప, ఎర్రముక్కపల్లె : ప్రధానమంత్రి సహాయ నిధి నుంచి రాజంపేట లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో రూ.19.65 లక్షలు విడుదలైనట్లు ఎంపీ మిధున్‌రెడ్డి తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న పదిమంది లబ్ధిదారులకు మంజూరైందన్నారు. ఆయన సోమవారం 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ చిత్తూరు జిల్లా మదిరెడ్డిపల్లెకు చెందిన బి.చంద్రశేఖర్‌కు రూ.50 వేలు ప్రధానమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైందన్నారు. తిరుపతి తిమ్మనాయుడుపేటకు చెందిన కె.స్వాతి రూ.50 వేలు, పీలేరుకు చెందిన బేబీ ధనశ్రీకి రూ.3 లక్షలు, పుంగనూరు నెల్లూరిపల్లె మాస్టర్ మహిధర్‌రెడ్డికి రూ.3 లక్షలు, గుర్రంకొండ కొత్తపేటకు చెందిన నజీ అహ్మాద్‌కు రూ.30 వేలు, రాయచోటి ఎస్.అమరనాధరెడ్డికి కాలేయ మార్పిడి కోసం రూ.3 లక్షలు, పెనగలూరు హేమలతకు కిడ్నీ మార్పిడికి రూ.3 లక్షలు, పుల్లంపేట మాస్టర్ వై.ధనుష్‌కుమార్‌రెడ్డి శస్త్రచికిత్సకు రూ.2,85,500, ఎల్లమండ మాస్టర్ రాజేష్‌కుమార్‌రెడ్డికి రూ.50 వేలు, తంబల్లపల్లెకి చెందిన పవన్‌కుమార్‌రెడ్డికి అప్లస్టిక్ అనేమియా కోసం రూ.3 లక్షలు మొత్తం రూ.19,65,500 మంజూరు చేశారన్నారు. త్వరలో వారికి చెక్కులు అందజేస్తామన్నారు.

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు.
ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.
బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.
పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
– మేనేజర్

ఇక ప్రత్యామ్నాయమే దిక్కు..

అదును వెళ్ళిపోయింది.. వేరుశనగ సాగుకు ముగిసిన గడువు



వర్షం రాక ఇళ్లలోనే నిల్వ ఉన్న వేరుశనగ విత్తనాలు



ఆగస్టు15 వరకు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయవచ్చు...

- రాగూర్‌నాయక్, వ్యవసాయ శాఖ జేడీ

వర్షాభావంతో పంటల సాగు నామ మాత్రమే. వేరుశనగ సాగుచేసినా ఫలితం లేదు. ప్రత్యామ్నాయ పంటలైన అలసంద, కంది, మినుము, పత్తి పంటలు ఆగస్టు 15వరకు సాగుచేయవచ్చు. విత్తనాలుసిద్ధంగా ఉన్నాయి. రైతులు తీసుకెళ్ళి వర్షాలు కురవగానే సాగు చేసుకోవచ్చు.

చిన్నమండెం

వేరుశనగసాగుకు గడువు ముగిసింది. ఖరీఫ్ పంట సాగు అదును వెళ్ళిపోయింది. రెండు నెలలుగా వర్షంకోసం ప్రజలు చేసిన పూజలు, గ్రామ దేవతలకు పెట్టిన బోనాలు, మొక్కిన మొక్కులు, ఇచ్చిన బలులు వరుణుడి కటాక్షం పొందలేకపోయాయి. అదును లోపు వరుణ దేవుడు కరుణ చూపలేదు. ఆగస్టులో వర్షం కురిసినా వేరుశనగ పంట సాగుకు ప్రయోజనం లేదు. దిగుబడి రాదు. సాగు వ్యయమూ నష్టమే. కరువు రైతులకు ఇక ప్రత్యామ్నాయ పంటలే శరణ్యం. విత్తే సమయం దాటిపోవడంతో రైతన్నలు విత్తనాలు అమ్ముకొంటున్నారు. రోజురోజుకీ కరువు ఛాయలు కమ్ముకొంటున్నాయి. జూన్‌లో తొలకరి పలుకరించగానే సాగు చేసిన వేరుశనగ పైరు ఎండిపోతోంది. జూలైలో సాగు చేసిన వేరుశనగ పైరు మొలకెత్తకుంది. ఖరీఫ్ అదునులో జిల్లాలో అన్నిరకాల పం టలు 22వేల హెక్టార్లలో సాగుకాగా ఒక్క వేరుశనగ పంట కేవలం 7,400 హెక్టార్లలో సాగు అయింది. వర్షాభావంతో రైతన్నలు ప్రత్యామ్నాయ పంటల సాగువైపు చూస్తున్నారు. అలసంద, అముదం, కంది, పెసర, మినుములు ఆగస్టు 15లోగా సాగుకు అనువుగా ఉంటుందని, విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. అయితే వాన జాడ కానరాకుంది.



వేరుశనగ విత్తనాలు మొలకెత్తని దృశ్యం



ఎండుతున్న వేరుశనగ






ఏనుగుల దాడితో ధ్వంసమైన మామిడి తోట - నేలవాలిన అరటి తోట (ఫైల్)



బొప్పాయి తోటలో ఏనుగుల అడుగులు



ఏనుగుల దాడికి విరిగిపడిన బొప్పాయి చెట్టు

గజ..గజ



పండ్ల తోటలను ధ్వంసం చేసిన ఏనుగులు.. లక్షలాది రూపాయలు నష్టపోయిన రైతులు

రైల్వేకోడూరు

ప్రతి ఏటా పండ్ల తోటలను ఏనుగులు ధ్వంసం చేస్తున్నాయి. ఆరుగాలం కష్టించే రైతులకు చీడపీడలు, భారీవర్షాలు, పెనుగాలులే కాకుండా ఏనుగుల బెడద కూడా ఎక్కువైంది. అటవీ శివారు గ్రామాల్లో ఏనుగులు పండ్లతోటలపైపడి నాశనం చేస్తున్నాయి. సహజంగా అడవుల్లో ఆహారం దొరకనపుడు పండ్ల తోటలపై పడుతున్నాయి. ఆదివారం రాత్రి, సోమవారం తెల్లవారుజామున, రాత్రి వేళల్లో రైల్వేకోడూరు మండలంలోని ఎస్.కొత్తపల్లె పరిసర ప్రాంతాల్లో బొప్పాయి, అరటి, మామిడి తోటలను గజరాజులు ధ్వంసం చేశాయి. ఈ ఏడాది పెనుగాలులు, ఏనుగులు, చీడపీడలు, మామిడి, బొప్పాయికి వైరస్ సోకి ధరలు కుప్పకూలాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మార్చి నెలలో రైల్వేకోడూరు మండలం లక్ష్మీపురం ఎస్టీకాలనీ సమీపంలోని గిరిజనుల కష్టించి పెంచుకున్న పండ్ల తోటలలోని రెండు మోటార్లు, 30 మామిడిచెట్లు, టెంకాయ చెట్లు, పెన్సింగ్ తదితర వాటిని విరిచేశాయి. సుమారు రూ.10 లక్షలు నష్టం వాటిల్లింది మామిడిపంట చేతికి వచ్చే తరుణంలో ఏనుగులమంద వచ్చి రైతుల కొంపలు కూల్చేసింది.

ఎస్.కొత్తపల్లెలో గజరాజుల మకాం..

అంచనాలు పారదర్శకంగా ఉండాలి

కోడూరునాగయ్య, ఎస్.కొత్తపల్లె

ప్రతిఏటా పండ్లతోటలను ఏనుగులు నాశనం చేయడంతో రైతులు కోలుకోలేని పరిస్థితికి చేరుకుంటున్నారు. అధికారులు నష్టపరిహారం విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలి. ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేదు



తోటల్లోకి వెళ్లాలంటే రైతన్నలకు భయం...

ప్రతి ఏటా ఇదే తీరు..

నాగయ్య, ఎస్.కొత్తపల్లె

ఏనుగుల బారినుంచి పండ్ల పంటలను కాపాడి ఏనుగులు రాకుండా చర్యలు తీసుకోవాలి. రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి. నష్టపరిహారం అందడం లేదు. అధి కారులు అంచనాలు వేసుకుని వెళుతున్నారే తప్ప ఫలితం లేదు.




గతంలో శెట్టిగుంట, ఎస్.కొత్తపల్లె, కుక్కలదొడ్డి, వాగేటికోన తదితర ప్రాంతాల్లో పండ్లతోటల రైతులు ఏనుగులతో తీవ్రనష్టాలను చవిచూస్తున్నారు. అడవుల చుట్టూ ట్రెంచ్‌లు ఏర్పాటు చేసినా ఏనుగులు ట్రెంచ్‌లు దెబ్బతిన్నప్రాంతాల నుంచి వస్తున్నాయని రైతులు వాపోతున్నారు. పండ్లతోటల నష్టాలకు పరిహారం సక్రమంగా అందడం లేదని, పండ్లతోటలను నాశనం చేస్తున్నాయని అటవీశాఖాధికారులకు రైతులు గతంలో విన్నవించడం జరిగింది. దీంతో అటవీశాఖాధికారులు అడవులవద్ద డప్పులు వాయించడం, టపాకాయలు కాల్చడం తదితర కార్యక్రమాలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా గతంలో ఏనుగుల బారినుంచి కాపాడాలని శెట్టిగుంటలో రైతులు భారీఎత్తున రాస్తారోకో నిర్వహించారు. పోలీసులు రంగప్రవేశం చేయడంతో పెద్దగొడవ అయింది. ఏనుగుల సమస్యను జిల్లాస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అయినా సమస్య పరిష్కారం కాలేదని రైతులు తెలిపారు. ఏనుగులు ఒక్కసారి పండ్లతోటలపై దాడులుచేసి రుచి మరిగాయంటే వదలవు. లక్ష్మీపురం ఎస్టీకాలనీ వాసులు పండ్లతోటలను కాపాడుకోవడం ఎలా అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


చరిత్ర వాకిట

చెదరని శిల్పం


రాజుల శిల్పకళా నైపుణ్యానికి కలికితురాయి



సిద్ధవటం కోట ముఖద్వారం



శిల్పకళతో ఉట్టిపడుతున్న లోపలి ద్వారం





రాగాలు పలికే రాళ్లు.. రసరమ్య శిల్పాలు.. అబ్బురపరిచే అందాలు.. అదరహో అనిపించే కట్టడాలు,, ఆధ్యాత్మిక భావాలు.. అపురూప శిల్ప కళాఖండాలు.. జిల్లా ఉనికి చాటే వీరత్వం.. అక్కడి ప్రతిరూపం అజరామరం.. ఈ శిల్ప కళా కాణాచి ఎక్కడో అనుకుంటున్నారా.. ఎక్కడో కాదు పెన్నానది తీరాన రాజులు నడయాడిన సిద్ధవటం కోట.. ఒకసారి కోటను సందర్శిద్దాం.. ఈ శిల్ప కళా వైభవం వీక్షిద్దాం..




సిద్ధవటం కోటను అభివృద్ధి చేస్తే పర్యా టక కేంద్రంగా మారుతుంది. ఇప్పటికే కొన్ని అభివృద్ధి పనులు చేపట్టినా ఇంకా పలు కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంది. కోటగోడ కూలేందుకు సిద్ధంగా ఉంది. కట్టడాలకు మెరుగులు దిద్దాలి. పచ్చదనం ఉంది కానీ కూర్చోవడానికి అనుకూలంగా ఏర్పాటు చేయాలి. కట్టడాలపై పలు ఆకృతులున్నాయి. ముఖ్యంగా కోటగోడలపై తిరునామాలు, శేష పాన్పుపై విష్ణుమూర్తి, మనిషి సింహంతో పోరాటం, రెండు పులులు పోరాటం, ఏనుగుపై సింహం దాడి చేసే శిల్పాలు. ఇలా పలు ఆకృతులలో శిల్పాలు కనువిందు చేస్తున్నాయి. కోట లోపల దేవాలయం, మసీదు, సమాధులు, తలలేని నంది, మొండిగోడలతో బురుజులు దర్శనమిస్తున్నాయి. సంబంధిత శాఖాధికారులు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తే బాగుంటుందని అక్కడికి వచ్చిన పర్యాటకులు అంటున్నారు.

ఫొటోలు: మౌలాన, ఆంధ్రజ్యోతి, కడప





భళీ శిల్ప సౌందర్యం




రమణీయం.. ఈ రాజ ప్రాకారం




భళారా శిల్ప కళ..



పచ్చదనంతో కోటలోపలి భాగం



తలలేని నంది విగ్రహం



సిద్ధవటం కోటలో దర్గా, మసీదు

At present member nations of NATO?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. **ICC Women's Cricket World Cup 2017 won by…**
1) England 2) India
3) South Africa 4) Australia
2. **105th Indian Science Congress 2018 to be held in**
1) Osmania University, Hyderabad
2) S.V.University, Tirupati
3) University of Mysore, Mysore
4) University of Mumbai, Mumbai
3. **Find the wrong pair?**
1) National Voters Day : January 25
2) National Science Day : February 28
3) National Mathematics Day : March 22
4) National Civil Services Day : April 21
4. **Name the largest economy in the European Union (EU)?**
1) United Kingdom 2) France
3) Germany 4) None of these
5. **Which union ministry has launched an online complaint system "sexual harassment e-box" at workplace?**
1) Ministry of Home Affairs
2) Ministry of Law and Justice
3) Ministry of Women and Child Development
4) Ministry of Human Resource Development
6. **The United Nations declared 2017 as…..**
1) International Year of Family Farming
2) International Year of Soils
3) International Year of Pulses
4) International Year of Sustainable Tourism for Development
7. **Nobel Prizes are awarded every year in …..**
1) 5 categories 2) 6 categories
3) 7 categories 4) 8 categories
8. **Find the Indirect Tax?**
1) Income Tax 2) Corporate Tax
3) Gift Tax 4) Goods and Service Tax
9. **National Democratic Alliance (NDA) was founded in**
1) 1998 2) 1999 3) 2000 4) None of these
10. **At present member nations of NATO?**
1) 27 2) 28 3) 29 4) None of these
11. **Who is associated with Bachpan Bachao Andolan?**
1) Medha Patkar 2) Anna Hazare
3) Baba Amte 4) Kailash Satyarthi
12. **Income Tax Day observed every year in India on…..**
1) June 29 2) July 24
3) August 29 4) September 15
13. **Which country has recently declared total independence from IMF and World Bank (WB)?**
1) North Korea 2) South Korea
3) Bolivia 4) Myanmar
14. **Who is Takehiko Nakao?**
1) The President of New Development Bank
2) The President of Asian Development Bank
3) The President of World Bank
4) The President of Asian Infrastructure Investment Bank
15. **Who is the captain of Indian Cricket Team in ICC Women's World Cup 2017?**
1) Harmanpreet Kaur 2) Poonam Raut
3) Rajeshwari Gayakwad
4) Mithali Raj
16. **Mossack Fonseca & Co., a law firm and corporate service provider, belongs to**
1) Mauritius 2) Trinidad and Tobago
3) Jamaica 4) Panama
17. **Ram Nath Kovind, the 14th President of India, assumed office on…..**
1) 24 July 2017 2) 25 July 2017
3) 26 July 2017 4) 27 July 2017
18. **Who was conferred with the Japan's imperial decoration 'Order of the Rising Sun' award for his contribution to fostering Japan-India ties?**
1) Veerappa Moily 2) Shashi Tharoor
3) Ashwani Kumar 4) None of these
19. **Rahul Chaudhari is associated with which sport?**
1) Billiards 2) Hockey
3) Shooting 4) Kabaddi
20. **Who among the following person is NOT associated with BRICS countries?**
1) Mauricio Macri 2) Vladimir Putin
3) Jacob Zuma 4) Xi Jinping
21. **Which of the following is correct regarding Grand Slim (Tennis) 2017?**
1) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Australia Open 2017, by defeating Rafael Nadal (Spain).
2) Rafael Nadal (Spain) is the winner of Men's Singles in French Open 2017, by defeating Stan Wawrinka (Switzerland).
3) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Wimbledon Open 2017, by defeating Marin Cilic (Croatia).
4) All of the above
22. **Who is the ambassador for Central Government's flagship Skill India campaign, with the National Skill Development Corporation?**



1) Amitabh Bachchan
2) Shah Rukh Khan
3) Priyanka Chopra 4) None of these
23. **Match the following?**

Company	Chairman
A. Amazon.com	(i) Mary Barra
B. General Motors	(ii) Jeff Bezos
C. IBM	(iii) Larry Ellison
D. Orcale Corporation	(iv) Mark Zuckerberg
E. Facebook	(v) Ginni Rometty

	A	B	C	D	E
1)	(v)	(iv)	(iii)	(ii)	(i)
2)	(i)	(ii)	(iii)	(iv)	(v)
3)	(i)	(iii)	(v)	(ii)	(iv)
4)	(ii)	(i)	(v)	(iii)	(iv)

24. **Shikha Sharma is the MD & CEO of……**
1) Kotak Mahindra 2) AXIS Bank
3) HDFC Bank 4) ICICI Bank
25. **The Fiscal Responsibility and Budget Management (FRBM) Committee headed by...**
1) Arvind Subramanian
2) Arvind Panagariya
3) Ajit Kumar Doval
4) Nand Kishore Singh (N. K. Singh)
26. **The 18th Anniversary of 'Kargil Vijay Diwas' was observed recently on…..**
1) 24 July 2) 25 July 3) 26 July 4) 27 July
27. **The Insurance Regulatory and Development Authority of India (IRDAI) is head quartered at..**
1) New Delhi 2) Mumbai
3) Chennai 4) Hyderabad
28. **Mayawati is resigned from Rajya Sabha recently. She is the national President of …..**
1) Bahujan Samaj Party (BSP)
2) Samajwadi Party (SP)
3) Nationalist Congress Party (NCP)
4) All India Trinamool Congress (AITC)
29. **The World Economic Outlook (WEO) is a survey conducted and published by…..**
1) World Trade Organisation (WTO)
2) World Economic Forum (WEF)
3) International Monetary Fund (IMF)
4) Organisation for Economic Co-operation and Development (OECD)
30. **Which of the following is a nodal statutory agency responsible for protecting and promoting public health in India through the regulation and supervision of food safety?**
1) FICCI 2) FIPO
3) FSSAI 4) None of these
31. **Which of these are payment banks in India?**
1) Airtel Payments Bank
2) Paytm Payments Bank
3) India Post Payments Bank
4) All of the above
32. **Global Conference on Cyber Space (GCCS) 2017, the world's largest conference on cyber space and related issues, will be held in November 2017 in..**
1) New Delhi 2) Mumbai
3) Bengaluru 4) Hyderabad

FOR ALL COMPETITIVE EXAMS

33. **What is the 'Malabar Exercise 2017'?**
1) It is the naval exercise amongst USA, UK and India.
2) It is the naval exercise amongst Russia, Japan and India.
3) It is the naval exercise amongst USA, Japan and South Korea.
4) It is the naval exercise amongst USA, India and Japan.
34. **Which country faced highest number of terrorist attacks in 2016? (According to the Country Report on Terrorism released by the US State Department)**
1) Iraq 2) Afghanistan 3) India 4) Pakistan
35. **Tedros Adhanom Ghebreyesus (Ethiopia) is the Director General of………**
1) WTO 2) WHO 3) ILO 4) WEF
36. **Find the correct statement?**
1) The Cabinet Committee on Economic Affairs (CCEA) has approved sale of government's 51.11% stake along with management control in HPCL to ONGC.
2) The Union Ministry of Rural Development launched Aarambh mobile app for performance based maintenance contracting and community contracting for maintenance of rural roads.
3) The Union Ministry of Earth Science has launched Sagar Vani, an integrated information dissemination system that will serve the coastal community, especially the fishermen community with the advisories and alerts towards their livelihood as well as their safety at Sea.
4) All of the above
37. **Name the trophies/Cups which are associated with Tennis?**
1) Davis Cup 2) Hopman Cup
3) Fed Cup 4) All of the above
38. **The current Central Vigilance Commissioner of India?**
1) K.K.Venugopal 2) K.V.Chowdary
3) Achal Kumar Jyoti 4) R.K.Mathur

Answers

		11) 4	18) 3	25) 4	32) 1
		12) 2	19)4	26) 3	33) 4
1) 1	6) 4	13) 3	20) 1	27) 4	34) 1
2) 1	7) 2	14) 2	21) 4	28) 1	35) 2
3) 3	8) 4	15) 4	22) 3	29) 3	36) 4
4) 3	9) 1	16) 4	23) 4	30) 3	37) 4
5) 3	10) 3	17) 2	24) 2	31) 4	38) 2

JOBS ఉద్యోగాలు

పవర్ గ్రిడ్

న్యూఢిల్లీలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్-నార్త్ ఈస్టరన్ రీజియన్ పవర్ సిస్టం ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట్‌కోసం కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 382
పోస్టులు - ఖాళీలు: ఫీల్డ్ ఇంజనీర్(ఎలక్ట్రికల్ 80, సివిల్ 42), ఫీల్డ్ సూపర్‌వైజర్(ఎలక్ట్రికల్ 192, సివిల్ 63), ఫీల్డ్ ఆఫీసర్(ఎన్విరాన్‌మెంట్ & సోషల్ మేనేజ్‌మెంట్)5
కాంట్రాక్ట్ వ్యవధి: రెండేళ్లు
అర్హత: 55 శాతం మార్కులతో ఇంజనీర్ పోస్టులకు (బిఇ/ బిటెక్)(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్)/ బిఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలి. సూపర్‌వైజర్ పోస్టులకు సంబంధిత విభాగంలో 55 శాతం మార్కులతో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 29 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంజనీర్ పోస్టులకు అభ్యర్థులను రిటెన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేస్తారు. సూపర్‌వైజర్ పోస్టులకు టెక్నికల్ నాలెడ్జ్ టెస్ట్, ఆప్టిట్యూడ్ టెస్ట్, డాక్యుమెంట్స్ వెరిఫికేషన్ ద్వారా ఎంపిక ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 3 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16
వెబ్‌సైట్: www.powergridindia.com

హెచ్‌సిఎల్

హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్(హెచ్‌సిఎల్)- ట్రేడ్ అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్‌కు దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 42
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 20, ఎలక్ట్రీషియన్ 16, వెల్డర్ 3, మెషినిస్ట్ 1, టర్నర్ 2
అర్హత: పదోతరగతి ఉత్తీర్ణతతోపాటు 60 శాతం మార్కులతో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి.
వయసు: ఆగస్టు 10 నాటికి 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: రెండేళ్ల ఐటిఐ అభ్యర్థులకు నెలకు రూ.5148 కాగా ఏడాది ఐటిఐ కోర్సు చేసిన అభ్యర్థులకు రూ.4576
ఎంపిక: రాత పరీక్ష ద్వారా
రాత పరీక్ష: సెప్టెంబరు 10న
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 19
చిరునామా: Ch Mgr.(HR)R&E, Indian Copper Complex, PO- Moubhandar - 832103, East Singhbhum, Jharkhand
వెబ్‌సైట్: www.hindustancopper.com

బిఇసిఐఎల్

బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్(బిఇసిఐఎల్)- **ఆఫీస్ అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 25
అర్హత: గుర్తింపు పొందిన సంస్థ నుంచి డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. అడ్మినిస్ట్రేషన్ రంగంలో మూడేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 21 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి
వేతనం: నెలకు రూ.21,000
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటరాక్షన్/ డిస్కషన్ ద్వారా
పరీక్షల వివరాలు: జనరల్ అవేర్‌నెస్, ఇంగ్లీష్ గ్రామర్, ఇంగ్లీష్ రైటింగ్ అంశాలకు సంబంధించి రాత పరీక్ష ఉంటుంది. స్కిల్ టెస్ట్‌లో వర్డ్, ఎక్సెల్& పవర్ పాయింట్ అంశాలమీద కంప్యూటర్ నాలెడ్జ్ టెస్ట్, టైపింగ్ టెస్ట్ ఉంటాయి.
దరఖాస్తు ఫీజు: 300
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 18
చిరునామా: Assistant General Manager (HR), Corporate Office , BECIL Bhawan, c - 56/ A-17, Sector - 62, Noida 201307
వెబ్‌సైట్: www.becil.com

స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?

ఉష్ణం

1. ఆర్‌సిసి రూఫ్‌లో స్టీలు కడ్డీలను వాడడానికి కారణం?
ఎ) కాంక్రీటులోకి స్టీలు వ్యాపనం
బి) స్టీలు, కాంక్రీటు వ్యాకోచ గుణకాలు సమానం
సి) స్టీలు వ్యాకోచ గుణకం, కాంక్రీటు వ్యాకోచ గుణకం కంటే చాలా తక్కువ
డి) స్టీలు, కాంక్రీటు మధ్య ససంజన బలం, అసంజన బలం ఏర్పడేందుకు

2. పరమ శూన్య ఉష్ణోగ్రతలను కొలిచేందుకు ఉపయోగించే ఉష్ణమాపకం?
ఎ) వికిరణ ఉష్ణమాపకం
బి) పైరో హీలియో ఉష్ణమాపకం
సి) అయస్కాంత ఉష్ణమాపకం
డి) సీబెక్ ఉష్ణమాపకం

3. ఒక లోహపు పలకలో వృత్తాకార రంధ్రం ఉన్న పలకను వేడిచేస్తే రంధ్రం వ్యాసం?
ఎ) పెరుగుతుంది బి) మారదు
సి) తగ్గుతుంది డి) పైవేవీకావు

4. కిందివాటిలో ఉష్ణోగ్రత మారినపుడు స్థితిస్థాపకత స్థిరత్వం కలిగిన పదార్థం?
ఎ) ద్విలోహ పలక బి) ఎలిన్ వార్
సి) ఇన్‌వార్ స్టీల్ డి) ఆల్‌నికో

5. ఘనపరిమాణ వ్యాకోచ గుణకం?
ఎ) దైర్ఘ్య వ్యాకోచ గుణకం కంటే తక్కువ
బి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి రెట్టింపు
సి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి సమానం
డి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి మూడు రెట్లు

6. కింది వానిలో సరైన దానిని గుర్తించండి
ఎ) $1^0C < 1^0F$ బి) $1^0C > 1^0F$
సి) $1^0C \leq 1^0F$ డి) $1^0C \geq 1^0F$

7. ఒక కెలోరి/ గ్రా. సెంటిగ్రేడ్ = -------- జౌల్/ కిగ్రా. కెల్విన్
ఎ) 10^3 బి) 4.186 సి) 4.2×10^3 డి) 4.186×10^2

8. ఒక స్టీలు కడ్డీ ఉష్ణోగ్రత 330K. దాని ఉష్ణోగ్రత సెంటిగ్రేడ్స్‌లో
ఎ) 55 బి) 57 సి) 59 డి) 63

9. బాహ్య పీడనం పెరిగితే
ఎ) నీరు మరిగే ఉష్ణోగ్రత పెరుగుతుంది
బి) మంచు ద్రవీభవన ఉష్ణోగ్రత పెరుగుతుంది
సి) రెండూ పెరుగుతాయి డి) రెండూ తగ్గుతాయి

10. విశిష్టోష్ణం--------- పై ఆధారపడుతుంది
ఎ) పదార్థ ఉనికి బి) పదార్థ తొలి ఉష్ణోగ్రత
సి) పదార్థ తుది ఉష్ణోగ్రత డి) పదార్థ ద్రవ్యరాశి

11. α, β, γ మధ్య సంబంధం?
ఎ) 2:3:1 బి) 1:2:3 సి) 2:1:3 డి) 3:2:1

12. పైరో హీలియో మీటర్‌ను దేనిని కొలవడానికి ఉపయోగిస్తారు?
ఎ) అల్ప ఉష్ణోగ్రత బి) అధిక ఉష్ణోగ్రత
సి) సౌర స్థిరాంకం డి) శోషణ సామర్థ్యం

13. సూర్యుని ఉపరితల ఉష్ణోగ్రతను ఏ సూత్రం నుంచి అంచనా వేయవచ్చు?
ఎ) న్యూటన్ శీతలీకరణ సూత్రం
బి) కిర్చాఫ్ సూత్రం సి) జౌల్ సూత్రం
డి) స్టీఫెన్ సూత్రం

14. అధమ ఉష్ణ శోషకాలు?
ఎ) అధమ ఉద్గారిణులు
బి) ఉత్తమ ఉద్గారిణులు
సి) ఎక్కువ పాలిష్‌తో ఉంటాయి
డి) ఉద్గారాలు కావు

15. వికిరణ శక్తిని కొలవడానికి ఉపయోగపడని పరికరం
ఎ) పైరోమీటర్ బి) బారోమీటర్
సి) కెలోరిమీటర్ డి) రేడియో మైక్రో మీటర్

16. సూర్యుని నుంచి వచ్చే ఉష్ణం భూమికి ఎలా చేరుతుంది?
ఎ) వహనం బి) సంవహనం
సి) కణ పుంజం డి) వికిరణం


శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

గ్రూప్స్ ప్రత్యేకం - జనరల్ స్టడీస్ - ఫిజిక్స్

17. ఏ ఉష్ణోగ్రత వద్ద వస్తువు వికిరణాన్ని ఉద్గారించదు?
ఎ) 0^0C బి) -273^0C సి) 100^0C డి) 273^0C

18. మానవ శరీర ఉష్ణోగ్రత?
ఎ) $37^\circ C$ బి) $98.4^\circ F$ సి) $36.9^\circ C$ డి) ఎ, బి

19. ప్రెషర్ కుక్కర్‌లో ఎంత వరకు ఉష్ణోగ్రత పెరుగుతుంది?
ఎ) $110^\circ C$ బి) $120^\circ C$ సి) $130^\circ C$ డి) $150^\circ C$

20. $10^\circ C$ గల A అనే వస్తువుకు 10K వద్ద B వస్తువుతో ఉష్ణీయ స్పర్శలో ఉంచితే ఉష్ణం ప్రవహించే దిశ?
ఎ) B నుంచి A బి) B నుంచి B
సి) A నుంచి B డి) A నుంచి A

21. సురక్షిత అగ్గిపుల్ల తల భాగంలో ----- ఉంటుంది?
ఎ) ఆంటిమొని ట్రై సల్ఫైడ్
బి) ఆంటిమొని డై సల్ఫైడ్
సి) ఆంటిమొని ట్రై సల్ఫేట్
డి) ఆంటిమొని డై సల్ఫేట్

22. సురక్షిత అగ్గి పెట్టె పక్క తలంలో ------ ఉంటుంది?
ఎ) తెల్ల ఫాస్పరస్ బి) ఎర్ర ఫాస్పరస్
సి) పిండి డి) బంకమన్ను

13. వేసవి రోజుల్లో ఉక్కపోతకు కారణం?
ఎ) అధిక బాష్పీభవనం బి) అధిక ఉష్ణోగ్రత
సి) కరెంట్ కోత డి) సాంద్రీకరణం

24. ఊర్ధ్వ స్థిర స్థానాన్ని గుర్తించేందుకు వాడే సాధనం?
ఎ) ఆల్టిమీటర్ బి) హైగ్రో మీటర్
సి) హైడ్రో మీటర్ డి) హిప్సా మీటర్

25. ఒక పదార్థ విశిష్టోష్ణం, దాని కెలోరిఫిక్ విలువలు సాధారణంగా
ఎ) సమానం బి) అసమానం
సి) పోల్చలేం డి) పైవేవీకావు

26. తాపన నియంత్రకాల్లో ఉపయోగించేది?
ఎ) స్విచ్ బి) డయోడ్
సి) ద్విలోహ పట్టీ డి) ట్రయోడ్

27. నీటి విశిష్టోష్ణం --------- cal/gr°C
ఎ) 1 బి) 0.94 సి) 0.03 డి) 0.52

28. స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?
ఎ) పీడనం ఎక్కువైతే ద్రవీభవన స్థానం తగ్గుతుంది
బి) పీడనం ఎక్కువైతే నీరు మరిగే స్థానం పెరుగుతుంది
సి) పీడనం తక్కువైతే మంచు ద్రవీభవన స్థానం తగ్గుతుంది
డి) పీడనం తక్కువైతే నీరు మరిగే స్థానం తగ్గుతుంది

29. అధిక దైర్ఘ్య వ్యాకోచ గుణకం గల పదార్థం?
ఎ) అల్యూమినియం బి) రాగి సి) మంచు డి) సీసం

30. ఉష్ణగతిక శాస్త్ర మొదటి నియమం?
ఎ) $du = dq + dw$ బి) $dw = dq + dv$
సి) $dq = du + pdv$ డి) $dw = dq + pdv$

31. అత్యధిక విశిష్టోష్ణం గల పదార్థం?
ఎ) పాదరసం బి) నీరు సి) ఇనుము డి) వజ్రం

32. ఏ ఉష్ణోగ్రత వద్ద సెంటీగ్రేడ్, ఫారన్‌హీట్ కొలతలు సమానంగా ఉంటాయి?
ఎ) $0^\circ C$ బి) $32^\circ C$ సి) $-40^\circ C$ డి) $40^\circ F$

33. ఏ ఉష్ణోగ్రత వద్ద వాయు ఘనపరిమాణం సున్న అవుతుంది?
ఎ) $0^\circ C$ బి) $273^\circ C$ సి) $-273^\circ C$ డి) $546^\circ C$

34. ఎస్‌టిపి వద్ద 1 మోల్ వాయువు ఘనపరిమాణం విలువ లీటర్లలో
ఎ) 11.2 బి) 22.4 సి) 5.2 డి) 18.6

35. $pv = nRT$ సమీకరణంలో n అనేది?
ఎ) అవగాడ్రో సంఖ్య బి) మోల్స్ సంఖ్య
సి) వాయు పరమాణువుల సంఖ్య
డి) వాయు భారం

36. టార్ అనేది దేని ప్రమాణం?
ఎ) పీడనం బి) ఘనపరిమాణం
సి) సాంద్రత డి) ఉష్ణోగ్రత

37. వాయు ఘనపరిమాణం, పీడనానికి మధ్య సంబంధాన్ని తెలిపేది?
ఎ) చార్లెస్ నియమం బి) గెలూసాక్ నియమం
సి) బాయిల్ నియమం డి) డాల్టన్ నియమం

38. ఒకే వ్యాపన వేగం గల వాయువుల జంటను గుర్తించండి?
ఎ) CO, NO బి) N_2O, CO_2
సి) N_2O, CO డి) CO_3, CO_2

39. కింది వాటిలో శీతలీకరణ పదార్థం?
ఎ) క్లోరిన్ ద్రవం బి) అమ్మోనియా ద్రవం
సి) సంపీడ్యత ఆక్సిజన్ డి) సంపీడ్యత హీలియం

40. స్థిరోష్ణక ప్రక్రియలో వాయువు వ్యాకోచం చెందితే అది
ఎ) చల్లగా మారుతుంది బి) వేడెక్కుతుంది
సి) చల్లగా మారదు, వేడెక్కదు డి) పైవేవీ కాదు

41. వాయువుపై ---------పెంచి ద్రవీకరిస్తారు
ఎ) ద్రవ్యరాశి బి) ఘనపరిమాణం
సి) పీడనం డి) ఉష్ణోగ్రత

42. వాయువుల అణు సిద్ధాంతాన్ని మొదట ప్రతిపాదించింది?
ఎ) న్యూటన్ బి) బాయిల్ సి) బెర్నౌలి డి) క్లాసియస్

43. పీడనాన్ని పెంచి వాయు ఘనపరిమాణాన్ని తగ్గించే విధానాన్ని ఏమంటారు?
ఎ) సంపీడ్యత బి) వ్యాపనం
సి) విసరణం డి) అధిశోషణం

44. గ్రాహం విసరణ నియమాన్ని ఉపయోగించి బొగ్గు గనుల్లోని ఏ వాయువును గుర్తించవచ్చు?
ఎ) ఆక్సిజన్ బి) మార్ష్ సి) హైడ్రోజన్ డి) క్లోరిన్

45. O_2, N_2, H_2, CO_2 వంటి వాయువుల పీడనాన్ని దేని ద్వారా నిర్ణయిస్తారు?
ఎ) బారోమీటర్ బి) మానోమీటర్
సి) స్టెరోమీటర్ డి) హైగ్రోమీటర్

46. కింది వానిలో మంచి ఉష్ణ వాహకం?
ఎ) గాజు బి) చెక్క సి) రాగి డి) కాగితం

47. రసాయన శక్తిని ఉష్ణ శక్తిగా మార్చేది?
ఎ) విద్యుత్ హీటర్ బి) టార్చిలైట్
సి) గ్యాస్ స్టవ్ డి) ఎలక్ట్రిక్ బల్బ్

48. గాలిని ద్రవీకరించిన శాస్త్రవేత్త?
ఎ) ఫారడే బి) లిండే
సి) దేవార్ డి) కామర్ లింగ్ ఓన్స్

49. హైడ్రోజన్‌ను ద్రవీకరించిన మొదటి శాస్త్రవేత్త?
ఎ) ఫారడే బి) లిండే సి) దేవార్ డి) కపిట్జా

50. సీబెక్ ప్రభావానికి విపర్యం?
ఎ) ఓమ్ నియమం బి) కిర్చాఫ్ నియమం
సి) జౌల్ నియమం డి) కూలోంబ్ నియమం

సమాధానాలు

1) బి	9) ఎ	17) బి	25) సి	34) బి	43) ఎ
2) సి	10) ఎ	18) డి	26) సి	35) బి	44) బి
3) ఎ	11) బి	19) బి	27) ఎ	36) ఎ	45) బి
4) బి	12) సి	20) సి	28) ఎ	37) సి	46) సి
5) డి	13) ఎ	21) ఎ	29) సి	38) బి	47) సి
6) బి	14) ఎ	22) బి	30) సి	39) బి	48) బి
7) సి	15) సి	23) ఎ	31) బి	40) ఎ	49) సి
8) బి	16) సి	24) డి	32) సి	41) సి	50) సి
			33) సి	42) సి	

అడ్మిషన్స్



బార్క్

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్(బార్క్) - **డిప్లొమా** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది ఏడాది వ్యవధి గల పోస్ట్ ఎమ్మెస్సీ ప్రోగ్రామ్.
విభాగం: రేడియోలాజికల్ ఫిజిక్స్
సీట్లు: 30(నాన్ స్పాన్సర్డ్ 25 కాగా స్పాన్సర్డ్ 5)
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(ఫిజిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 26 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నాన్ స్పాన్సర్డ్ అభ్యర్థులకు నెలకు రూ.9,300 ఇస్తారు
ఎంపిక: కామన్ ఎంట్రెన్స్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
కామన్ ఎంట్రెన్స్ టెస్ట్: సెప్టెంబరు 3
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 4 నుంచి 6 వరకు
పరీక్ష కేంద్రం & ఇంటర్వ్యూ వేదిక: New Training School Complex, Anushakti nagar, BARC, Trombay, Mumbai- 400094
అడ్మిషన్ ఫీజు: రూ.3000 **దరఖాస్తు ఫీజు:** రూ.200
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
వెబ్‌సైట్: recruit.barc.gov.in

క్యాట్ 2017

దేశంలోని పలు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) & ఇతర మేనేజ్‌మెంట్ సంస్థల్లో ప్రవేశానికి ఉద్దేశించిన **కామన్ అడ్మిషన్ టెస్ట్** (క్యాట్) 2017కు ప్రకటన విడుదలయింది.
అర్హత: ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
క్యాట్ 2017 స్కోర్ వ్యాలిడిటీ: 2018 డిసెంబరు 31 వరకు
అభ్యర్థుల ఎంపిక: షార్ట్ లిస్ట్, రిటెన్ ఎబిలిటీ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
క్యాట్ 2017 జరుగు తేదీ: నవంబరు 26న
అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడింగ్: అక్టోబరు 18 నుంచి
దరఖాస్తు ఫీజు: రూ.1800(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.900)
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం ప్రారంభం: ఆగస్టు 9 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
వెబ్‌సైట్: www.iimcat.ac.in

JOBS ఉద్యోగాలు

విశాఖ వైద్య విధాన పరిషత్

విశాఖపట్నంలోని ఏపీ వైద్య విధాన పరిషత్ - సంబంధిత ఆసుపత్రుల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 35
పోస్టులు - ఖాళీలు: గైనకాలజిస్ట్ 3, అనెస్థటిస్ట్ 5, పీడియాట్రీషియన్ 6, స్టాఫ్ నర్స్ 21
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణత + సంబంధిత విభాగంలో పీజీ పూర్తిచేసి ఉండాలి. నర్స్ పోస్టులకు ఇంటర్ + డిప్లొమా(జనరల్ నర్సింగ్/ మిడ్ వైఫరీ) పూర్తిచేసి ఉండాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 5
చిరునామా: District Coordinator of Hospital Services, Peda Waltair, Opp. Govt. ENT Hospital, Dt. Cold Chain Complex Building, Visakhapatnam.

ఎన్ఐఆర్‌డిపిఆర్

హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ & పంచాయితీ రాజ్ (ఎన్ఐఆర్‌డిపిఆర్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
జాయింట్ డైరెక్టర్
విభాగం: ట్రైనింగ్ & డెవలప్‌మెంట్
అసిస్టెంట్ డైరెక్టర్ **ఖాళీలు:** 2
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
ప్రాజెక్ట్ ఆఫీసర్ **ఖాళీలు:** 5
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 12
వెబ్‌సైట్: www.nird.org.in, www.ddugky.info

పార్టీ అభివృద్ధికి బూత్ కమిటీదే కీలకం

చిట్వేలి : పార్టీ అభివృద్ధికి బూత్ కమిటీదే కీలకమని మండల టీడీపీ అధ్యక్షుడు కస్తూరి కోటేశ్వరచౌదరి అన్నారు. సోమవారం ఎంపీపీ సభా భవనంలో బూత్ కమిటీల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ 2019 సార్వత్రిక ఎన్నికలకు బూత్ కమిటీలు సమాయత్తం కావాలన్నారు. ఇప్పటి నుంచే గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రజా సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. మండలంలోని 20 పంచాయతీలో 40బూత్ కమిటీలు ఉన్నాయని, ఈరోజు 20 కమిటీల సభ్యులతో సమావేశం నిర్వహించామని పార్టీ అధ్యక్షుడు కె.కె.చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుండయ్యనాయుడు, మాజీ పార్టీ అధ్యక్షుడు రాజశేఖర్‌నాయుడు, వెంకటేశ్వరరాజు, సర్పంచ్ నరసింహులుగౌడ్, నరసింహులు, ఈశ్వరయ్య, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

సెల్‌నెం. 9985698660



శివశంకర్‌రాజు, గ్రామకార్యదర్శి, శానిటరీ ఇన్‌స్పెక్టర్

రైల్వేకోడూరు : మేజర్ గ్రామపంచాయతీ అయిన రైల్వేకోడూరు పట్టణంలో వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉన్నామని గ్రామకార్యదర్శి, శానిటరి ఇన్‌స్పెక్టర్ ఎస్.శివశంకర్‌రాజు తెలిపారు. ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ ..

ప్రశ్న: సీజనల్‌వ్యాధులు రాకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?
జవాబు: పట్టణంలో మురికిలేకుండా చేస్తామని, దోమలనిరవాణకు బ్లీచింగ్ పౌడర్‌చల్లిస్తామని, ఇంటిపరసరాల్లో ఉన్న చెత్తచెదారాలు తొలగింపునకు చర్యలు తీసుకుంటున్నామని, ఫాగింగ్ చేయిస్తామన్నారు.
ప్రశ్న: పారిశుధ్య నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?
జవాబు: ప్రతిరోజు సిబ్బందిని ఉదయం 5 గంటలనుంచి 10.30గంటల వరకు ప్రధానదారిలో చెత్తచెదారాలను తొలగిస్తున్నాము. వీధుల్లో సిబ్బంది రిక్షాలుపెట్టుకుని ప్రతిఇంటివద్ద ఉన్న చెత్తను తీసుకునివెళతారు.
ప్రశ్న: పట్టణంలో 24 గంటపాటు తాగనీటిసరఫరా ఇస్తున్నారా?
జవాబు: విడతలుగా లేకుండా ఇస్తున్నాము. కరెంటుఉంటే నీరు వస్తున్నాయి.
ప్రశ్న: డంపింగ్‌యార్డుకు స్థలం ఉందా?
జవాబు: చెత్తను వేసేందుకు డంపింగ్‌యార్డు కోసం స్థానిక అధికారులకు విన్నవించాము. ఇంతవరకు చర్యలు తీసుకోలేదు. సమస్యగా ఉంది.
ప్రశ్న: విద్యుత్ బకాయిలు ఎలా చెల్లిస్తున్నారు?
జవాబు: విద్యుత్‌బకాయిలు రూ.3 కోట్లు ఉన్నాయి. గత నవంబర్‌నెల రూ.11.80 లక్షలు, డిసెంబర్ నెలకు రూ.6.25 లక్షలు చెల్లించాము, విద్యుత్ బకాయిలు ఉన్ననిధులను బట్టి ఇస్తున్నాము.
ప్రశ్న: 13,14వ ఆర్థిక సంఘం నిధులు ఎంతవచ్చాయి, ఏయేపనులు నిర్వహించారు?
జవాబు: 13,14 ఆర్థిక సంఘం నిధులు రూ.2 కోట్లు నిధులువచ్చాయి, పగడాలపల్లెలో భూగర్భడ్రైనేజి, సిమెంట్లురోడ్లు, ఉంగరాలనగర్, నరసరాంపురం ప్రాంతాల్లో సిమెంట్‌రోడ్లు, భూగర్భడ్రైనేజిలు ఏర్పాటు చేస్తున్నాము, పంచాయతీలోని మిగిలిన ఇంటర్నల్ రోడ్లు కూడా పూర్తిచేస్తున్నాము.
ప్రశ్న: పంచాయతీలో ఆదాయం ఏమేరకు వస్తుంది?
జవాబు: పంచాయతీలో వాటర్‌ట్యాక్స్, హౌస్‌ట్యాక్స్ రూపంలో రూ.75లక్షలు, గదులు, బండ్లమిట్ట, మార్కెట్, గేట్‌ల ద్వారా రూ.40లక్షలు ఆదాయం వస్తుంది, లైసెన్సు ఫీజులు, వాటర్ కనెక్షన్ ఫీజులు, బిల్డింగ్ ఫీజులు ద్వారా రూ.25లక్షలు, స్టాంపుడ్యూటీ రూ.40 లక్షలు వస్తుంది.
ప్రశ్న: పారిశుధ్య సిబ్బంది ఎందరు ఉన్నారు?
జవాబు: రెగ్యూలర్ 5 మంది, ఒప్పందకార్మికులు 43 మంది ఉన్నారు.
ప్రశ్న: పంచాయతీ కార్యాలయం నూతనభవనానికి ప్రతిపాదనలు పంపారా?
జవాబు: నూతనభవనానికి రూ.1.25కోట్లుకు ప్రతిపాదనలు తయారుచేసి ఉంచాము.
ప్రశ్న: పంచాయతీలో ఖర్చులు ఎలా ఉన్నాయి?
జవాబు: జీతభత్యాల కింద నెలకు రూ.4.5 లక్షలు, విద్యుత్‌ఛార్జీ కింద్ర రూ.9లక్షలు, మోటారురిపేర్లు, లైట్లరిపేర్లు, బ్లీచింగ్, పొరకలు, గంపలు తదితర ఖర్చులు రూ.1లక్ష ఉంటుంది. మొత్తం నెలకు రూ.15 లక్షలు ఉంటుంది.
ప్రశ్న: డ్రైనేజిలు ఏయేప్రాంతాల్లో లేవు?
జవాబు : పంచాయతీలో 80శాతం లేదు, 20 శాతం ఉంది. ప్రస్తుతం చేస్తున్నాము.
ప్రశ్న: గతంలో సెంట్రల్‌లైటింగ్ ఎందుకు నిలిచిపోయింది?
జవాబు: సెంట్రల్‌లైటింగ్‌కు బ్యానర్లు, రాజకీయనాకులు తదితరులు వేసినప్పుడు వైర్లుదెబ్బతిని వెలగలేదు. ప్రస్తుతం విద్యుత్‌ఖర్చును ఆదాచేయడానికి ఎల్‌ఈడీ బల్బులు వేయించాము, రాత్రివేళల్లో నిరంతరాయంగా వెలుగేందుకు చర్యలు తీసుకున్నాము.

ప్రజల ప్రాణాలను హరిస్తున్న గుట్కా హాన్స్

రైల్వేకోడూరులో విచ్చలవిడిగా గుట్కా అమ్మకాలు

రైల్వేకోడూరు: పట్టణంలో ప్రాణాలను హరించే గుట్కాఅమ్మకాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. వాటిపై నిషేదం విధించినా అమ్మకాలు చేస్తున్నారు. తమిళనాడు రాష్ట్రం నుంచి కోట్లాది రూపాయలకు వెచ్చించి తీసుకునివస్తున్నారు. గోదాములో దాచుకుని దుకాణాలకు తరళిస్తున్నారు. తమిళనాడు రాష్ట్రంలో తక్కువగా హోలసేల్‌లో లాభిస్తాయి. దుకాణాల్లో భహిరంగంగా విక్రయాలు చేస్తున్నారు. అధికారులు చూసిచూడనట్లుగా ఉన్నారు. గుట్కాఅమ్మకపుదారులు అధికారులకు మామూళ్లు ఇస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వివరాల్లోకి వెళితే...రైల్వేకోడూరులో సుమారుగా పదిమంది గుట్కాలు, హన్స్‌లు తదితరవాటిని తమిళనాడు ప్రాంతం నుంచి తీసు కుని వచ్చి గోదాములో వేస్తారు. ఇక్కడి నుంచి దుకాణాలకు తరళిస్తారు. ఎక్కువగా కూల్ డ్రింక్స్, కిరాణషాపుల్లో గుట్కాలు, హన్స్, రాజా తదితరాలు లభిస్తున్నాయి. రైల్వేకోడూరులో సుమారుగా 300 దుకాణాలకు గుట్కాలు, హన్స్‌లు వేస్తున్నారు. కొంద నెలమామూళ్లు తెచ్చుకుంటున్నారు. తెల్లవారకముందే గుట్కాప్యాకెట్లు తరళిపోతున్నాయి. ఒక్కరోజుకు సుమారుగా రూ.లక్షల్లో వ్యాపారాలు సాగుతున్నాయి. నిఘాపెట్టేవారు కరువయ్యారు. దీంతో వ్యాపారాలు మూడుపువ్వులుఆరుకాయలుగా విరాజిల్లుతున్నాయి. ఎర్రచందనందొంగ లు, దుంగలను పట్టుకోవడంలో పోలీసులు ఎక్కువగా దృ ష్టిపెట్టడంతో గుట్కాలు వి పరీతంగా అమ్మకాలు సాగుతున్నాయి. అధికారులకు సమాచారాలు తెలిసినా ఎవ రు పట్టించుకోవడంలేదన్న ఆ రోపణలు వినిపిస్తున్నాయి. గు ట్కాలు తిన్నవారికి ఎక్కువగా గొం తుక్యాన్సర్ వస్తుందని వైద్యులు చెబుతు న్నా ఎవరుపట్టించుకోకుండా గుట్కాలు, హన్స్‌లు ఉపయోగిస్తున్నారు. కాబట్టి అధికారులు గుట్కావిక్రయాలను అరికట్టి ప్రజలప్రాణాలను కాపాడాలని పలువురు కోరుతున్నారు. పోలీసులు ప్రత్యేకంగా నిఘాలుపెట్టి ఉన్నారు. గతనెలలో గుట్కావ్యాపారులను పట్టుకుని విచారించారు. వీరిని విడిపించాలని రాజకీయనాయకులు కూడా పోలీసులపై వత్తిడితీసుకునివచ్చారు. వత్తిడులు లెక్కచేయకుండా పోలీసులు నిఘాలుపెట్టి ఉన్నారు.



పోలీసులు స్వాధీనంచేసుకున్న గుట్కాప్యాకెట్లు(ఫైల్‌ఫొటో)

అమ్మకాలు చేస్తే చర్యలు తీసుకుంటున్నామని ఎస్సై వెంకటేశ్వర్లు, భక్తవత్సలంలు తెలిపారు. గతంలో గుట్కా, హన్స్‌లు విక్రయాలు చేసేవారిని పట్టుకుని చర్యలు తీసుకున్నామని తెలిపారు. గుట్కావిక్రయాలు సాగుతున్నాయని ప్రజలు తెలియజేస్తే చర్యలు తీసుకుంటామని, అయినప్పటికి నిఘాలుఉన్నాయన్నారు.

ఉపాధ్యాయుల బదిలీ



అపరాజితను సన్మానిస్తున్న రమేష్‌నాయుడు

ఓబులవారిపల్లె : మండలంలోని చిన్నవోరంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి సోమవారం 8 మంది అధ్యాపకులు బదిలీ అయ్యారు. పాఠశాలలో విద్యార్థుల ఉత్తీర్ణతకు శ్రమించి జిల్లాస్థాయి నందు చిన్నవోరంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మంచి గుర్తింపు తెచ్చినందుకు ప్రముఖ ఎన్‌ఆర్‌ఐ కువైట్ తెలుగుదేశం కో-ఆర్డి నేటర్ నాగినేని రమేష్‌నాయుడు బదిలీ ఉపాధ్యాయులను సన్మానించారు. పాఠశాల నుంచి ప్రధానోపాధ్యాయురాలు పి.అపరాజితతో పాటు ఉపాధ్యాయులు, సిబ్బంది బి.బుజ్జమ్మ, కిరణ్‌జ్యోతి, సుకన్య, మాలతీలత, వెంకటేశ్వరరాజు, చంద్రశేఖర్, వ్యాయామ ఉపాధ్యాయులు సుబ్రమణ్యంలకు మరొక పాఠశాలకు బదిలీ వచ్చింది.

ఉచిత పశువైద్యశిబిరం

ఓబులవారిపల్లె : సి.వో.కమ్మపల్లెలో సోమవారం రైల్వేకోడూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్వర్యంలో పశువైద్యాధికారి ఎం.సురేష్‌బాబు ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ప్రతి ఏటా వివిధ సేవా కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించే కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ అధ్యక్షుడు చిన్నవోరంపాడు కమ్మపల్లెలో ఉచిత పశువైద్యశిబిరం నిర్వహించారు. పశు సంపద అధికంగా ఉన్న సీవో కమ్మపల్లెలో పశువల చికిత్స కోసం బోను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు మార్కెట్ కమిటీ చైర్మెన్ రామచంద్రయ్య నాయుడుని కోరగా వెంటనే మంజూరు చేశారు. మండలంలో ఒక ఉచిత పశువైద్యశిబిరం ఏర్పాటు చేయాల్సి ఉండగా ఓబులవారిపల్లె మండలానికి రెండు ఉచిత పశువైద్య శిబిరాలు కేటాయించి ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు వేమన రవీంద్రనాయుడు పశువైద్యసిబ్బంది ప్రసాద్, నాగయ్య, రాజమ్మ, రమణ తదితరులు పాల్గొన్నారు.

సంపన్నుల సమస్యలే పరిష్కారం

చిట్వేలి : చిట్వేలి రెవెన్యూ కార్యాలయంలో సంపన్నుల సమస్యలే పరిష్కారం అవుతున్నాయి తప్ప బడుగు, బలహీనవర్గాల సమస్యలు పరిష్కారం కావడంలేదని సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట దళిత సంఘాలు ధర్నా నిర్వహించాయి. ఈ సందర్భంగా దళితనాయకులు మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి అవుతున్నా పట్టించుకోని రెవెన్యూ అధికారులని బందనల ప్రకారం భూ పంపిణీ జరిగినా ఆ పొలాలకు దారి సమస్య పరిష్కారం కోసం సంవత్సరాల తరబడి కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారని ఆరోపించారు. అనంతరం రైల్వేకోడూరు సీఐ సాయినాథ్ ధర్నా కార్యక్రమాన్ని పరిశీలించి ఆందోళనాకారులతో మాట్లాడారు. సీఐ తహసీల్దార్‌లు కలిసి సమస్యల పరిష్కారానికి హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి సుబ్రమణ్యం, మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున, డివిజన్ కార్యదర్శి ప్రకాశం, డీహెచ్‌పీఎస్ ఏరియా కార్యదర్శి పెంచలయ్య, డీహెచ్‌పీఎస్ మండల కార్యదర్శి కోడూరు పెంచలయ్య, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి వెంకటసుబ్బయ్య, పౌరహక్కుల సంఘం కన్వీనర్ పెంచలయ్య, కో-కన్వీనర్ అద్భుతకుమార్, చిన్నయ్య, శీను, గురవయ్య, వెంకట్రామిరెడ్డిలు పాల్గొన్నారు.

ఎవరికి హానితలపెట్టని మనిషి కేశవులు

రైల్వేకోడూరు : గునిపాటికేశవులు ఎవరికి హానితలపెట్టని మనిషి అని మాజీ పార్లమెంట్‌సభ్యులు అన్నయ్యగారి సాయిప్రతాప్ తెలిపారు. సోమవారం ఆయన గునిపాటికేశవులు మరణవార్త తెలుసుకుని కోడూరుకు వచ్చి ఆయన కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాతుడూ ఆయనలేనిలోటు తెలుగుదేశంపార్టీ తీవ్రంగా కనిపిస్తుందని తెలిపారు.

తట్టు, రూబెల్లాలను తరిమికొడదాం..

చిట్వేలి : ప్రాణాంతకమైన తట్టు మరియు రూబెల్లా వ్యాధులను తరిమికొట్టేందుకు అందరూ సహకరించాలని డాక్టర్ బ్రహ్మకుమారి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ఆసుపత్రి ఆవరణలో సమావేశం నిర్వహించారు. అనంతరం పట్టణంలో టీకాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో 9నెలల నుంచి 15సంవత్సరాల వయసున్న అందరూ ఈ టీకాలను వేయించుకోవాలని నినాదాలు చేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఆటోల ద్వారా ప్రచారం నిర్వహించినట్లు డాక్టర్ తెలిపారు.

ప్రేమ్‌చంద్ గొప్ప రచయిత నవలాకారుడు

ఓబులవారిపల్లె : ప్రేమ్‌చంద్ గొప్ప హిందీ రచయిత నవలాకారుడని ముక్కావారిపల్లె ఇల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటసుబ్బయ్య తెలిపారు. రచయిత ప్రేమ్‌చంద్ 138 జయంతి సందర్భంగా హిందీ ఉపాధ్యాయులు సత్తాజ్ హుస్సేన్ అధ్వర్యంలో అధ్యాపక సిబ్బంది చిత్రపటానికి పూలమాల వేసి నివాలులు అర్పించారు. రచయత ప్రేమ్‌చంద్ హిందీ సాహిత్యానికి చేసిన కృషిని కొనియాడారు. తన రచనలతో ప్రపం వ్యాప్తంగా హిందీ భాషకు గుర్తింపు తెచ్చారని పేర్కొన్నారు. అనంతరం హిందీ ఉపాధ్యాయుడు సత్తాజ్ హుస్సేన్‌తో పాటు అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

9న నేరాల అదుపుపై అవగాహన సదస్సు

చిట్వేలి : 9వ తేదీన వివిధ నేరాలపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు సీఐ సాయినాథ్ తెలిపారు. అంగన్‌వాడీ వర్కర్లు, ఆశావర్కర్లు, డ్వాక్రా మహిళలు, ఏఎన్‌ఎంలు ఈ సదస్సులో పాల్గొంటారన్నారు. బెల్టుషాపులు, చీటీలు, బాల్యవివాహాలు, గొలుసుకట్టు వ్యాపారాలు వంటి విషయాలపై అందరికీ అవగాహన కల్పిస్తామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో మస్తాన్‌వల్లీ, సీహెచ్‌వో కుసుమకుమారి, తదితరులు పాల్గొన్నారు.

సినిమాగైడ్

రైల్వేకోడూరు

లక్ష్మీప్యారడైజ్:నిన్నుకోరి
సిద్ధేశ్వర : ఫిదా

ఏఎస్‌ఆర్ :వాసుకి
శ్రీక్రిష్ణ : గౌతంనంద
లవ: దువ్వాడజగన్నాథం(డీజే)

గునిపాటికేశవులు మృతి పార్టీకి తీరనిలోటు

రైల్వేకోడూరు: గునిపాటికేశవులు పార్టీకి తీరనిలోటుగా ఉందని టీడీపీ జిల్లాఅధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి(వాసు) తెలిపారు. సోమవారం రైల్వేకోడూరు కేశవులు మృతదేహంవద్ద నివాళిఅర్పించి, గునిపాటికేశవులు కుమారుడు చెన్నరాయుడును పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మంగంపేట అభివృద్ధికి నిరంతరాయంగా కృషిచేశారని గుర్తుచేశారు. మాటనిలబెట్టుకునే మనిషిగా, రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గాల్లో మంచి పేరును తెచ్చుకున్నారని తెలిపారు. ఆయనలోటు పార్టీ తీవ్రంగా కనిపిస్తుందని, తాను ఆయన కుటుంబానికి తనకు మంచి అవినాభావసంబంధాలున్నాయని తెలిపారు. మంగంపేట నిర్వాసితులకు మేలు కల్గించేవిధంగా కృషిచేశారని, మంగంపేట రీహ్యాబిటీషన్ విషయంలో ఉద్యమాన్ని నడిపించారని తెలిపారు.

ఏనుగులతో బెంబేలెత్తుతున్న కొత్తపల్లె వాసులు




ఏనుగుల దాడితో ధ్వంసమైన సుబ్బయ్యకు చెందిన బొప్పాయితోట, తోట వద్ద దిగాలుగా ఉన్న రైతు లక్ష్మయ్య

రైల్వేకోడూరు రూరల్ : మండలంలోని ఎస్.కొత్తపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని పొలాల్లో రెండు రోజులుగా శేషాచలం అడవుల నుంచి తాగునీటి కోసం వస్తున్న ఏనుగుల మంద పంటలపై దాడులు చేసి ధ్వంసం చేయడంతో కొత్తపల్లె వాసులు బెంబేళెత్తుతున్నారు. ఆదివారం బొప్పాయి, అరటి, వరిపంటపై పడి సుమారు నాలుగు ఎకరాల పాటు ధ్వంసం చేశాయి. అదే విధంగా సోమవారం తెల్లవారుజామున మరోసారి కొత్తపల్లె పరిధిలోని డేరంగుల లక్ష్మయ్య బొప్పాయి, రాగిపంటలపై ఏనుగులు దాడులు చేసి ధ్వంసం చేశాయి. కోడూరు సుబ్బయ్య అనే రైతుకు చెందిన బొప్పాయి తోటను ధ్వంసం చేశాయి. వర్షాభావ పరిస్థితులు ఎదురవ్వడంతో శేషాచలం అడవుల్లో తాగునీరు లేక కొత్తపల్లె సమీపంలోని పంట పొలాలపై ఏనుగులు వరుస దాడులు చేయడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.

ఏనుగులు తమ ఇళ్లపై వచ్చి దాడి చేస్తాయని భయం వ్యక్తం చేశారు. అటవీ అధికారులు ఏనుగులను గ్రామ సమీపంలోనికి రానివ్వకుండా పంట పొలాలపై దాడులు చేయకుండా తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఏనుగుల దాడులను స్థానిక బాలపల్లె అటవీ శాఖాధికారులు పరిశీలించారు. నష్టపరిహారం కోసం అధికారులకు నివేదిస్తామన్నారు.

రహదారి మూసివేతపై తహసీల్దార్‌కు ఫిర్యాదు

పుల్లంపేట : మండల పరిధిలోని కొండ్లోపల్లె గ్రామంలో రైతు సాంబయ్య రోడ్డుకు అడ్డంగా కంచె వేసి మూసివేశారని తహసీల్దార్ గౌరీశంకర్‌కు సోమవారం దొండ్లోపల్లె గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. తన పట్టా భూమిలో రోడ్డు వేశాడని సాంబయ్య గ్రామస్తులను బెదిరిస్తున్నారన్నారు. 2009 సంవత్సరంలో ప్రభుత్వం రోడ్డు కూడా వేసిందన్నారు. రహదారి సమస్యను వెంటనే పరిష్కరించాలని తహసీల్దార్‌ను కోరారు.

పాఠశాలల సమస్యలను పరిష్కరించాలని ర్యాలీ

సుండుపల్లె : ప్రైవేటు పాఠశాలల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సోమవారం ప్రైవేటు పాఠశాలల అసోషియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన రహదారిలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం, ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ పరమేశ్వర్‌రావుకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలల అసోషియేషన్ ఆధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, కార్యదర్శి అభిషేక్, సభ్యులు రెడ్డెయ్యరాజు, సీతారాంరాజు, నాగేశ్వరరావు, వేణుగోపాల్‌రెడ్డి, రెడ్డిశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌పై ర్యాలీ

పుల్లంపేట : 9 నెలల నుంచి 15 సంవత్సరముల వరకు వయసున్న పిల్లలందరికీ తప్పనిసరిగా ఎంఆర్ టీకాలు వేయించాలని ఎంపీపీ ఆరే రజిని అధ్వర్యంలో మండల స్థాయి అధికారులు పుల్లంపేటలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం నుంచి పుల్లంపేట బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించారు. బస్టాండు కూడలిలో ఎస్‌బీవీడీ విద్యార్థులతో కలిసి మానవహారం చేపట్టారు. డాక్టర్ దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ చిన్నారుల్లో తట్టు, పొంగు, మహిళల్లో గర్భస్థ సమయంలో సుఖకాన్పుతో పాటు బిడ్డ ఆరోగ్యంగా జన్మించేందుకు ఈ టీకాలు వేయడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ద తీసుకొని ప్రతి విద్యార్థిని విద్యార్థికి ఎంఆర్ టీకా వేయించాలని తహసీల్దార్ గౌరీశంకర్, ఎంపీడీవో ఎస్ఎండీ హుస్సేన్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎం.సుబ్బరాయుడునాయుడు, ఎంపీటీసీ నరసింహులు, మండల తెలుగు యువత అధ్యక్షుడు ఆరే సుధాకర్, ఎంఈవో రంగనాధయ్య, ఈవోపీఆర్‌డీ నాగార్జునరావు, హౌసింగ్ ఏఈ పద్మనాభయ్య, హెచ్‌ఎం టి.వి. కృష్ణయ్య, ఆర్ఐ మురళీ, వైద్యసిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



పుల్లంపేటలో ఎంఆర్‌టీకాలపై మానవహారం చేపడుతున్న అధికారులు, విద్యార్థులు

కోడూరులో ప్రైవేటుపాఠశాలలు బంద్

రైల్వేకోడూరు : పట్టణంలోని ప్రైవేటుపాఠశాలలు సోమవారం బంద్ చేశారు. ప్రైవేటు పాఠశాలలకు ఫైర్‌ఎన్‌వోసీ ప్రతిఏటా కాకుండా పదిసంవత్సరాలకు ఒక్కసారి రిన్యూవల్ చేయాలని రైల్వేకోడూరు నియోజకవర్గం ప్రైవేటుపాఠశాలల అధ్యక్షుడు ఎంవీకుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ కమర్షియల్ ట్యాక్సులు, ప్రొఫిషనల్‌ట్యాక్సులు రద్దుచేయాలని డిమాండు చేశారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రవేశపెట్టాలనే 2017 సెల్ఫ్‌ఫైనాన్స్‌డ్ విద్యా చట్టంలోని మార్పులను విద్యావేత్తలతో చర్చలు జరపాలని కోరుతూ పాఠశాలలను బంద్ చేస్తున్నామని ఆయన తెలిపారు.

భారతదేశం భౌగోళిక పరిస్థితులపై అవగాహన

పుల్లంపేట : భారతదేశం చిత్రపటాన్ని బంకమట్టితో ఏర్పాటు చేసి భౌగోళిక పరిస్థితుల గురించి స్థానిక ఆదర్శపాఠశాలలో ప్రిన్సిపాల్ ఫిజోహైకెల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పరిష్కరించుకొని ముందస్తుగా విద్యార్థులతో బంకమట్టి తెప్పించి భారతదేశ చిత్రపటాన్ని వేయించామన్నారు. దేశంలోని ఏయే ప్రాంతాల్లో ఎండునేలలు ఉన్నాయి, ఎక్కడెక్కడ ఏయే పంటలు పండుతాయి, నదులు, అడవులు, ఎడారులు తదితర వాటి గురించి చిత్రపటాన్ని విద్యార్థులకు చూపిస్తూ అవగాహన కల్పించారు. సురేంద్ర, రేంత్, ఇమాంషావల్లీ తదితర విద్యార్థులు చిత్రపట్టాన్ని బంకమట్టితో ఏర్పాటు చేశారు.



ఆదర్శపాఠశాలలో భారతదేశం నమూనా ముందు విద్యార్థులు

మీజల్స్, రూబెల్లాపై కోడూరులో అవగాహన ర్యాలీ

రైల్వేకోడూరు: మీజల్స్, రూబెల్లా వ్యాక్సిన్‌పై కోడూరులో సోమవారం ప్రజలకు అవగాహన కల్పించడానికి స్థానిక ప్రభుత్వఆస్పత్రి నుంచి ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ చంద్రాయుడు మాట్లాడుతూ మీజల్స్, రూబెల్లా వ్యాక్సిన్‌పై అవగాహన కల్పించామని, వ్యాక్సిన్ 16 నెలలనుంచి 15 ఏళ్లువరకు వేయించుకోవచ్చునని తెలిపారు. మంగళవారం వ్యాక్సిన్ వేస్తామని ఆరోగ్య పర్యవేక్షణాధికారి ఎస్ఎస్ దాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సంజీవరావు, కోడూరు గ్రామ కార్యదర్శి శివశంకర్‌రాజు, ఆరోగ్యపర్యవేక్షకులు శివరామక్రిష్ణ, సీహెచ్‌వో హృదమేరి, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కోడూరులో ర్యాలీచేస్తున్న అధికారులు, వైద్యసిబ్బంది

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.

మిథునరాశి:(మే21-జూన్21): వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితుల ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): బదిలీలు, మార్పులకు అనుకూలం. దూరంలో ఉన్న బంధుమిత్రులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాల తీసుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్సవాలకు నిధులు సమకూరుతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు మెరుగుపడతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

డీబీటీ ద్వారా ఎంఆర్‌పీకే ఎరువులు

అవసరం మేరకే ఎరువులు వినియోగం ● జేడీఏ ఠాగూర్‌నాయక్





శిక్షణతరగతులలో మాట్లాడుతున్న జేడీ ఠాగూర్‌నాయక్, హాజరైన ఏడీఏ, ఏవోలు, డీలర్లు

కడప, ఐటీఐసర్కిల్ : రైతులకు అవసరం వున్న ఎరువులు డీబీటీ విధానం ద్వారా ఇక మీదట ఎంఆర్‌పీకే లభించనున్నట్లు జిల్లా వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకుడు ఠాగూర్‌నాయక్ పేర్కొన్నారు. 2018 ఖరీఫ్‌కు రైతులకు అవసరమైన ఎరువులను ఈ-పాస్‌సహాయంతో డీబీటీ విధానం ద్వారా పంపిణీ చేయడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందుకోసం జిల్లాకు అవసరమైన 296 ఈ-పాస్ మిషన్లను ఇప్పటికే ఫెర్టిలైజర్స్ డీలర్లకు పంపిణీ చేశారు. ఈ-పాస్‌మిషన్ల పనితీరు, డీబీటీ విధానంలో ఆధార్ అనుసంధానంపై సోమవారం జేడీఏ కార్యాలయంలో ఏవోలకు,ఏడీఏలకు డీలర్లకు శిక్షణ కార్యక్రమాన్ని రాష్ట్ర కో- ఆర్డినేటర్లుసునీల్, సంతోష నిర్వహించారు. ఈ సందర్భంగా జేడీ మాట్లాడుతూ ఈపాస్‌విధానంపై ఇప్పటికే అధికారులకు, డీలర్లకు జిల్లా, డివిజన్, మండల స్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. 5తేదీ జిల్లాలో రైతులకు ఈపాస్ ద్వారా డీబీటీ విధానంతో ఎరువులను పంపిణీ చేస్తామన్నారు. ఈవిధానం ద్వారా అవసరం మేరకు ఎరువుల వినియోగంతో పాటు అక్రమాలకు అడ్డుకట్ట పడడం రైతులకు ఎంఆర్‌పీకే ఎరువులు లభిస్తాయన్నారు.

ఈ కార్యక్రమంలో డీడీ విజయభారతి, ఏడీఏ జయరాణి, కడప ఏడీఏ నరసింహారెడ్డి, ఏవో ప్రభాకర్‌రెడ్డి, టెక్నికల్ ఏవో రామక్రిష్ణ, సుమంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ టీకాపై ర్యాలీ

నేడు కలెక్టర్ చేతుల మీదుగా టీకా కార్యక్రమం ప్రారంభం

కడప, వినాయకనగర్ : కడప నగరంలో మీజల్స్, రూబెల్లా టీకా కార్యక్రమంపై సోమవారం వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కడప నగరం గాంధీనగర్ మున్సిపల్ హైస్కూల్ నుంచి ప్రారంభమై కోటిరెడ్డిసర్కిల్ నగరంలోని వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది,ఎన్‌సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు. ర్యాలీని కలెక్టర్ బాబూరావు నాయుడు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు వాసు జెండా ఊపి ప్రారంభించారు. కోటిరెడ్డిసర్కిల్ వద్ద మానవహారం ఏర్పాటుచేసి ఎంఆర్ టీకాపై ఉర్దూ, తెలుగు భాషలో అందర్నీ చైతన్యవంతులు చేశారు. ఈ టీకా కార్యక్రమంపై అనేక విషయాలు అవగాహన కల్పించారు. మంగళవారం ఉదయం 10 గంటలకు కలెక్టర్ బాబూరావునాయుడు చేతుల మీదుగా ఎంఆర్ టీకా కార్యక్రమంలో గాంధీనగర్ మున్సిపల్ హైస్కూల్‌లో ప్రారంభం కానుంది.కార్యక్రమంలో కార్పొరేటర్ ఆసం శివకుమార్, టీడీపీ నేత ఆసం నరసింహారెడ్డి, వైద్యఆరోగ్యసిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



ర్యాలీలో కలెక్టర్ బాబూరావు నాయుడు, వాసు

ఐసీడీఎస్ ఇన్‌చార్జి పీడీగా మమత



కడప, కోటిరెడ్డిసర్కిల్ : ఐసీడీఎస్ పీడీగా స్టెప్ సీఈవో టి.మమతను ఇన్‌చార్జిగా నియమిస్తూ కలెక్టర్ బాబూరావునాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. ఇది వరకు పనిచేసిన పీడీ రాఘవరావు సోమవారం పదవీవిరమణ చేశారు. ఆ స్థానం లో పూర్తి అదనపు బాధ్యతలను ఆమె చేపట్టారు.


ఇంటర్ విద్యార్థిని అదృశ్యం

కడప, క్రైం : కడప నగరం దేవునికడపకు చెందిన ఓ ఇంటర్‌విద్యార్థిని అదృశ్యమైనట్లు చిన్నచౌకు హెడ్‌కానిస్టేబుల్ ఎస్‌వీ సుబ్బారావు తెలిపారు. దేవునికడపకు చెందిన శ్రీవిద్య కడపలోని ప్రభుత్వ బాలికల కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. జులై 25వ తేదీన ఇంటి వద్ద నుంచి కాలేజీకి వెళుతున్నట్లు ఇంట్లో చెప్పి వెళ్లి అదృశ్యమైనట్లు తెలిపారు. తల్లి మునేశ్వరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

దొంగ అరెస్టు

కడప, క్రైం : కడప నగరంలోని హౌసింగ్‌బోర్డు, ద్వారకానగర్‌లలో తాళాలు వేసిన ఇళ్లల్లో చోరీలకు పాల్పడిన దొంగను వన్‌టౌన్ పోలీసులు వైవీస్ట్రీట్ వద్ద అరెస్టు చేశారు. సోమవారం వన్‌టౌన్ స్టేషన్‌లో సీఐ సత్యనారాయణ విలేఖరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. సున్నపురాళ్ల వీధికి చెందిన బత్తల హరిక్రిష్ణ అలియాస్ హరి నగరంలోని తాళాలు వేసినట్లు ఇళ్లు కనబడితే రాత్రుళ్లు తాళాలు పగులకొట్టి ఇంట్లోని బంగారునగలు, వెండివస్తువులను అపహరించేవాడు. గతంలో హరిపై పలు కేసు లు నమోదయ్యాయన్నారు. దొంగిలించిన బంగారు నగలను వైవీస్ట్రీట్‌లోని బంగారు అంగట్లో అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో ఎస్‌ఐ రాజు సిబ్బందితో దాడి చేసి దొంగను అరెస్టు చేశారు. ఈ మేరకు దొంగ నుంచి 3 తులాల బంగారు నగలు, 50 తులాల వెండి వస్తువులను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

ఫిర్యాదు దారులకు న్యాయం చేయండి - ఎస్పీ



సమస్య తెలుసు కుంటున్న ఎస్పీ బాబూజీ

కడప, క్రైం : పోలీసుస్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేస్తే వాటిని స్వీకరించి బాధితులకు న్యాయం చేయాలని ఎస్పీ అట్టాడబాబూజీ సిబ్బందిని ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్సెసెల్ కార్యక్రమంలో ఎస్పీ పాల్గొన్న ఫిర్యాదులను పరిశీలించి సంబంధిత పోలీసుస్టేషన్లకు బదిలీ చేశారు. ఆయన మాట్లాడుతూ బాధితులకు న్యాయం జరిగినప్పుడే ప్రజల్లో శాఖపట్ల గౌరవం పెరుగుతుందన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు దరఖాస్తుల ఆహ్వానం

కడప, ఎర్రముక్కపల్లె : జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు 2017కు సంబంధించి ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి పి.శైలజ తెలిపారు. ప్రభుత్వ, జడ్పీ, మం డల పరిషత్, పురపాలక, ఎయిడెడ్ ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల్లో పని చేస్తున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్నవారు అర్హులన్నారు. దరఖాస్తులు డీఈవో వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని సంబంధిత తనిఖీ అధికారి ద్వారా ఈ నెల 10వ తేది లోగా సమర్పించాలని కోరారు.

ప్రశాంతంగా ఎస్‌జీటీ తెలుగు బదిలీ కౌన్సెలింగ్

నేడు 1301 నుంచి 2500 వరకు

కడప, ఎర్రముక్కపల్లె : ఉపాధ్యాయుల బదిలీ కౌన్సెలింగ్ సోమవారం నాటికి కొంత ప్రశాంతత సంతరించుకుంది. కడప డీసీఈబీ హాల్లో ఆదివారం 600కు కౌన్సెలింగ్ ప్రక్రియ నిలిచిపోయింది. సోమవారం ఉదయం 601 నుంచి 1700 వరకు హాజరు కావాలని జిల్లా అధికారులు ప్రకటించారు. అయితే కౌన్సెలింగ్ ముగిసే సమయానికి 1300కు చేరే అవకాశముందని 1300 వరకు మాత్రమే ఉండాలని మిగిలినవారు మంగళవారం హాజరు కావాలని ప్రకటించారు.

నేడు 1301 నుంచి 2500 వరకు

మంగళవారం 1301 నుంచి 2500 వరకు హాజరుకావాని డీఈవో శైలజ తెలిపారు.

ప్రశాంతం... కొన్ని రోజుల నుంచి గందరగోళంగా జరుగుతున్న ఉపాధ్యాయులు బదిలీల కౌన్సెలింగ్ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా జరగడం విశేషం. సోమవారం ఎటువంటి సాంకేతిక ఇబ్బందులు కాని, జాబితాలో పొరపాట్లుకాని లేకపోవడం గమనార్హం. ఈ కార్యక్రమంలో ఎంఈసీవీ ప్రసాద్, ఓపెన్‌స్కూల్స్ కో-ఆర్డినేటర్ రామసుబ్బన్న పాల్గొన్నారు.



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న డీఈవో

నవ్వుల్ నవ్వుల్



మిస్టర్ మేధావి : అరేయ్! ఈ రోజు టీవీలో 30 అడుగుల పామును చూపిస్తా రట! కానీ ఏం లాభం నేను మాత్రం కేవలం తోకనే చూడగలను.
నిరంజన్ : అలా ఎందుకు రా?
మిస్టర్ మేధావి : మా టీవీ 24 అంగుళాలదే రా!
నిరంజన్ : !!!!!!!!!!!!!

ఔనా !



ఉత్తరంపై అడ్రస్ రాస్తేనే.. గమ్యస్థానానికి చేరవేస్తారనేది అందరికీ తెలిసిన విషయం. కానీ ఐస్‌లాండ్‌లో అడ్రస్ రాయకపోయినా.. గమ్యం తాలూకు మ్యాప్ గీస్తే సరిపోతుంది.

మీకు తెలుసా?



మనిషి మెదడు పెరుగుదల... 18 ఏళ్లకు ఆగిపోతుంది.

చెప్పగలరా?

సరుకులో ఉన్నా గానీ ఉరుకులో లేను
మరుపులో ఉన్నా గానీ మెరుపులో లేను
గాయంలో ఉన్నా గానీ గానంలో లేను
అయితే ఇంతకీ నేనెవరో చెప్పగలరా?





చిట్టి హృదయాలు

పదకొండు ఫేస్‌బుక్ పోస్టులు.. యాభై ఏడు ఈ-మెయిల్స్.. వంద ఫోన్ కాల్స్.. రెండొందల వాట్సాప్ మెసేజ్‌లు.. మూడొందల ఎస్‌ఎమ్‌ఎస్‌లు... ఐదుగురికి ప్రాణం పోశాయి. ఎలా?

c c c

అందరూ స్కూలు విద్యార్థులే. కానీ అందరిలోనూ ఏదో చేయాలనే ఆరాటమే. వాళ్ల ముందున్నది.. కొండంత లక్ష్యం అయినా అధైర్యపడకుండా అడుగు ముందుకు వేశారు. హృదయ సంబంధ లోపంతో బాధపడుతున్న 41 మంది చిన్నారుల బతుకుల్లో నవ్వుల వెలుగులు పూయించారు.

అద్భుతం చేశాయ్!

కాంజెన్షియన్ హార్ట్ డిసీజ్(సీహెచ్‌డీ).. అంటే హృదయాకార లోపంతో పుట్టడం. ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది చిన్నారులు ఈ వ్యాధితో బాధపడుతున్నారు. మన దేశంలో ఏటా 1.6 లక్షల పిల్లలు.. హృదయ సంబంధ లోపాలతో పుడుతున్నారు. వారిలో దాదాపు 78 వేల మంది చనిపోతున్నారు. 33 శాతం మంది మాత్రమే ఈ వ్యాధికి చికిత్స చేయిస్తున్నారు. పేదలు, దిగువ మధ్యతరగతి కుటుంబాలు మాత్రం తమ పిల్లలకు ప్రాణాంతక వ్యాధి ఉందని తెలిసినా.. నయం చేయించడానికి తగినంత డబ్బులు లేక వారిని కోల్పోతున్నారు. ఎంతో తీవ్ర సమస్యగా పరిణమిస్తున్న దీని గురించి తెలుసుకున్న 'ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బెంగళూరు నార్త్' (డీపీఎస్‌బీఎన్) విద్యార్థులు తమ వంతుగా ఏమైనా చేయాలని భావించారు. అందుకోసం 60 రోజుల్లో 20 లక్షల రూపాయల విరాళాలు సేకరించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. సీహెచ్‌డీతో బాధపడే పేద చిన్నారులకు గుండె ఆపరేషన్ చేయించే ఉద్దేశంతో 'డీపీఎస్ బిగ్ హార్ట్స్' పేరుతో ఆన్‌లైన్ క్యాంపెయిన్‌కు శ్రీకారం చుట్టారు. 'ఫ్యుయల్ ఏ డ్రీమ్' ఆన్‌లైన్ క్రౌడ్ ఫండింగ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో క్యాంపెయిన్‌ను ముందుకు నడిపించారు.

ఇంటింటికీ వెళ్లి విరాళాలు సేకరించాలంటే.. ఎంతో సమయం వృథా అవుతుంది. అందుకే విద్యార్థులంతా ఆన్‌లైన్ మార్గాన్ని ఎంచుకున్నారు. విద్యార్థులు తమ కాంటాక్ట్ లిస్ట్‌లో ఉన్న వాళ్ల అందరికీ మెసేజ్‌ల రూపంలో తమ సందేశాన్ని పంపించారు. ఫేస్‌బుక్, యూట్యూబ్, వాట్సాప్, ఈ-మెయిల్.. ఇలా ప్రతి మాధ్యమాన్నీ వాడుకున్నారు.

- ఒక పిల్లోడికి 'గుండె ఆపరేషన్' చేయించాలంటే.. కనిష్ఠంగా 40 వేల రూపాయలు ఖర్చవుతుంది.
- 'డీపీఎస్‌బీఎన్'లో చదువుతున్న యాభై మంది విద్యార్థులు స్వచ్ఛందంగా ఈ క్యాంపెయిన్‌లో పాల్గొన్నారు.
- ఒక్కో విద్యార్థి విరాళాల ద్వారా మినిమమ్ 40 వేల రూపాయల సేకరించాలి.
- ఈ క్యాంపెయిన్ ద్వారా విద్యార్థులు 17 లక్షల రూపాయలను సేకరించారు. దాదాపు 41 మంది పేద చిన్నారులకు ఆయువు పోశారు.

'రెండు నెలల్లోనే.. మా విద్యార్థులు 41మంది చిన్నారుల జీవితాలను కాపాడారంటే. ఒక్కసారి ఊహించండి.. మనం తలుచుకుంటే ఎంతోమందికి జీవితాన్నివ్వగలం. సంతోషాలను పంచగలం. మంచి కోసం సమయాన్ని కేటాయించండి. వీలైనంత సాయం చేయండి. అందుకోసం టెక్నాలజీని వాడుకోండి'

- డీపీఎస్‌బీఎన్ ప్రిన్సిపాల్



'24 గంటల్లోనే నేను అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నాను. 40 వేలు పోగయ్యాయి. నాకు డబ్బులు ఇచ్చిన వాళ్లంతా సాయం చేయలేదు. ఓ ప్రాణాన్ని కాపాడారు. కేవలం ఒకే ఒక్క రోజులో.. ఓ ప్రాణం నిలబడింది. అప్పుడే నాకో ఆలోచన మొదలైంది. ఎంతోమంది మనసున్నవారున్నారు. సాయం చేయడానికి ముందుకు వస్తున్నారు. ఇక్కడితో ఆగిపోకూడదని అనుకున్నాను. ఐదు వారాలు నిరంతరాయంగా ఫోన్‌కాల్స్, మేసేజెస్, ఈమెయిల్స్ చేస్తూనే ఉన్నాను. నా ప్రయత్నం ఫలించింది. మొత్తంగా 2 లక్షల ఐదు వందల రూపాయల విరాళాలు సేకరించాను. ఐదుగురు చిన్నారుల ప్రాణం కాపాడాను. ఈ ఆనందాన్ని మాటల్లో చెప్పలేక పోతున్నాను'


- క్రిష్ చెంగప్ప

పదవినోదం

ఆధారాలకు సరైన ఆంగ్లపదాలను గదుల్లో రాయండి

1. మంచు			W
2. తక్కువ			W
3. విల్లు			W
4. ఆవు			W
5. వరుస			W

బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. సపంమీ ....
2. జబులు ....
3. వుకొలు ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. CWRO ....
2. CERA ....
3. DWIN ....

- పత్తిపాక అంకిత, హైదరాబాద్

చుక్కలు కలపండి



దారి కనుక్కోండి



జవాబులు

చెప్పగలరా? : సమయం జంబ్లింగ్ వర్డ్స్ : 1.CROW 2.RACE 3.WIND
జంతర్‌మంతర్ : 1. సమీపం 2. జలుబు 3. కొలువు పదవినోదం : 1.dew 2.low 3.bow 4.cow 5.row 6.new

కార్పొరేట్‌తో ప్రైవేటు విద్యాసంస్థలను ముడిపెట్టొద్దు

- కమర్షియల్, ప్రొవిజనల్ ట్యాక్స్‌లు విధిస్తే ఫీజుల భారం తప్పదు
- కొన్ని సంఘాల దౌర్జన్యాల నుంచి రక్షణ కల్పించాలి
- ప్రైవేటు పాఠశాలలకు మద్ధతుగా ప్రైవేటు జూనియర్ కళాశాలలు
- ప్రైవేటు విద్యాసంస్థల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ
- ప్రైవేటు పాఠశాలల జేఏసీ నేతలు





మాట్లాడుతున్న ఆపస్మా అధ్యక్షుడు ఎంవీ రామచంద్రారెడ్డి, హాజరైన ఉపాధ్యాయులు

కడప, ఎర్రముక్కపల్లె : కార్పొరేట్ విద్యాసంస్థలతో ప్రైవేటు పాఠశాలలను ముడిపెట్టవద్దని జిల్లా ప్రైవేటు పాఠశాలల ఐక్యవేదిక నాయకులు ధ్వజమెత్తారు. తమపై కమర్షియల్, ప్రొవిజనల్ ట్యాక్స్‌లు విధిస్తే విద్యార్థులపై ఫీజులభారం తప్పదని తెలిపారు. పాఠశాలలో ఏ చిన్న పొరపాటు జరిగినా కొన్ని సంఘాలు దౌర్జన్యం చేస్తూ అరాచకాలు సృష్టిస్తున్నారని వారి నుంచి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రైవేటు పాఠశాలల జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం ప్రైవేటు పాఠశాలల కరస్పాం డెంట్లు, ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. వారికి మద్దతుగా ప్రైవేటు జూనియర్ కళాశాలలు బంద్ పాటిస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేఏసీ నేతలు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలు నిరుద్యోగ ఉపాధ్యాయులు ఏర్పాటు చేసుకున్నా జీవనోపాధి నిలయాలని చెప్పారు. విద్యాబుద్ధులు నేర్పుతూ విజ్ఞాన జ్యోతులను దేశానికి అందిస్తున్న నిరంతర శ్రామికులని తెలిపారు. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలలపై విధించిన ట్రేడ్ ట్యాక్స్ కమర్షియల్ ట్యాక్స్, మున్సిపల్ ట్యాక్స్ వెంటనే రద్దు చేయాలన్నారు. పాఠశాల యాజమాన్యాలు, అధ్యాపకులపై జరిగే దాడులకు ప్రత్యేక సెక్షన్ ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాలల్లో జరిగే సంఘటనలకు విచారణ జరిపించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, కరస్పాండెంట్లను అరెస్టు చేయడం, స్కూల్స్ సీజ్ చేయడం లాంటివి చేయకూడదన్నారు. విద్యుత్ బిల్లు కేటగిరీ-2 నుంచి 7కు మార్చాలని తెలిపారు. అగ్నిమాపక ధృవపత్రాన్ని రికగ్నైజేషన్ రెన్యువల్ సమయంలో మాత్రమే చేసుకునేలా వెసులుబాటు కల్పించాలన్నారు. ప్రైవేటు అధ్యాపకులకు ప్రభుత్వమే ఈఎస్ఐ చెల్లించాలని కోరారు. తరగతుల వారీగా ఫీజుల ధరలను ప్రభుత్వ కేటగిరీలుగా విభజించి నిర్ణయించాలని తెలిపారు. అలాగే ప్రైవేటు పాఠశాలల అధ్యాపకులకు ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. దీంతో పాటు మరికొన్ని సమస్యలు పరిష్కరించాలని లేకుంటే నిర్విరామ బంద్‌తో పాటు ఆమరణ దీక్షకైనా వెనుకాడబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర నాయకులు జనార్ధన్‌రెడ్డి, పుల్లయ్య, జిల్లా నాయకులు ఎంవీ రామచంద్రారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, గంగయ్య, రమణారెడ్డి, రమేష్ రెడ్డి, జూనియర్ కళాశాలల జేఏసీ నాయకులు రాజగోపాల్ రెడ్డి, సురేష్‌బాబు, అక్బర్‌ఖాన్, సుబ్బారెడ్డిలతో పాటు జిల్లా నలుమూలల నుంచి ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కడప నగరంలో ర్యాలీ చేస్తున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు



కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చి మాట్లాడుతున్న జేఏసీ నేతలు

నేడు గృహ నిర్మాణ స్మార్ట్ పల్స్ సర్వే గ్రామసభలు

బ్రహ్మంగారిమఠం : మండలంలో మంగళవారం నుంచి గృహనిర్మాణ స్మార్ట్‌పల్స్‌సర్వే గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ జగదీశ్వరరెడ్డి, హౌసింగ్ ఏఈ వెంకటసుబ్బయ్యలు తెలిపారు. మంగళవారం రేఖలకుంట్ల, నాగిశెట్టిపల్లె, బుధవారం దిరసవంచె, డి.నేలటూరు, గురువారం గొడ్లవీడు, చౌదరివారిపల్లె, శుక్రవారం పలుగురాళ్లపల్లె, ముడమాల, శనివారం మల్లేపల్లె, తోట్లపల్లె, ఆదివారం సోమిరెడ్డిపల్లె గ్రామ పంచాయతీల్లో ఉదయం 10గంటల నుంచి 2గంటల వరకు నిర్వహిస్తున్న సభలకు గ్రామప్రజలు హాజరు కావాలని ఎంపీడీఓ జగదీశ్వరరెడ్డి తెలిపారు.

ఉపాధ్యాయులతోనే విద్యార్థుకు విజ్ఞానం

చాపాడు: పాఠశాలలో ఉపాధ్యాయులు బోధించే విషయాలతోనే విద్యార్థులకు విజ్ఞానం పెరుగుతుందని సర్పంచ్ సుమలత, మాజీ మండలాధ్యక్షుడు గురివిరెడ్డి అన్నారు. మండలంలోని లక్ష్మీపేట గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న హెడ్మాస్టర్ రహమత్ బషీరా, ఉపాధ్యాయులు వెంకటలక్షుమ్మ, ఖాజాపీర్, శ్రీకాంత్, నీరజ, మల్లేశ్వరి, శివమాదవరెడ్డి, దివ్యవాణి, ఇతర మండలాలకు బదిలీ అయ్యారు. వీరికి సోమవారం ఘనంగా వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈ పాఠశాలలోని విద్యార్థులకు జాతీయస్థాయిలోనూ, రాష్ట్రస్తాయిలోనూ సైన్స్ కాంగ్రెస్‌లో అవార్డులు రావడం, ఉపాధ్యాయుల ఘనతే అన్నారు. బదిలీ అయిన ఉపాధ్యాయులు సుమలత, గురివిరెడ్డి, ఉపాధ్యాయులు మెమోంటోలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.


హెడ్మాస్టర్‌కు మెమెంటో పంపిణీ చేస్తున్న సర్పంచ్ సుమలత

పండ్లతోటల పెంపకం రైతులకు లాభదాయకం

బ్రహ్మంగారిమఠం : పండ్లతోటల పెంపకం రైతులకు లాభదాయకంగా ఉంటుందని ఎంపీడీఓ జగదీశ్వరరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో పండ్లతోటల పెంపకంపై వెలుగు ఏపీఎం వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సును చేపట్టారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీడీఓ మాట్లాడుతూ రైతులు తమ పొలాల్లో పండ్లతోటలను ఒక్కసారి నాటినట్లు అయితే, అవి జీవితాంతం రైతులను అభివృద్ధిబాటలో నడిపిస్తాయని ఆయన తెలిపారు. అలాగే వెలుగు ఆధ్వర్యంలో దరఖాస్తు చేసుకున్న రైతులందరికీ పండ్లమొక్కలను పంపిణీ చేస్తామని ఎంపీడీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం వేణుగోపాల్‌రెడ్డి, వెలుగుసీసీలు పోలయ్య, జిలాని బాష, శివరామక్రిష్ణయ్య, రైతులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీడీఓ జగదీశ్వరరెడ్డి

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి



ఎమ్మార్పీఎస్ దీక్షల్లో మాట్లాడుతున్న చెన్నయ్య

బ్రహ్మంగారిమఠం : పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీవర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్రనాయకుడు చెంద్రాయుడు పేర్కొన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద మండల కమిటీ ఎమ్మార్పీఎస్ నేతలు రిలే దీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నేతలు చెంద్రాయుడు, ఎన్.చెన్నయ్యలు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ అధినేత మందక్రిష్ణ అధ్యక్షతన రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న రిలే దీక్షల్లో భాగంగా బి.మఠంలో కూడా ఎస్సీ రిజర్వేషన్ పోరాటసమితి నాయకుల ఆధ్వర్యంలో రిలే దీక్షలు చేస్తున్నామన్నారు. మాదిగ, మాదిగ ఉపకులాల్లోని 59 కులాలకు వర్గీకరణ ఏర్పాటు చేయాలని, అలాగే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి అములు చేయాలన్నారు. ప్రతి ఒక్క దళితపేదలను అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం ప్రణాళికలను రూపొందించాలని వారు తెలిపారు. లేని పక్షంలో ఎంతటి త్యాగానికైనా వెనుకాడమన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకుడు నారాయణ, జిల్లా కార్యదర్శి ఫీటర్, జిల్లా సేన అధ్యక్షుడు ఎస్ఆర్‌క్రిష్ణ, ఎస్. ఓబయ్య, సిద్దు, కేశవ, జోజప్ప, హరిబాబు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ రుణాలకు 296 దరఖాస్తులు

చాపాడు: మండలంలోని పలు గ్రామాల్లోని నిరుద్యోగుల నుంచి మొత్తం 296 దరఖాస్తులు వచ్చినట్లు సూపర్‌వైజర్ సైదున్నీసా తెలిపారు. దరఖాస్తులు చేసుకునేందుకు చివరి రోజు సోమవారం గడువు ముగిసిందన్నారు. బీసీలకు సంబంధించి 130, మైనార్టీలు 20, కాపులు 10, ఎస్సీలు 123, ఎస్టీలు 13 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఒక్కొక్క యూనిట్ లక్ష చొప్పున 50 శాతం సబ్సీడీ, 50 శాతం బ్యాంకు చొప్పున రుణాలు ఇస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

నేటి నుంచి గ్రామసభలు

చాపాడు: ఈనెల 1 నుంచి ఎన్టీఆర్ ఇళ్లకు సంబంధించి సర్వే చేసేందుకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దారు పుల్లారెడ్డి చెప్పారు. ఎన్టీఆర్ ఇళ్లు మంజూరు చేసేందుకు అర్హులైనవారిని గ్రామసభల్లో గుర్తిస్తారన్నారు. ఇందుకోసం తహసీల్దారు, ఎంపీడీవోల ఆధ్వర్యంలో రెండు టీంలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

జిల్లాస్థాయి బెస్త సంఘం సమావేశానికి హాజరు కావాలి

బ్రహ్మంగారిమఠం : బ్రహ్మంగారిమఠంలో ఈ నెల 2వ తేదీ నిర్వహించే జిల్లాస్థాయిలో బెస్త సంఘం సమావేశానికి మత్స్యసహాకార సంఘాలు, గంగపుత్రసంఘం కమిటీ సభ్యులు తప్పక హాజరుకావాలని జిల్లా గంగపుత్ర ఉపాధ్యక్షుడు బోలా శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు బి.మఠంలో స్థానిక గంగపుత్రసంఘం సభ్యులచే సమావేశం నిర్వహించి, ప్రభుత్వం ద్వారా గంగపుత్రులకు రావాల్సిన పథకాలు సకాలంలో అందడం లేదని తదితర అంశాలపై చర్చలు నిర్వహించేందుకు జిల్లాస్థాయి సభ్యులు తప్పక హాజరుకావాలని ఆయన తెలిపారు. బోలా శ్రీరాములు, ప్రధానకార్యదర్శి కందుకూరి సోమయ్య, గౌరవ అద్యక్షులు వెంకటయ్య, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

భూసమస్యలను పరిష్కరించి దళితులకు న్యాయం చేయాలి

బ్రహ్మంగారిమఠం : మండలంలోని సోమిరెడ్డిపల్లెలో నివాసం ఉంటున్న చెన్నమ్మ అనే మహిళకు సంబంధించి భూ సమస్యలను పరిష్కరించి దళితులకు న్యాయం చేయాలంటూ రాష్ట్ర మానవహక్కుల కమీషనర్ జయశ్రీ, తహసీల్దార్ దామోదర్‌రెడ్డిని కోరారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌తో ఆమె మాట్లాడుతూ పేదమహిళ చెన్నమ్మకు న్యా యం చేయాలని తహసీల్దార్‌ను కోరారు.


తహసీల్దార్‌తో మాట్లాడుతున్న జయశ్రీ

గుర్తు తెలియని వాహనం ఢీ.. వృద్ధురాలికి గాయాలు

దువ్వూరు: మండల పరిధిలోని ఏకోపల్లె వద్దగల కడప-కర్నూలు జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొని వెంకటమ్మ అనే వృద్ధురాలు తీవ్రంగా గాయపడింది. బాలాయపల్లెకు చెందిన వెంకటమ్మ దువ్వూరుకు పని నిమిత్తం వచ్చి స్వగ్రామానికి వెళుతుండగా చాగలమర్రికి వెళ్లే ఆటో ఎక్కింది. అనుకోకుండా ఏకోపల్లె వద్ద ఆటో దిగి రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈ ఘటనలో వెంకటమ్మ మెడకు తీవ్రగాయం, ఒక కాలు విరిగింది. ఇది గమనించిన గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించారు. చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో చాగలమర్రిలోని కేరళ ఆస్పత్రికి తరలించారు.


తీవ్రంగా గాయపడిన వెంకటమ్మ

చిన్నపురెడ్డి సేవలు మరువలేనివి...ఆర్‌ఎం

బద్వేలు : కార్మికుల సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేసిన కె. చిన్నపురెడ్డి సేవలు మరువలేనివని రీజినల్‌మేనేజర్ చంగల్‌రెడ్డి, డిప్యూటీ సీటీఎంలు అన్నారు. సోమవారం ఆర్టీసీలో ఏడీసీగా పనిచేస్తూ, పదవీ విరమణ పొందిన చిన్నపురెడ్డికి ఆర్టీసీ బస్టాండు ఆవరణలో పదవీ విరమన వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతోపాటు జిల్లాలోని అన్ని డిపోల ఎన్ఎంయూలు, నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్ఎం చెంగల్‌రెడ్డి, డిప్యూటీసిటిఎంలు మాట్లాడుతూ చిరునవ్వుతో అందరిని పలుకరించే మనస్తత్వం ఉన్న చిన్నపురెడ్డి వివాదాలకు దూరంగా ఉంటూనే కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేశాడని, వివాదరహితుడుగా పేరుపొందిన చిన్నపురెడ్డి పదవీవిరమన పొందడం బాదాకరమైన విషయమైనప్పటికీ, ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమన తప్పదని ఆయనకు పదవీవిరమణ శుభాకాంక్షలు తెలిపామన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్‌మజ్దూర్‌యూనియన్ అధ్యక్షుడు చంద్రయ్య, జనార్థన్, పివి రమణారెడ్డి శ్రీనివాసులు, శివారెడ్డి, సుందరయ్య, గురుమోహన్, తదితరులు పాల్గొన్నారు.


చిన్నపురెడ్డిని సన్మానిస్తున్న ఎన్ఎంయూ నాయకులు

ఒకే టీకాతో ప్రాణాంతక వ్యాధి నుంచి రక్షణ

మైదుకూరు : ప్రాణాంతకరమైన తట్టు, రుబెల్లా వ్యాధులకు ఒకే టీకా ద్వారా రక్షించవచ్చని మున్సిపల్ కమిషనరు కేవి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. వైద్యశాఖ అధ్వర్యంలో సోమవారం పట్టణంలోని మండల కార్యాలయాల సముదాయం నుంచి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మంగళవారం నుంచి సెప్టెంబర్ 8 వరకు 9 నెలల పిల్లలనుండి 15 సంవత్సరాల వయస్సుగల చిన్నారులకు టీకా వేస్తారన్నారు. పట్టణంలోని రాయల్ సర్కిల్ వరకు సాగిన ఈ ర్యాలీలో వైద్య సిబ్బంది వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


మైదుకూరులో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

ఆంధ్రజ్యోతి
ప్రొద్దుటూరు
4
కడప, మంగళవారం 1 ఆగస్టు 2017
ప్రొద్దుటూరు yరాజుపాళెం

లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో స్వాతి నక్షత్ర పూజలు



ప్రొద్దుటూరు టౌన్: నరసింహాపురంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సోమవారం స్వామివారి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రాన్ని పుర్కరించుకుని విశేష పూజలు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి స్వామివారికి పూజలు చేశారు. కడప దత్తపీఠం భక్తులు ఆలపించిన గీతాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఒక్క టీకాతో రెండు వ్యాధులు దూరం



కార్యక్రమంలో మాట్లాడుతున్న తహసీల్దారు వెంకటరెడ్డి

ప్రొద్దుటూరు టౌన్: తట్టు, రూబెల్లా వ్యాధుల నివారణకు ప్రభుత్వం మిజిల్స్ రూబెల్లా టీకాను ప్రవేశపెట్టిందని ఒక్క టీకాతో రెండు వ్యాధులు దూరమవుతాయని తహసీల్దారు వెంకటరెడ్డి తెలిపారు. ఈ వ్యాక్సిన్‌పై అవగాహన కోసం సోమవారం మున్సిపల్ పాఠశాలల విద్యార్థులు తమ పాఠశాల నుండి పుట్టపర్తి సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ తట్టు వల్ల న్యుమోనియా, మెదడు వాపు వ్యాధికి దారితీయవచ్చని తెలిపా రు. గర్భంతో ఉన్న మహిళకు రూబెల్లా సోకి తే పుట్టబోయే బిడ్డ గుండె, మెదడు సంబంధ లోపాలు, కంటి, వినికిడి లోపం వస్తుందన్నారు. ఈ రెండు వ్యాధులను నివారించడానికి ప్రభుత్వం మిజిల్స్ వ్యాక్సిన్ ఆగస్టు 1 నుంచి ఉచితంగా వేయిస్తోందని పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల అంగన్వాడీ సెంటర్లలో 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు చిన్నారులకు ఉచితంగా వ్యాక్సిన్ వేస్తారన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు పిల్లలకు ఈ టీకా వేయించాలని సూచించారు. ఎంపీడీవో సుబ్రమణ్యం, ఎంఈవో సావిత్రమ్మ, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సత్యరంగయ్య, హెల్త్ వర్కర్లు, మున్సిపల్ పాఠశాలల హెడ్మాస్టర్లు పాల్గొన్నారు.

సెప్టెంబరు 12న టౌన్ బ్యాంకు ఎన్నికలు

ఆగస్టు 28న నోటిఫికేషన్ ● ఎన్నికల అధికారిగా ప్రభాకర్‌రావు

ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు టౌన్ బ్యాంకు ఎన్నికలకు సంబంధించి షెడ్యూలు విడుదలైంది. ఎన్నికల అధికారిగా సబ్‌డివిజనల్ కోఆపరేటివ్ అధికారి ప్రభాకర్‌రావును నియమిస్తూ కలెక్టర్ బాబూరావునాయుడు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆగస్టు 3న ఎన్నికలకు సంబంధించిన బుక్కులు, రికార్డులను బ్యాంకు సీఈవో సిద్ధం చేసుకోవాల్సి ఉంటుంది. ఆగస్టు 9న ఓటర్ల జాబితా తయారు చేసి ప్రకటిస్తారు. ఈ జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే 13వ తేదీలోపు తెలియజేయాలి. ఆగస్టు 28న ఎన్నికల అధికారి నోటిఫికేషన్ జారీ చేస్తారు. సెప్టెంబరు 4వ తేదీన నామినేషన్ల స్వీకరణ, మరుసటి రోజు పరిశీలన జరుగుతుంది. 6వ తేదీన ఉపసంహరణలు ఉంటాయి. 12వ తేదీ పోలింగ్ నిర్వహించడం జరుగుతుంది. అనంతరం సెప్టెంబరు 15న ఆఫీసు బేరర్స్ ఎన్నిక ఉంటుంది. ఈ మేరకు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

ముడిసరుకు మినహా అన్నింటికీ జీఎస్‌టీ తప్పనిసరి

● అవగాహన సదస్సులో సేల్‌ట్యాక్స్ జాయింట్ కమిషనర్ శ్రీలక్ష్మి



సదస్సులో మాట్లాడుతున్న సేల్‌ట్యాక్స్ జాయింట్ కమిషనర్ శ్రీలక్ష్మి

ప్రొద్దుటూరు క్రైం : చేనేతలు పట్టుచీరల తయారీలో ముడిసరుకు మినహా యార్న్ తదితర అన్నింటిపై జీఎస్‌టీ తప్పనిసరిగా పడుతుందని కడపజిల్లా సేల్‌ట్యాక్స్ జాయింట్ కమిషనర్ శ్రీలక్ష్మి అన్నారు. సోమవారం స్థానిక పద్మశాలీ కల్యాణ మండపంలో కడపజిల్లా చేనేత పట్టు వీవర్స్, మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేనేతలకు జీఎస్‌టీపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు సేల్‌ట్యాక్స్ జాయింట్ కమిషనర్ శ్రీలక్ష్మి, డిప్యూటీ కమిషనర్ సుమతి హాజరై జీఎస్‌టీపై వీవర్స్‌లకు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. చేనేతలు వినియోగించే ముడిసరుకుకు జీఎస్‌టీ మినహాయింపు ఉందన్నారు. అలాగే ఖాదీయార్న్‌కు కూడా మినహాయింపు ఉందని తెలిపారు. చేనేతలు తయారు చేసిన పట్టుచీరలపై 5శాతం ట్యాక్స్ పడుతుందన్నారు. సిల్క్‌బోర్డు నుంచి ముడిసరుకు కొనే సమయంలోనే వాటిపై ట్యాక్ చెల్లించినపుడు, తర్వాత తయారైన చీరలకు ట్యాక్స్ విధింపులో మొదట చెల్లించిన ట్యాక్స్‌ను మినహాయిస్తారన్నారు. సేల్‌ట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్లు వరలక్ష్మి, లూద్రయ్యానాయుడు, ఆడిటర్ వరదరాజులు పాల్గొన్నారు.

బస్టాండులో సౌకర్యాలు కరువు



టీవీలేని ప్రొద్దుటూరు బస్టాండు



కూర్చునేందుకు అనుకూలంగా లేని కుర్చీలు



మరమ్మతులకు గురైన గడియారం

ప్రొద్దుటూరు కల్చరల్: వ్యాపార వాణిజ్య కేంద్రంగా జిల్లాలో పేరొందిన సిరినగరి ప్రొద్దుటూరు బస్టాండులో సౌకర్యాలు కరవయ్యాయి. అన్ని బస్టాండ్లు ఆధునికీకరణ అవుతున్నా ప్రొద్దుటూరు బస్టాండులో మాత్రం రూపురేఖలు మారడంలేదు. కడప తర్వాత ప్రొద్దుటూరులో దాదాపు 170 దాకా బస్సులు వివిధ ప్రాంతాలకు వెళుతున్నాయి. ఆయా ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల నుంచి రవాణా ఛార్జీలో ఒక శాతం సెస్సును సౌకర్యాల కల్పన కింద వసూలు చేస్తున్నారు. ఈ సెస్సు వసూలులో జిల్లాలో ప్రొద్దుటూరు ప్రయాణికుల నుండే అధికంగా వసూలు అవుతున్నట్లు ఆర్టీసీ సిబ్బంది తెలిపారు. ప్రొద్దుటూరులో మాత్రం ఈ సౌకర్యాల కల్పనపై అధికారులు దృష్టి సారించడంలేదు. బస్సు రాక ఆలస్యమైతే సౌకర్యంగా కూర్చునేందుకు కుర్చీలు లేవు. బండపరుపుపై కూర్చోవడం జరుగుతోంది. కొన్ని బస్టాండుల నుంచి స్టీల్ కుర్చీలు తీసుకొని వస్తే కొన్ని కూర్చునేందుకు అనుకూలంగా లేవు. బస్టాండులో ఒక్క ఫ్యాన్ కూడా పని చేయడంలేదు. సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు రాత్రివేళ బస్టాండులో కూర్చుంటే ఫ్యాన్లు లేక దోమల బారిన పడుతున్నారు. సురక్షితమైన తాగునీరు బస్టాండులో కరవయ్యాయి. నీరు తాగాలంటే డబ్బులు వెచ్చించే తాగాలి. ఏ బస్సు ఎక్కడికి వెళుతుందో చెప్పే అన్‌స్మెంట్ లేరు. దీని వలన నిరక్షరాస్యులకు బస్సు ఎక్కడికి వెళుతుందో తెలియక ఇతరులను అడగాల్సి వస్తోంది. బస్సు రాక ఆలస్యమైతే ప్రయాణికులకు వినోదం కలిగించే టీవీలు ఏళ్లతరబడి పని చేయడంలేదు. అన్ని బస్టాండుల్లో టీవీలను ఏర్పాటు చేస్తే తాతలకాలం నాటి టీవీలు అలంకారప్రాయంగా మారాయి. గడియారం పనిచేయక చూపుడుకు మాత్రమే ఉంది. సౌకర్యాలు కల్పిస్తే బస్టాండులో ప్రయాణికుల సంఖ్య పెరగడంతోపాటు అక్కడ ఉన్న దుకాణాలకు ఆదాయ వనరులు పెరుగుతాయి. ప్రయాణికులు లేకపోవడంతో దుకాణాలు వెలవెలబోతున్నాయి.

ఈ -పాస్ ద్వారా ఎరువుల పంపిణీ

ముద్దనూరు: రైతులకు ఎరువుల దుకాణాల నుంచి నేరుగా అందేలా ఈ- పాస్ మిషన్ల ద్వారా ఎరువులను పంపిణీ చేయనున్నట్లు ఏఓ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. స్థానిక వ్యవసాయ క్షేత్రంలో సోమవారం ఎరువుల దుకాణ దారులకు ఈ-పాస్ మిషన్లు పంపిణీ చేశారు. ఈ మిషన్ ద్వారా రైతులకు ఎరువు లపై వచ్చే సబ్సిడీ నేరుగా అందుతుందన్నారు.

ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలి

ప్రొద్దుటూరు: కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని ఉక్కు పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉక్కు దీక్షకు మద్దతుగా సోమవారం పట్టణంలోని గాంధీరోడ్డు నుంచి విజయకుమార్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాస్తారోకో నిర్వహించారు. ఆర్‌సీపీ నాయకులు, ఆర్‌ఎస్‌వైఎఫ్, ఆర్టీయూ, వైఎస్‌ఆర్‌టీయూ, చైతన్య ఆటో యూనియన్ నాయకులు యోహన్, అన్వర్, పుల్లయ్య, రెహమాన్, లక్ష్మిదేవి, రవిశంకర్, రాజేష్, నాగేంద్ర, ప్రతాప్, షేక్షావలి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఒక్క టీకాతో రెండు వ్యాధులు దూరం

మైలవరం: 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తే రెండు వ్యాధులు దూరమవుతాయని వద్దిరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు డాక్టర్ ఉమాదేవి తెలిపారు. సోమవారం మండల పరిధిలోని వద్దిరాల గ్రామంలో పాఠశాల విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వ్యాక్సిన్ వేయడంతో మ్యూజిల్స్, రూబెల్లా తట్టు వ్యాధులు పిల్లలకు సోకకుండా కాపాడవచ్చన్నారు. ఎంపీహెచ్‌వో రామమోహన్, సూపర్‌వైజర్ కృష్ణమోహన్ పాల్గొన్నారు.

మీజిల్స్, రూబెల్లా టీకాలతో తట్టును పారదోలుదాం



ప్రచారయాత్ర చేపట్టిన మున్సిపల్, రెవెన్యూ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు

ప్రొద్దుటూరు అర్బన్: మీజిల్స్ రూబెల్లా ప్రాణాంతక వ్యాధులు. ఇవి వైరస్ ద్వారా వ్యాపిస్తాయి. మీజిల్స్ (తట్టు) 15 సంవత్సరాలలోపు పిల్లలకు సోకుతుంది. ఈ అంటు వ్యాధులను మీజిల్స్ రూబెల్లా టీకాలతో తట్టును పారదోలుదామని మున్సిపల్ కమిషనర్ శేషన్న, తహసీల్దారు వెంకటరెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్‌వో సత్యరంగయ్య పిలుపునిచ్చారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం నుంచి ఎంఆర్ టీకాలపై మున్సిపల్ విద్యార్థులు, ఆరోగ్య కార్యకర్తలతో ప్రచారయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 1 నుంచి ప్రారంభమయ్యే ఎంఆర్ టీకాల కార్యక్రమం సెప్టెంబరు 8 వరకు సాగుతుందన్నారు. రూబెల్లా వ్యాధి ఒకరి నుంచి మరొకరికి సోకుతుందన్నారు. ఈ వ్యాధి సోకడం వలన రోగ నిరోధక శక్తి తగ్గి ఇతర వ్యాధులు సంక్రమిస్తాయన్నారు. 9 నెలల వయస్సు నుండి 15 యేళ్లలోపు పిల్లలకు ఈ వ్యాధి రావచ్చన్నారు. ఒకసారి రూబెల్లా టీకా వేస్తే జీవితంలో ఆ వ్యక్తికి తిరిగి ఈ వ్యాధి వచ్చే అవకాశం లేదన్నారు. ఎంఆర్ టీకాలను ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్‌లో ఏ పిల్లలకు ఆ స్కూలుకు వచ్చి ఆరోగ్య సిబ్బంది వేస్తారన్నారు. ప్రొద్దుటూరులో 20 టీంలను ఏర్పాటు చేశామన్నారు. 108 వాహనాలు కూడా అత్యవసర సేవలకు వినియోగిస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, వైస్‌చైర్మన్ జబివుల్లా, మాజీ ఇన్‌ఛార్జి చైర్మన్ ముక్తియార్, వైద్య అధికారి హనీఫ్‌బాబా, హెల్త్ సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, శానిటరీ సూపర్‌వైజర్ రాంప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ నూర్‌బాష నరసారెడ్డి, కౌన్సిలర్లు జయశంకర్, ఆనంద్, నూరి, హైస్కూలు హెడ్మాస్టర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల రుణాల నమోదు తేదీని పొడగించాలి

కడప, అర్బన్ : నేటితో ముగియనున్న నిరుద్యోగయువత ఉపాధి రుణాలను ఆన్ లైన్ దరఖాస్తును గడువును పొడిగించా లని ఇన్సాప్ కెసి బాదుల్లా సీపీఐ నాయ కులు మునెయ్య కోరారు. స్థానిక హోచిమె న్ భవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లా డారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ రుణాల నమోదు ప్రక్రియలో రెండు రోజు లుగా నెట్ సెంటర్‌లలో ఏపీ ఆన్‌లైన్, మీ సేవలో వెబ్‌సైట్‌లో ఓపెన్‌కాక తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారన్నారు. అందుకు గాను ఈ విషయంపై ప్రభుత్వం దృష్టి సారించి గడువు పెంచాలని కోరారు.

పేరుకే ఎస్సీ, ఎస్టీలకు బడ్జెట్

కడప, అర్బన్ : తెలుగుదేశం ప్రభుత్వం ఎస్సీ ఎస్టీలకు మూడేళ్ల నుంచి కేటాయి స్తున్న బడ్జెట్ పేరుకుమాత్రం ఇన్ని కోట్లు అన్ని కోట్లు అంటుందే తప్ప ఏ ఒక్కసారి కూడాసక్రమంగా అమలు చేయలేదని కాంగ్రెస్ క్రిస్టియన్ మైనార్టీ సెల్‌జిల్లా చైర్మన్ విజయభాస్కర్ ఆరోపించారు. స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో సోమవారం ఏర్పాటు చేసిన విలే ఖరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాకు కేవలం 1500 యూనిట్లు మం జూరు చేస్తున్నారు. మండలానికి 10 లేక 11 యూనిట్లు మాత్రమే కేటాయించడం దారుణమన్నారు. ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లు కూడా రుణాలు అందించడంలో పూర్తిగా విఫలమవుతున్నాయన్నారు. బ్యాంకులు తగిన సెక్యూరిటీ లేనిదే రుణాలు ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తంచేశారు. రుణాల దరఖాస్తులు నమోదుకు పదిరోజులు గడువు పెంచాలని కోరారు. ఈ కార్యక్ర మంలో పీసీసీ జాయింట్‌సెక్రటరీ చంద్రశే ఖర్‌రెడ్డి, రాష్ట్ర ఓబీసీసెల్ కన్వీనర్ పెద్దన్న, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ చాన్‌అలీ, జిల్లా అధికార ప్రతినిధి బాదుల్లా పాల్గొన్నారు.

రోగాల నగర్... ఆర్కే నగర్

తీవ్ర ఇబ్బందుల్లో ప్రజలు ● పట్టించుకోని అధికారులు




ఇళ్లమధ్యలో మురికి నీరు


అధ్వానంగా రోడ్డు

కడప, రవీంద్రనగర్ : కడప నగరంలోని రామక్రిష్ణానగర్ మూలుగుతోంది. అనేక అంటురోగాలతో సతమతమౌతోంది. నగరపా లక సంస్థలో ఎన్నో వేల కుటుంబాలు వుండే ప్రాంతం. ప్రధాన రహదారి తప్ప మిగతా రోడ్లన్నీ గుంతలుగా వుండి మట్టి రోడ్లుగా వుంటాయి. కాలువలు లేవు, ఇంటి దగ్గర గుంతగా కట్టుకొని మురుగునీరు పంపిస్తు న్నారు. ఈ గుంతలు నిండి మురుగునీరంతా రోడ్లలోకి చేరుతోంది. మట్టిరోడ్లు కావడం వల్ల కుంటగా ఏర్పడుతోంది. వర్షం వస్తే మురుగు నీరు,వర్షం నీరు రోడ్ల మధ్యలోవుండి పోతుంది. దీంతో పందులు, కుక్కలు, కోళ్ల ఈ మురుగునీటిలో సంచారం చేస్తు న్నాయి. రాత్రిపూట దోమలు కుప్పలు కుప్పలుగా ఇళ్లలోకి దాడి చేస్తున్నాయి. ఎక్కడ చూసినా సరైన రోడ్లు లేవు, కాలువలు లేవు. కరెంటు సరిగా వుండదు. వీధి లైట్లు వుండవు. ఈ మురుగు నీరు ఇళ్లమ ధ్యలో వుండడం వల్ల నివాసులకు దుర్గంధం వెదజల్లుతోంది రామక్రిష్ణ నగర్‌లో సమస్యలు తిష్ట వేశాయి. పారిశుద్ధ్యం కరు వైంది. కొన్నివీధుల్లో తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలువలు శుభ్రం చేయరు... చెత్త ఊడ్చరు... మురుగునీరు తొల గించరు. ఇక్కడి ప్రజలు ముక్కులు మూసు కొని తిరగాల్సిందే. స్వచ్ఛభారత్ విస్తృతంగా ప్రచారం చేస్తున్నా క్షేత్రస్థాయిలో ఆచరణ లోకి రాకపోవడానికి రామక్రిష్ణనగరే నిద ర్శనం. అడుగు తీసి అడుగు వేయా లంటే కాస్త ఆలోచించుకో వాల్సిందే. ఆరుబయట సేదతీరుదామని మంచం వేసుకుంటే దోమలు, ఈగలు మనిషిని ఒక పట్టాన ఉండనీయవు. దీంతో చీకటి పడగానే తలుపులు వేసుకొని వుండాల్సిందే.కా లనీ సమస్యలను పరిష్కరించాలనే ధ్యాస ఎవరికీ లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలువలలో చెత్త తీయకపోవ డంతో పందులు స్వైరవి హారం చేస్తున్నాయి. నగరానికి దూరంగా వుండడంతో ఇక్కడ పారిశుధ్య చర్యలు చేయడం లేదనే ఆరోప ణలున్నాయి.



రోడ్లు, కాలువలు వేయించండి

మేముంటున్న వీధిలో మురుగు కాలువలు లేక వర్షం వస్తే పరిస్థితి అధ్వానంగా తయా రైంది. కాలువలు లేక మురుగునీరు మట్టిరోడ్లపైకి రావడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాం.

● షేక్ అక్తర్‌అలీ, స్థానికుడు



రోడ్లు లేక అవస్థలు పడుతున్నాం

ఆర్కేనగర్‌లో రోడ్లు లేక అవ స్థలు పడుతున్నాం. ప్రధాన రహదారి తప్ప మిగతావన్నీ మట్టిరోడ్లు. వెంటనే వేయిం చండి.

● సుబ్బమ్మ, స్థానికురాలు

వైవీయూలో దిష్టిబొమ్మ దహనం


దిష్టిబొమ్మను దహనం చేస్తున్న విద్యార్థి సంఘాలు

కడప, వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయంలో భూముల కబ్జాకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఐక్య విద్యార్థి సంఘాలు ఆధ్వర్యంలో వైవీయూ ప్రధాన గేటు దగ్గర ప్రభుత్వం దిష్టి బొమ్మను దహనం చేశా రు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ నాగార్జున, రాయలసీమ విద్యార్థి సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు సీమ క్రిష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహులు సంయుక్తంగా మాట్లాడుతూ 2006లో ప్రభుత్వం వైవీయూకు 1100 ఎకరాల భూమిని కేటాయించిందన్నారు. ఇప్పటి వరకు 653 ఎకరాలు మాత్రమే వర్సిటీకి రిజిస్ట్రేషన్ చేసినట్లు అధికారులు చెబుతు న్నారు. వర్సిటీకి ఎన్ని సర్వే నెంబర్లు ఉన్నాయో గుర్తించి కాంపౌండ్ నిర్మించాలని మిగిలిన భూమిని వర్సిటీ అధికా రులు రిజిస్ట్రేషన్ చేపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎ స్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగార్జున, ఆర్‌వీఎస్ జిల్లా అధ్యక్షుడు హరినాయుడు, ఎస్ఎఫ్ఐ వైవీయూ కన్వీనర్ నాయక్, భరత్, గోపాల్, ప్రవీణ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

'ఉక్కు'కోసం ఉద్యమాలు ఉధృతం చేస్తాం

రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి

కడప, అర్బన్ : ఉక్కు ఫ్యాక్టరీని ఏర్పాటు చేసే వరకు ఉద్యమాలను ఉధృతం చేస్తామని రాయ లసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్‌రెడ్డి అన్నారు. ఉక్కు పోరాట కమిటీ ఆధ్వ ర్యంలో చేపట్టిన వంద రోజుల నిరాహార దీక్షలు సోమవారం 25వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆర్‌సీపీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తం గా రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా కడపలో ఐటీఐ సర్కిల్, అప్సరా సర్కిల్ వద్ద రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీక్షలు చేపట్టి 25 రోజులవుతున్న ప్రభుత్వానికి,అధికా రులకు చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. ట్రాఫిక్ అంతరాయం కలగడంతో ఆర్‌సీపీ నాయకులను పోలీసులు అరెస్టు చేసి సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఐటీఐ సర్కిల్ వద్ద 150 మంది, అప్సరా సర్కిల్ వద్ద 70 మందితో రాస్తారోకో చేపట్టారు. అరెస్టు అయిన ఆర్‌సీపీ నాయకులలో రవిశంకర్‌రెడ్డి, శేఖర్, మగ్బూల్‌బాషా, పార్టీ శ్రేణులున్నారు.



ఆర్‌సీపీ నాయకులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసు బలగాలు

వైవీయూ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో


నేటి నుంచి స్వచ్ఛ పక్వాడా

కడప, వైవీయూ : భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు ఆగస్టు 1 నుంచి 15 వరకు పక్షోత్సవాల (స్వచ్ఛపక్వాడా) పేరుతో వైవీయూ ఎన్ఎస్ ఎస్ సెల్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించాలని వైవీయూ ఎన్ఎస్ఎస్ సెల్ అధికారులు సమన్వయకర్తలకు వైవీయూ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సత్యనారాయణరెడ్డి తెలిపినట్లు పీఆర్‌వో శ్యాం స్వరూప్ తెలిపారు. పక్షం రోజుల పాటు నిర్వ హించే స్వచ్ఛతా కార్యక్రమాల జాబితాను అధికారులు సిద్ధం చేశారు. 1న స్వచ్ఛత ప్రతిజ్ఞ, 2 నుంచి 5 వరకు వైవీయూ ఆవ రణలో శుభ్రం చేయడం, 6 నుంచి 8వరకు వర్సిటీ దత్తత తీసు కున్న గ్రామాలలో శుభ్రత, అవగాహన కల్పించడం, 9 నుంచి 13 వరకు గ్రామాల ప్రజల సహకారంతో శుభ్రత కార్యక్రమాలు, 14వ తేదీన ర్యాలీ నిర్వహించడం 15న పరిశుభ్రతమైన కళాశా లగా ప్రకటిస్తామని ప్రిన్సిపాల్ సత్యనారాయణరెడ్డి తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ గులాంతారీఖ్, ఎన్ఎస్ఎస్ జిల్లా సమన్వయ కర్త ప్రొఫెసర్ టి.రామప్రసాద్‌రెడ్డి, ప్రోగ్రాం అధికా రులు డా. మధుసూదన్‌రెడ్డి, డా.ఉస్మాన్‌బాష, డా.శ్రీనివాసగౌడ్, డా.సుబ్బారెడ్డి, డా.కట్టవెంటేశ్వర్లు, డా.ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి

కడప, ఎర్రముక్కపల్లె : కలెక్టర్ కార్యాలయానికి వెళ్ళేందుకు నగరంలో పలు కూడళ్ళల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేయా లని ఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర డిమాండ్ చేశారు. సోమవారం గ్రీవెన్స్‌లో ఆయన కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఐఎస్ఎఫ్ నేతలు పాల్గొన్నారు.

చిన్నారులకు శ్రీరామరక్ష 'ఎంఆర్ వ్యాక్సిన్'



● ఆగస్టు 1 నుంచి 31 వరకు వ్యాక్సినైజేషన్ ● ఒకే టీకాతో రెండు వ్యాధులు దూరం ● 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలందరికీ తప్పనిసరి

చిన్నమండెం: తట్టు వ్యాధితో ప్రపంచంలో రోజుకు ముగ్గురు చిన్నారులు మృత్యువాత పడుతున్నారని ఒక సర్వేలో బయటపడింది. అందులో ఒకరు మనదేశంలో ఉండటంతో ఈ దుస్థితిపై కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. మీజిల్స్, రూబెల్లా వ్యాధులు ఒకే వ్యాక్సిన్‌లో నియంత్రించేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానే ఎంఆర్ (మీజిల్స్ రుబెల్లా) వ్యాక్సిన్ రూపొందించింది. ఇప్పటికే పలు రాష్ట్రాలలో ఈ వ్యాక్సిన్ పిల్లలకు వేశారు. ఈనెల 1 నుంచి 31వ తేదీ వరకు మన రాష్ట్రంతో పాటు మరో ఏడు రాష్ట్రాలలో పిల్లలకు వేయనున్నారు. 9 నెలల చిన్నారుల నుంచి 15 సంవత్సరాలలోపు వయస్సు ఉన్న పిల్లలందరికీ ఈ వ్యాక్సిన్ వేయనున్నారు. ఈ వ్యాక్సిన్‌పై అవగాహన కల్పించేందుకు వైద్యసిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్వాడీలు, ఆశావర్కర్లు వాడవాడలా సమావేశాలు నిర్వహిస్తూ పిల్లల తల్లితండ్రులను చైతన్యం చేస్తున్నారు. ఇప్పటికే మండల కేంద్రాలలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల పరిధిలో అవగాహన సదస్సులు నిర్వహించారు. జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలు, మండల ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు, ఉన్నత పాఠశాలల్లో వ్యాక్సినైజేషన్‌కు ఏర్పాటు చేశారు.

పెద్దఎత్తున ప్రచారం


ఎంఆర్ వ్యాక్సిన్ నిర్వహణకు 10 రోజుల ముందు నుంచే పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. ఇప్పటికే పాఠశాలలకు కరపత్రాలను పంపిణీ చేశారు. సోషియల్ మీడియా, వాట్సప్, ఫేస్‌బుక్‌ల్లో పోస్టులు పెడుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో బ్యానర్లు, పోస్టర్లు అతికిస్తున్నారు. ప్రభుత్వ, ప్రభుత్వేతర పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించారు. ప్రవేట్ పాఠశాలల యామాన్యాలను కలసి వ్యాక్సినైజేషన్‌కు సహకరించాలని కోరుతున్నారు.

వ్యాధి లక్షణాలు:

తట్టు(మీజిల్స్) వైరస్‌వల్ల సంక్రమిస్తుంది. జ్వరం, దద్దుర్లు, ముక్కుకారటం, కళ్ళు ఎర్రబడటం, నీళ్ళు కారటం వ్యాధి లక్షణాలు. ఈ లక్షణాలు కనిపిస్తే తట్టుగా గుర్తించాలి. ఐదేళ్ళ పిల్లల్లో సరైన సమయంలో ఈవ్యాధి లక్షణాలు గుర్తించకుంటే ప్రాణాపాయమే. ఇది పిల్లలలోనే కాకుండా పెద్దల్లో కూడా కనిపిస్తుంది. జ్వరం కండ్లకలక, చెవి వెనుక భాగం, మెడభాగంలో నరాలు వాపురావడం వంటి లక్షణాలు ఉంటాయి. ఈ వైరస్ గర్భిణులకు సోకడం వలన పిల్లలు అంగవైకల్యం, మానసిక వైకల్యంతో పుడతారు. వ్యాధి తీవ్రమైతే శిశువు గర్భంలోనే మృతి చెందుతుంది. గతంలో మీజిల్స్ రుబెల్లాలకు వేర్వేరుగా వ్యాక్సిన్ వేసేవారు. ఇప్పుడు రెండింటికి ఒకటే ఇంజక్షన్ అభివృద్ధి చేశారు.



ప్రతి చిన్నారికి వ్యాక్సిన్ వేయించాలి...



చిన్నపిల్లలకు ప్రాణాంతకంగా మారే మీజిల్స్, రుబెల్లా (ఎంఆర్) వ్యాధులను అంతమొందించేందుకు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించాలి. ఈ వ్యాధులను అంతమొందించేందుకు సమిష్టిగా కృషి చేయాలి. ఆస్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు, యువజన సంఘాలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.

- మధుసూదన్‌రెడ్డి, వైద్యాధికారి, చిన్నమండెం పీహెచ్‌సీ

ఇళ్లను క్రమబద్ధీకరించుకోవాలి

రాయచోటిటౌన్: పట్టణంతో పాటు పట్టణ పరిధిలోని ప్రభుత్వ స్థలాల్లో ఇళ్ల నిర్మాణం చేపట్టిన యజమానులు బీపీఎల్ కుటుంబ స్కీం కింద వంద స్క్వేయర్ యార్డ్స్ వరకు గల ఇళ్లను క్రమబద్ధీకరించుకోవాలని మున్సిపల్ కమిషనర్ శివప్రసాద్‌రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్న యజమానులు మున్సిపల్ కార్యాలయానికి వచ్చి ఇంటి కొలతలతో కూడిన సమాచారాన్ని అందించి క్రమబద్ధీకరించుకోవడం ద్వారా భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు ఉండవని సూచించారు.

అన్ని రోగాలకు ఎంఆర్ వ్యాక్సిన్

లక్కిరెడ్డిపల్లె: అన్ని రోగాలకు ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని ఎంపీడీవో రవికుమార్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మిజిల్స్, రుబెల్లా టీకాపై జెడ్పీ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలన్నారు. సబ్‌యూనిట్ ఆఫీసర్ ప్రసాద్ మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలకు ఈ వ్యాక్సిన్ వేయించాలన్నారు. మొదటి దశ ఆగస్టు 1 నుంచి ప్రారంభం అవుతుందని, ఇంటింటికి సర్వే చేసి ఈ వ్యాక్సిన్ వేయించాలన్నారు. కార్యక్రమంలో డీటీ శ్రీరాములునాయక్, ఎంఈవో చక్రేనాయక్, సీహెచ్‌వో రవిశంకర్‌ప్రసాద్, ఎంపీహెచ్‌ఈవో రేఖానాయక్, ఉపాధ్యాయులు, అంగన్వాడీ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ఒక్కటీకాతో రెండు వ్యాధులు దూరం



ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

రామాపురం: ఒకే టీకాతో ప్రాణాంతకమైన తట్టు, రూబెల్లా వ్యాధులు దూరమవుతాయని తహసీల్దార్ దేవలానాయక్ అన్నారు. మండలంలో సోమవారం ఎంఆర్ టీకాపై మూడు రోడ్ల కూడలి నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా తట్టు, రుబెల్లా వ్యాధులను నిర్మూలించడానికి 9 నెలల నుంచి 15 సంవత్సరాల పిల్లలకు తల్లిదండ్రులు విధిగా ఈ టీకా వేయించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో అబ్దుల్‌రహీం, ఎంఈవో రామకృష్ణుడు, ఈవోపీఆర్డీ శ్రీనివాసులరెడ్డి, సీహెచ్‌వో రామాంజులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు గుర్రమ్మ, సుబ్బరత్నమ్మ, పీహెచ్‌ఎన్ సుజాత, హెల్త్ సూపర్‌వైజర్లు, రాఘవరాజు, ఆరోగ్య సిబ్బంది, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌పై విస్తృత ప్రచారం

సంబేపల్లె: ప్రభుత్వం 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలకు అందించే మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్‌పై గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు సంబేపల్లె వైద్యాధికారిణి సునీత తెలిపారు. సోమవారం దుద్యాల గ్రామంలో ఆటో ద్వారా హెల్త్‌అసిస్టెంట్ రవిశంకర్, సుదర్శన్‌రాజు విస్తృత ప్రచారం నర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ వ్యాక్సిన్‌ను వేయడం జరుగుతుందన్నారు.

ఎంఆర్‌వ్యాక్సిన్‌పై ర్యాలీ

చిన్నమండెం: తట్టు, రుబెల్లా వ్యాధులను నివారించడానికి ప్రభుత్వం కొత్తగా రూపొందిన ఎంఆర్ (మీజిల్, రుబెల్లా) వ్యాక్సిన్‌పై చిన్నమండెం, కొత్తపల్లెల్లో సోమవారం అధికారులు ర్యాలీ చేపట్టారు. చిన్నమండెం ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ జీవీ రమణారెడ్డి ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ మధుసూదన్‌రెడ్డి, ఆరోగ్య వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు. అలాగే కొత్తపల్లె పీహెచ్‌సీ పరిధిలో డాక్టర్ ముస్తక్ అహమ్మద్ ఆద్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

అన్నిదానాల్లో కెల్లా అన్నదానం గొప్పది

● వైసీపీ నియోజకవర్గ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

రాయచోటిటౌన్: మనిషి చేసే అన్ని దానాల్లోకెల్లా అన్నదానం చాలా గొప్పదని వైసీపీ నియోజకవర్గ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శ్రావణ మాసం ప్రారంభం నుంచి పట్టణంలోని కొత్తపేట శివరామాలయం వీధిలోని ఆలయంలో ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే సోమవారం శివరామాలయం వద్ద రాముడు యువసేన రాంమోహన్, సభ్యులు నంద, మల్లి, కిశోర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధ్యాత్మిక చింతన కలిగి ఉండడం వల్ల మానసిక ప్రశాంతతో పాటు సమాజం మంచి మార్గంలో పయనిస్తుందన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు వీరయ్య, నాయకులు సుధాకర్‌రెడ్డి, జయరాంరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.



భక్తులకు భోజనం వడ్డిస్తున్న మండిపల్లి

రైతుల ఆర్థిక పురోగతే వెలుగు లక్ష్యం

● వెలుగు ఏరియా కోఆర్డినేటర్ వేణుమాధవ్



సమావేశంలో మాట్లాడుతున్న ఏరియా కోఆర్డినేటర్

సంబేపల్లె: రైతుల ఆర్థిక పురోగతే వెలుగు లక్ష్యమని వెలుగు ఏరియా కోఆర్డినేటర్ వేణుమాధవ్, ఏపీయం శ్రీనివాస్ తెలిపారు. సోమవారం వెలుగు కార్యాలయంలో రైతులతో సమావేశం నిర్వహించారు. పండ్ల తోటల పెంపకం, రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమంపై రైతుల్లో అవగాహన కల్పించారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేసి రివ్వాలింగ్‌ఫండ్‌ను 56 సంఘాలకు రూ.5.60 లక్షలను అందజేశారు. ఈ రుణాలను గ్రూపులోని సభ్యులు వ్యక్తిగత రుణాలుగా తీసుకుని తద్వారా వచ్చిన చెల్లింపులను చేపట్టాలన్నారు. తద్వారా రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలను వచ్చే అవకాశం ఉంటుందన్నారు. మండల వ్యాప్తంగా వెలుగు ఆధ్వర్యంలో పండ్ల తోటల పెంపకం కింద 54 మంది రైతులను గుర్తించి 147 ఎకరాల్లో పెంపకం చేపడుతున్నట్లు తెలిపారు. పండ్లతోటల పెంపకంలో అల్లనేరేడు పెంపకం చేపడుతున్నారన్నారు. పుల్లంపేట, సీకేదిన్నె మండలాల్లో గుర్తింపు పొందిన నర్సరీల్లో 43 వేల మొక్కలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయన్నారు. రైతులు మొక్కలను పెంచుకుని బిల్లులు సమర్పిస్తే వారి ఖాతాల్లో డబ్బులు జమచేయడం జరుగుతుందన్నారు. అంతర్గత రోడ్లకు ఇరువైపులా అవెన్యూ ప్లాంటేషన్ నాటేందుకు 15 కిలోమీటర్లు గుర్తించినట్లు తెలిపారు. ఒక కిలోమీటరుకు ఇద్దరు డ్వాక్రా మహిళలను ఏర్పాటు చేసి 400 మొక్కలను సంరక్షించేందుకు వీరికి తగిన రుణాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏపీజీబీ మేనేజర్ మూర్తియార్, ఈవోపీఆర్డీ నరసింహులు, ఉపాధి టీఏ రామచంద్ర, వెలుగు సీసీలు శ్రీనివాసరాజు, ఏఈవో నరసింహులు, ఈసీ ఈశ్వరమ్మ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పూలతోటపల్లెకు మౌలిక వసతులు కల్పించాలి

రాయచోటిటౌన్: మున్సిపాలిటీ పరిధిలోని పూలతోటపల్లెకు మౌలిక వసతులు కల్పించాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి విశ్వనాథ్ డిమాండ్ చేశారు. సోమవారం వారు పూలతోటపల్లెలో పర్యటించి దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేవలం ఓట్ల కోసమే దళితులను నాయకులు ఉపయోగించుకుంటున్నారే తప్ప ఏ పార్టీ అధికారంలో ఉన్నా కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యారన్నారు. పూలతోటపల్లెలో వీధి రోడ్లు, వీధి దీపాలు లేక ప్రజలు అల్లాడుతున్నారని, ఇళ్లు, ఇంటి స్థలాలు, పించన్లు చాలా మందికి అందడం లేదన్నారు. వెంటనే అధికారులు తగు చర్యలు తీసుకుని పూలతోటపల్లెకు మౌలిక వసతులు కల్పించకపోతే సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ సభ్యుడు వెంకటేష్, చిన్నవెంకట్రమణ, కోటేశ్వర్, పట్టణ నాయకులు రవి, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహమ్మద్‌రఫీ వర్ధంతి

రాయచోటిటౌన్: ప్రముఖ గాయకుడు మహమ్మద్‌రఫీ వర్ధంతి వేడుకలను సోమవారం రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని గాంధీబజారులో మహమ్మద్‌రఫీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఏడు దశాబ్దాల కాలం మహమ్మద్‌రఫీ తన పాటలతో భారతీయుల రస హృదయాల్లో నిద్రించాడన్నారు. అలాంటి మహాగాయకుడిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్షుడు సయ్యద్ అస్రఫ్‌అల్లీ, జిల్లా అధికారి ఖాదర్ బాషా, ఉపాధ్యక్షుడు షబ్బీర్, డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పండ్లతోటల పెంపకంపై అవగాహన సదస్సు

పోరుమామిళ్ల : స్థానిక స్త్రీశక్తిభవనంలో మండలంలో పండ్లతోటల పెంపకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రామక్రిష్ణయ్య, ఏపీఓ శివశంకర్‌రెడ్డి, హార్టికల్చర్ అధికారులు, పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ మండలంలో 200 ఎకరాల్లో ఉపాధి, వెలుగు ఆధ్వర్యంలో పండ్లతోటలు నిర్వహిస్తున్నారన్నా రు. ప్రభుత్వం ఇచ్చిన సదుపాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఆ క్వార్టర్స్ పనికిరావా ?

- ఇప్పటికీ కాపురం ఉంటున్న పోలీసులు
- విద్యుత్తును తొలగించిన విద్యుత్తుశాఖ అధికారులు

కలసపాడు : మండల కేంద్రమైన కలసపాడులో 1997వ సంవత్సరంలో దివంగత మంత్రి బిజివేముల వీరారెడ్డి 10 పోలీస్ క్వార్టర్స్‌ను, స్టేషన్ అధికారి కోసం ఒక క్వార్టర్‌ను కూడా నిర్మించారు. అయితే స్టేషన్ అధికారి గతంలో పనిచేసిన జయరాములు మాత్రమే క్వార్టర్స్‌లో నివాసం ఉన్నారు. ఆ తరువాత వచ్చిన స్టేషన్ అధికారులు ఎవరూ వాస్తు బాగాలేదంటూ.. అందులో నివాసం లేరు. స్టేషన్‌లో 18మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. 10మంది పోలీసులకు పోలీసు క్వార్టర్స్‌ను కేటాయించారు. వాటిలో 7కుటుంబాలు ఇప్పటికీ కాపురం ఉంటున్నాయి. ఇటీవల క్వార్టర్స్ బాగాలేవంటూ ఉన్నతస్థాయి అధికారులకు ఫిర్యాదు చేయడంతో వారు వచ్చి పరిశీలించి పనికిరావంటూ నివేదికలు ఇచ్చారు. ఈ విషయం విద్యుత్తుశాఖ అధికారులకు తెలపడంతో 10 పోలీసు క్వార్టర్లతో పాటు స్టేషన్ అధికారి క్వార్టర్‌కు విద్యుత్తు మీటర్లను తొలగించారు. అయినా క్వార్టర్స్‌లో పోలీసు కుటుంబాల వారు నివాసం ఉంటున్నారు.

కొద్దిపాటి ఖర్చుతో క్వార్టర్స్ ఇంకో 15సంవత్సరాలు ఉండేవి

కేవలం రూ.5లక్షల ఖర్చుతో ఇంకో 15సంవత్సరాలు క్వార్టర్స్‌లో నివసించేందుకు అనువుగా ఉండేవని పేరుచెప్పడం ఇష్టపడని ఇద్దరు పోలీసు కుటుంబాల వారు తెలిపారు. కేవలం కొందరు పోలీసులు స్వార్థంగా వ్యవహరించే హెచ్‌ఆర్‌ఏ అధికంగా వస్తుందనే ఉద్దేశ్యంతో క్వార్టర్స్‌ను మార్చారన్నారు. క్వార్టర్స్‌ను పరిశీలించేందుకు వచ్చే బృందం రాక ముందే నివాసంలోలేని మూడు క్వార్టర్స్‌ను ధ్వంసం చేశారన్నారు. అధికారుల బృందం కూడా ఆ మూడు క్వార్టర్స్‌నే పరిశీలించి ఖండం కింద రాశారన్నారు. నివాసం ఉంటున్న గృహాలను పరిశీలిస్తే సరిపోయేది.



పోలీసుక్వార్టర్స్‌లో ప్రస్తుతం నివాసం ఉంటున్న దృశ్యం

దివంగత మాజీ మంత్రి బిజివేముల వీరారెడ్డి ఎంతో ఉన్నతాశయంతో పోలీసు కుటుంబాలు స్థానికంగా నివాసం ఉండాలనే ఉద్దేశ్యంతో క్వార్టర్స్ నిర్మిస్తే, కొందరి అధికారుల అనాలోచిత చర్యవల్ల 20 సంవత్సరాలకే ఖండం కింద మార్చివేశారు. స్వల్పరిపేర్లతో సరిపోయేదానికి ఇప్పుడు కోట్లు ఖర్చుపెట్టాల్సిన పరిస్థితి. అధికారులు మళ్లీ పరిశీలించి క్వార్టర్స్ పరిస్థితిని చూసి తెలుసుకోవాలని, ప్రభుత్వ నిధులను దుర్వినియోగం కాకుండా చూడాలని కొందరు పోలీసులు చెబుతున్నారు.

ఉత్తుత్తి పాలక వర్గ సమావేశాలు ఎందుకు?

బద్వేలు టౌన్ : పట్టణ అభివృద్ధి కోసం ఏమీ సాధించలేనప్పుడు ఉత్తుత్తి పాలక వర్గ సమావేశాలు జరపడం దేనికని, పట్టణ అభివృద్ధికి నిధులు సాధించలేని పాలక వర్గం తమ పదవులకు, పార్టీకి రాజీనామాలు చేయాలని సీపీఐ పట్టణకార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం పట్టణంలోని స్థానిక జేవీభవన్‌లో సీపీఐ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు తమ పార్టీని గెలిపిస్తే పట్టణ సుందరీకరణ కోసం కృషి చేస్తామంటూ ఎన్నికల ముందు నమోదు లోకి, నేడు అధికారం చేపట్టి మూడేండ్లు దాటినా ఇంత వరకు పాలక వర్గం బద్వేలు పట్టణ ప్రజలకు ఏమీ ఒరగబెట్టలేదని ఆయన ఎద్దేవా చేశారు. పట్టణ అభివృద్ధికోసమేనంటూ దీక్షలు చేపట్టిన టీడీపీ కౌన్సిలర్లు రోడ్ కాంట్రాక్టర్ల వద్ద కమీషన్లు సాధించారేమో తప్ప, పట్టణ అభివృద్ధికి ఏమీ సాధించలేకపోయారని విమర్శించారు. పాలక వర్గ సమావేశాల్లో కోతులను, పందులు, కుక్కలను లేకుండా చూస్తామని చెబుతున్నారే తప్ప, వాటిని తరలించిన దాఖలాలు లేవన్నారు. ఇప్పటికైనా పట్టణ అభివృద్ధి కోసం నిధులు సాధించలేని పాలకవర్గం తమ పదవులకు రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు జకరయ్య, చంద్రమోహన్‌రాజు, శ్రీనివాసులు, బాబు, రంతుల్లా, సంజీవ్, కల్యాణ్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చంద్రశేఖర్

జీవో-151 ప్రకారం మున్సిపల్ కార్మికులకు వేతనాలు ఇవ్వాలి

బద్వేలు : జీవో నెంబర్ 151 ప్రకారం సెమిస్కిల్డ్ వారికి వేతనాలు ఇవ్వాలని, సోమవారం మున్సిపల్ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పార్థసారథికి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రబాబు కార్మికులతో కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను మూడు కేటగిరిలుగా విభజించి, పీఆర్‌సీ ప్రకారం వేతనాలను పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో 151ని విడుదల చేసిందన్నారు. ఈజీవోను వర్తింపచేయాలని చైర్మన్‌ను కోరామన్నారు. ఇందుకు స్పందించిన మున్సిపల్ చైర్మన్ ఆర్థికపరమైన ఇబ్బందులు ఎన్ని ఉన్నా, జీవో 151 ప్రకారం కార్మికులకు వేతనాలు ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ నాయకులు హరి, శివకుమార్, శ్రీనివాసులు, దేవమ్మ, పెంచలయ్య, వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ చైర్మన్‌కు వినతి పత్రం అందజేస్తున్న మున్సిపల్ కార్మికులు

ఉద్యోగం వచ్చేంత వరకు నిరుద్యోగ భృతి ఇవ్వాలి

బద్వేలు టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగం వచ్చేంత వరకు వారికి నిరుద్యోగభృతి రూ.2వేలు ఇవ్వాలని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు చిన్ని అన్నారు. సోమవారం స్థానిక రాచపూటి నాగభూషణం డిగ్రీకళాశాలలో కరపత్రాలను విద్యార్థులతో కలసి ఆయన విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్ రావాలంటే బాబురావాలన్నారు. బాబువచ్చి మూడు సంవత్సరాలు అవుతున్నా ఇంత వరకు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు రాలేదన్నారు. ఎన్నికల ముందు నిరుద్యోగ భృతి, ఇంటికో ఉద్యోగం ఇస్తామని మోసపూరిత మాటలతో అధికారంలోకి వచ్చి.. నేడు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కానీ, నిరుద్యోగ భృతి ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. ఈసమస్యలపై ఈ నెల 7వ తేదీ కలెక్టరేట్ వద్ద నిర్వహించే కార్యక్రమంలో యువతీ యువకులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

'అభివృద్ధికి సహకరించని ఈవో మాకొద్దు'

పోరుమామిళ్ల : మద్దిమాను గుర్రప్ప స్వామి ఆలయ అభివృద్ధికి సహకరించని ఈవో మాకొద్దని ఆలయ చైర్మన్ ఒబ్బినేని రమణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ దేవాలయం అభివృద్ధికి సంబంధించిన విషయాలను చర్చించాలన్నా సహకరించడం లేదన్నారు. సోమవారం సమావేశాన్ని తాము బహిష్కరించామన్నారు. దేవాలయ అభివృద్ధికి పాటుపడే వ్యక్తిని నియమించాలని దేవాదాయశాఖ అధికారులకు విన్నవించామన్నారు.

పసల్‌బీమా యోజన కోసం ఎగబడిన రైతులు

పోరుమామిళ్ల : ప్రధానమంత్రి పసల్ బీమా యోజన పథకం కింద పంటలకు బీమా చేసుకునేందుకు సోమవారం చివరి రోజు కావడంతో మీసేవా కేంద్రాల వద్ద, బ్యాంకుల వద్ద రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మిజిల్స్, రూబెల్లా టీకాపై బద్వేలులో ర్యాలీ

బద్వేలు : చిన్నారులను వేధిస్తున్న మిజిల్స్, రూబెల్లా లాంటి ప్రాణాంతక వ్యాధుల పట్ల గ్రామీణ, పట్టణ ప్రాంత్లో ప్రజలకు అవగాహన లేదని, ఎంఆర్ టీకాతో రెండు వ్యాధులను నివారించవచ్చని ప్రాథమిక వైద్యాధికారి చంద్రహాస్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని స్థానిక బాలుర ఉన్నత పాఠశాల నుంచి విద్యార్థులు, అంగన్వాడీ, ఆరోగ్య కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని తహసీల్దార్ మాధవక్రిష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ పార్థసారథిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 9నెలల నుంచి, 15 ఏళ్ల లోపు పిల్లలందరూ ఈ టీకాలను వేయించుకోవాలన్నారు. ప్రాథమిక ఆరో గ్య కేంద్రాల్లో, అంగన్వాడీ సెంటర్లలో, పాఠశాలల్లో నేటి నుంచి ఎంఆర్ టీకాలు వేస్తున్నామని, దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా బాలుర ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు పుల్లయ్య, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, శంభుప్రసాద్, వెంగయ్య, అంగన్వాడీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఎంఆర్ టీకాపై అవగాహన సదస్సులో మాట్లాడుతున్న తహసీల్దార్ నరసింహులు



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యాధికారులు

తట్టును తరిమికొడదాం

గోపవరం : ప్రాణాంతక వ్యాధిగా పరిగణిస్తున్న మిజిల్స్, రూబెల్లా వ్యాధులను తరిమికొట్టేందుకు సమైక్యంగా కృషి చేయాలని తహసీల్దార్ నరసింహులు, ఎంపీడీఓ ప్రభాకర్‌రెడ్డిలు పేర్కొన్నారు. ఎంఆర్‌టీకాల కార్యక్రమంపై సోమవారం ఎంపీడీఓ కార్యాలయ సభాభవనంలో అధికారులు, ప్రజాప్రతినిధులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మీజిల్స్, రూబెల్లా వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి ప్రజలను రక్షించేందుకు కొత్త వ్యాక్సిన్‌ను ఆగస్టు 1నుంచి చిన్నారులకు వేసేందుకు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు. హెల్త్‌సూపర్‌వైజర్ ఉదయభాస్కర్ మాట్లాడుతూ మండలంలో 9నెలల నుంచి 15సంవత్సరాలలోపు పిల్లలు 17305 మంది ఉన్నట్లు గుర్తించామన్నారు. వీరందరికీ ఎంఆర్‌టీకాను వేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ రవికుమార్, ఏపీఓ నరసింహులు, ఓపీఆర్డీ జాన్‌కెనడి, పంచాయితీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, రవీంద్రనాయుడు, కోఆప్షన్ మెంబర్ మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్‌టీకా వేయించుకోవాలంటూ ర్యాలీ

పోరుమామిళ్ల : 9నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలందరూ ప్రాణాంతక వ్యాధి సోకకుండా ముందుజాగ్రత్త చర్యగా ఎంఆర్ టీకా వేయించుకోవాలని టేకూరుపేట ఇన్‌చార్జి వైద్యాధికారి శివక్రిష్ణ, విద్యాధికారి సాదు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సోమవారం పోరుమామిళ్లలో ఎంఆర్‌టీకాపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కలసపాడులో ర్యాలీ

కలసపాడు : తట్టు, రూబెల్లా టీకాపై కలసపాడులో అంగన్వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అనంతరం మూడు రోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పడ్డారు. ఈసందర్భంగా 9నుంచి 15సంవత్సరాలలోపు ఉన్న ప్రతి ఒక్కరికీ రూబెల్లా టీకాను తప్పనిసరిగా వేయించాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, ఆరోగ్యమిత్రలు పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలల బంద్ విజయవంతం



నిర్మానుష్యంగా ఉన్న ప్రైవేటు పాఠశాల

ప్రొద్దుటూరు టౌన్: ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు సోమవారం నిర్వహించిన పాఠశాలల బంద్ విజయవంతమైంది. ప్రైవేటు పాఠశాలలకు కరెంటు ఛార్జీలు తగ్గించాలని, పీఎఫ్, ఈఎస్ఐ నుండి మినహాయించాలని, పాఠశాలలో జరిగే మానవ తప్పిదాలకు కరస్పాండెంట్లను బాధ్యులను చేయడం తగదని, విద్యార్థి, కుల సంఘాల దాడుల నుండి రక్షణ కల్పించాలని కోరుతూ బంద్ నిర్వహించారు. కృష్మా, అపుష్మా ప్రైవేటు పాఠశాలల జేఏసీ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ప్రొద్దుటూరు మండలంలో 130 ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. 40 వేల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. పాఠశాలల కరస్పాండెంట్‌లే బంద్‌కు పిలుపునివ్వడంతో ప్రైవేటు పాఠశాలలు నిర్మానుషంగా మా రాయి. ప్రైవేటు పాఠశాలల బంద్‌తో ప్రభుత్వ పాఠశాలలోనూ విద్యార్థుల హాజరుశాతం తగ్గింది. కడపలో ర్యాలీ నిర్వహించి కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించినట్లు ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ పట్టణాధ్యక్షుడు వై.రమణారెడ్డి తెలిపారు. పాఠశాలల్లో జరిగే పొరపాట్లపై చర్యలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉందని, కరస్పాండెంట్లను బాధ్యులను చేసి పాఠశాలలను సీజ్ చేయాలనడం తగదన్నారు.

బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు

మైలవరం: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ బదిలీ అయిన పలువురు ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులు పరమేశ్వరయ్య ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా వీడ్కోలు పలికారు. బదిలీ అయిన ఉపాధ్యాయులు చంద్రశేఖర్‌రావు, శివప్రసాద్ రెడ్డి, విజయకుమారి, పద్మావతి, లక్ష్మినారాయణ, శివారెడ్డి, రంగనాయకమ్మ, విజయమోహన్‌రెడ్డి, దానం, చంద్రశేఖర్, పీడీ నాగప్రసా



ద్‌లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రసాభాసగా కౌన్సిల్ సమావేశం



వాగ్వాదానికి దిగిన టీడీపీ కౌన్సిలర్లు

- 117వ అంశంపై రభస
- వాయిదా వేయాలని వైసీపీ, టీడీపీ కౌన్సిలర్ల పట్టు
- న్యాయ సలహాకు పంపి ఆమోదిస్తామన్న చైర్మన్
- చైర్మన్ ఏకపక్ష నిర్ణయంపై టీడీపీ కౌన్సిలర్ల వాగ్వాదం

ప్రొద్దుటూరు అర్బన్: ప్రొద్దుటూరు మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం రసాబాసగా మారింది. అజెండాలోని 117వ అంశం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సోమవారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి అధ్యక్షతన సాదారణ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అజెండాలోని 117వ అంశం దేవరశెట్టి ఆదిలక్షుమ్మ వెంకటపతిశ్రేష్టి (డీఏడబ్ల్యూ) మహిళా కళాశాలకు చెందిన భూమి 8.37 ఎకరాలు ఆ కళాశాల మేనేజ్‌మెంట్ కొందరికి విక్రయించింది. ఆ భూమిని నివాస ప్రాంతంగా మార్పు చేయడానికి మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారులకు దరఖాస్తు చేసుకున్నారు. ఆ అంశం ఆమోదం కోసం అజెండాలో 11వ అంశంగా చేర్చి కౌన్సిల్ ముందుపెట్టారు. అయితే మే 31న జరిగిన సమావేశంలో ఇదే అంశంపై కౌన్సిల్ సభ్యులు వ్యతిరేకించడంతో ఆ అంశం వాయిదా వేశారు. తిరిగి మళ్లీ అజెండాలో చేర్చారు. ఈ అంశంపై టీడీపీ కౌన్సిలర్లు ముక్తియార్, సీతారామిరెడ్డి, బాబయ్య, రామాంజనేయరెడ్డి, రాందాసు, రఫిక్ వ్యతిరేకించారు. కళాశాల స్థలం వివాదంలో ఉందని కోర్టులో కేసులు నడుస్తున్నాయని ప్రస్తుతానికి భూ మార్పిడికి ఆమోదం తెలుపకుండా వాయిదా ఆవేయాలని కోరారు. మరో టీడీపీ కౌన్సిలర్ కాకుమాని ఆనంద్ ఆ స్థలం వివాదం కోర్టులో ముగిసిందని డీఏడబ్ల్యూ కళాశాల యా జమాన్యంకు తీర్పు వచ్చిందని, వాళ్ల స్థలం వాళ్లు మార్పు చేసుకోవడానికి కౌన్సిల్ ఆంక్షలేంటని ప్రశ్నించారు. ఎం దరు సత్రాలు అమ్ముకుంటే, మున్సిపాలిటీ స్థలాలు ఆక్రమిస్తే పట్టించుకోని వారు ఆర్యవైశ్యులు నోరులేనివారని ఆంక్షలు పెడతారా అని ప్రశ్నించారు. దీంతో టీడీపీ కౌన్సిలర్లు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ భూ మార్పిడి వ్యవహారంలో బారీగా ముడుపులు ముట్టినట్లు ఆరోపణలున్నాయని, ఆమోదించవద్దని లీగల్ నోటీసులు వచ్చాయని, అందువల్ల వాయిదా వేయాలని కోరుకున్నామన్నారు. వైసీపీ ఫ్లోర్ లీడర్ మురళీధర్‌రెడ్డి మాట్లాడుతూ కొర్రపాడు రోడ్డులోని మల్టీప్లెక్స్ కాంప్లెక్స్ స్థలం మార్పిడిలో కూడా మున్సిపల్ అధికారులు పాలకమండలికి ముడుపులు ముట్టాయని, ఆ కాంప్లెక్స్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్నారన్నారు. ఉమెన్స కాలేజీని మహిలల విద్యాభివృద్ధికోసం పెద్దలు దేవరశెట్టి ఆదిలక్షుమ్మ, వెంకటపతి శ్రేష్టిలు ఏర్పాటు చేస్తే ఆ ట్రస్టు మేనేజ్‌మెంట్ వారి ఆశయాలకు తిలోదకాలిచ్చి విద్యార్థుల భవిష్యత్తును తాకట్టు పెట్టి కళాశాలకు చెందిన 11 ఎకరాల స్థలం విక్రయించారన్నారు. ఆ విక్రయించిన సొమ్ము కూడా కళాశాల ట్రస్టులో జమ కాలేదన్నారు. దీనిపై కోర్టులో కేసులు నడుస్తుండగా ఆ భూమిని మార్పు చేయడానికి కౌన్సిల్ ఆమోదం తెలపడం సరికాదన్నారు. ఆ అంశాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆ మేరకు వైసీపీ కౌన్సిలర్లు డీసెంట్ నోట్ చైర్మన్‌కు ఇచ్చారు. 117వ అంశం కోర్టులో వివాదాలు లేవని క్లియరెన్స్ ఉందని ఒకవే ళ వారి డాక్యుమెంట్ రద్దయితే ఇవి కూడా రద్దు అవుతాయని కౌన్సిల్ పదే పదే వాయిదా వేయడం సరికాదన్నారు. చైర్మన్ రఘురామిరెడ్డి అన్నారు న్యాయ సలహా తీసుకుని ఆమోదం తెలుపుతామన్నారు. దీంతో టీడీపీ కౌన్సిలర్లు మెజార్టీ వాయిదా వేయమని కోరగా చైర్మన్ రఘు ఏకపక్ష నిర్ణయం తీసుకోవడంపై తీవ్రంగా విమర్శించారు. దీంతో చైర్మన్ రఘుకు టీడీపీ కౌన్సిలర్లు బాబయ్య, రామాంజనేయరెడ్డిలకు మధ్య వాగ్వాదం జరిగింది. చైర్మన్‌ను ప్రశ్నిస్తావా, ఇష్టం లే కుంటే డీసెంట్ నోట్ ఇవ్వు అంతేకానీ సభాధ్యక్షుడిని అగౌరవపరుస్తావా అని ఆగ్రహించారు. దీంతో టీడీపీ కౌన్సిలర్ల మధ్య విభేదాలు మరోసారి బట్టబయలయ్యాయి.

మున్సిపల్ చైర్మన్ రఘుకు జన్మదిన శుభాకాంక్షలు



చైర్మన్ ఆసం రఘురామిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న కమిషనర్ శేషన్న

ప్రొద్దుటూరు అర్బన్ : మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి జన్మదినం సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శేషన్న, మున్సిపల్ అధికారులు, సిబ్బందికి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శేషన్నతోపాటు అసిస్టెంట్ కమిషనర్ రత్నరాజు, మేనేజర్ మునికృష్ణారెడ్డి, టీడీపీ శివ గురుమూర్తి, శానిటరీ సూపర్‌వైజర్ రాంప్రసాద్, ఇన్‌స్పెక్టర్లు నూర్‌బాష, శంకర్, నర్రారెడ్డి, డిఇలు రాజేష్, షాకీర్‌లు చైర్మన్ రఘురామిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే టీడీపీ, వైసీపీ కౌన్సిలర్లు చైర్మన్ రఘురామిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చైర్మన్ స్వగృహంలో సాయంత్రం రఘురామిరెడ్డి అనుచరులు చలపతి, వంశీ తదితరులు కేక్ కట్ చేశారు. పట్టణ ప్రజలకు మెరుగైన సేవలందించాలని ఈ సందర్భంగా కోరారు.

ఐదురుగు జూదరుల అరెస్టు

కొండాపురం: మండలంలోని గండ్లూరు పునరావాస కేంద్రంలో జూదమాడుతున్న ఐదుగురిని పోలీసులు అరెస్టు చేశారు. కంపచెట్లలో జూదమాడుతున్న వారి నుంచి రూ. 5750 స్వాధీనం పరుచుకున్నట్లు కొండాపురం సీఐ చిన్నపెద్దయ్య, ఎస్ఐ శివప్రసాద్‌రెడ్డిలు తెలిపారు. వీరిని కోర్టుకు హాజరు పర్చనున్నట్లు వారు తెలిపారు.

వినికిడి యంత్రాల పంపిణీ

ఎర్రగుంట్ల: ఎర్రగుంట్ల, చుట్టుపక్కల గ్రామాల్లోని చెవిటివారికి ఎర్రగుంట్ల ఐసీయల్ యాజమాన్యం సోమవారం సాయంత్రం ఉమామహేశ్వరాలయం వద్ద వినికిడి యంత్రాలను పంపిణీచేశారు. ప్లాంటు వీపీ ఎంఆర్ సింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో 125మందికి ఈ యంత్రాలను పంపిణీచేశారు. ప్రతిసంవత్సరం లాగానే ఈసంవత్సరం కూడా పంపిణీచేసినట్లు తెలిపారు. ఏజీఎం హెచ్‌ఆర్ మున్వర్, అధికారులు ప్రసాదు, సుధాకర్‌రెడ్డి, డాక్టర్ శంకర్‌నాయక్, శ్రీధర్, రవి, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

'పనులు చేయమని నిలదీస్తే కేసులు పెడతారా'



బైఠాయించిన దృశ్యం

ప్రొద్దుటూరు అర్బన్: పనులు చేయమని మున్సిపల్ అధికారులను నిలదీస్తే కౌన్సిలర్లపై కేసులు పెట్టి జైలుకు పంపిస్తారా అని టీడీపీ కౌన్సిలర్లు జబివుల్లా, తలారి పుల్లయ్య, మార్కాపురం బాబు, సీతారామిరెడ్డ, రఫి, జయశంకర్, రామమునిరెడ్డి, ఘంటశాల సావిత్రమ్మ, గాండ్ల శకుంతల, తిరుపతమ్మ, వెంకటమ్మ, అనసూయ, వెంకట లక్షుమ్మలు చైర్మన్ పొడియం ముందు బైఠాయించారు. సోమవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో గాండ్ల శకుంతలపై పెట్టిన అక్రమ కేసును మున్సిపల్ అధికారులు వెనక్కు తీసుకుని సభ్యులకు సమాధానం చెప్పాలని టీడీపీ కౌన్సిలర్లు సభలో ఆందోళన చేపట్టారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల పక్షాన అభివృద్ధి పనులు చేయమని అధికారులను ప్రశ్నించడం నేరమా అన్నారు. నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కూడా ప్రశ్నించకూడదా అని ఆగ్రహించారు. కేసులు పెట్టే సంస్కృతి దుర్మార్గమన్నారు. ఇంకా ఏ కౌన్సిలరు అధికారులను ప్రశ్నించకూడని, కేసుల అస్త్రం ప్రయోగించారా అని నిలదీశారు. దీంతో చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి స్పందిస్తూ ఈ కేసును ఉపసంహరించుకునేందుకు అధికారులతో చర్చిస్తామన్నారు. కమిషనర్ శేషన్న స్పందిస్తూ ఎవరి హద్దుల్లో వారు ఉండి ప్రవర్తిస్తే సమస్యలు రావని ప్రజాస్వామ్యం ప్రకారం అధికారులు నడుచుకుంటారని చైర్మన్ ఆదేశాలను అనుగుణంగా అధికారులు నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. దీంతో టీడీపీ కౌన్సిలర్లు ఆందోళన విరమించారు.

నేటి నుంచి నగరంలో పోలీసు 30 యాక్టు అమలు

కడప, క్రైం : నగరంలో ఈ నెల 1వ తేది నుంచి 31వ తేది వరకు పోలీసు యాక్టు అమలులో ఉంటుందని కడప డీఎస్పీ ఈజీ అశోక్‌కుమార్ పేర్కొన్నారు. ధర్నాలు, ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు, ఆందోళనలు, మానవహారాలు, తదితర కార్యక్రమాలు నిర్వహించేవారు 46 గంటల ముందుగానే పోలీసులు అనుమతి తీసుకోకుండా చేపడితే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ విషయంపై అందరూ పోలీసులకు సహకారం అందించాలని కోరారు.

చంద్రన్న సంచార చికిత్స పథక ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

కడప, మారుతీనగర్ : 2/94 యాక్ట్‌ను సవరించి చంద్రన్న సంచార చికిత్స పథకంలో విధులు నిర్వాహిస్తున్న వారిని రెగ్యులర్ చేయాలని సీఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కామనూరు శ్రీనివాసులరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 151 ప్రకారం 104లోని అన్ని కేడర్లకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ 104 కాంట్రాక్టు ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్, ఎదుట చేపట్టిన దీక్షలు సోమవారం నాటికి రెండో రోజుకు చేరుకున్నాయి. దీక్షలో చంద్రన్న సంచార చికిత్స సిబ్బంది శివరామయ్య, నాగార్జున, లక్ష్మీనారాయణ, శ్రీరాములు, రామక్రిష్ణ, రాజశేఖర్, శ్రీనివాస్, రమణ, రాజేష్, ఆనంద్, సాయి, బాలరాజు, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

సింహపురికాలనీ సమస్యలు తీర్చండి

మురుగు అడ్డా రోగాల పుట్ట ● పట్టించుకోని పాలకులు, ఇక్కట్లలో స్థానికులు

కడప, రవీంద్రనగర్ : కడప నగరం నడిబొడ్డునగల సింహపురి కాలనీ మురుగు అడ్డా రోగాలకు పుట్టగా తయారు అయింది. పట్టించుకునే నాథుడు లేడు, కంపు తట్టుకోలేక విపరీతమైన బాధలు పడుతున్నారు. ఇది అంతా ఎక్కడో కాదు కొత్త బస్టాండు సమీపంలో పెద్ద పెద్ద భవనాలు కనిపిస్తాయి. కానీ ఇక్కడ చూస్తే అండర్ గ్రౌండు డ్రైనేజీ నుంచి బయటకు నీరు వచ్చి నివాసాల ముందు నిలబడుతున్నాయి. ఇళ్ల ముందర నిలబడటంతో మురుగు అంతా పేరుకపోయి భరించలేని కంపు వస్తోంది. కొందరు ఇళ్ళల్లోని పైపులు ఈ అండర్ గ్రౌండ్ డ్రైనేజీలోకి కనెక్షన్ ఇచ్చిఉన్నారు. దాని వలన నిండి బయటకు పొర్లుతున్నాయి. ఈ నీరంతా నివాసాల దగ్గర ఆగి విపరీతమైన వాసనతో భరించలేక ఉన్నారు. కొన్ని చోట్ల ఖాళీ స్థలంలో చెత్త అంతా నింపుతున్నారు. దానిని తరించడానికి చెత్త వాహనాలు రావడం లేదు. చెత్త అంతా నిండి డ్రైనేజీ నుంచి వచ్చే నీరు రోడ్లపైన నిలబడడం వలన స్థానికులు తీవ్రమైన రోగాల బారిన పడుతున్నారు. ఈ చెత్త వాసన అండర్‌గ్రౌండ్ నుంచి వచ్చే కంపు భరించలేక స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తక్షణమే అధికారులు, పాలకులు, పారిశుద్ధ, సమస్యలను పరిష్కరించాలని కోరుకుంటున్నారు.


ఇళ్ళ మధ్య వేసిన చెత్త


ఇళ్ల మధ్య ఇలా...

11వ రోజుకు చేరిన ఎంఆర్‌పీఎస్ దీక్షలు

కడప, మారుతీనగర్ : ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్ సమావేశాలలో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్‌పీఎస్ (మందక్రిష్ణవర్గం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట చేపట్టిన రిలే దీక్షలు సోమవారం నాటికి 11వ రోజుకు చేరుకున్నాయి.

దీక్షలో ఎంఆర్‌పీఎస్ నాయకులు రాజు, మాతయ్య, బాలు, గోవర్ధన్, పి.నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఆర్నాల్డ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి


కేక్ కట్ చేస్తున్న విద్యార్థులు

కడప, స్పోర్ట్స్ : ఆర్నాల్డ్‌స్వాస్ నెగ్గర్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని రెయిన్‌బో జిమ్ కోచ్ శ్రీనివాసులు, బ్లడ్2లివ్ పట్టుపోగుల పవన్‌కుమార్ సూచించారు. సోమవారం నగరంలోని రెయిన్‌బో జిమ్‌లో ఆయన 70వ జన్మదినపుట్టిన రోజు వేడుకలు జిమ్ స్టూడెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించి కేక్ కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 4 సార్లు మిస్టర్ యూనివర్స్ టైటిల్, ఏడు సార్లు మిస్టర్ ఒలంపిక్ టైటిల్ సాధించాడని గుర్తు చేశారు. ఇటువంటి వ్యక్తిని ఆదర్శంగా తీసుకుని బాడీ బిల్డింగ్‌లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో మయాన్, శివ, ఖాజా, సుబ్బు, శ్రీను, శ్రీనాధ్, అనీస్ పాల్గొన్నారు.

రాష్ట్రంలోని వక్ఫ్‌బోర్డు భూములను కాపాడాలి

టీడీపీ సీనియర్ నాయకుడు సుభాన్‌బాష

కడప, అర్బన్ : రాష్ట్రంలోని వక్ఫ్‌బోర్డు ఆస్తులు కాపాడాలని అలాగే కబ్జాకు గురైన భూములు స్వాధీనం చేసుకోవాలని ఏపీ వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ జలీల్‌ఖాన్ ను జిల్లా టీడీపీ సీనియర్ నాయకుడు సుభాన్ బాష కోరారు. విజయవాడలో సోమవారం రాష్ట్ర వక్ఫ్‌బోర్డు కార్యాలయం జలీల్‌ఖాన్ ఛాంబర్‌లో కలిసి వినతి పత్రాన్ని సుభాన్‌బాష అందించారు. అనంతరం జలీల్‌ఖాన్‌ను శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు.


జలీల్‌ఖాన్‌ను సన్మానిస్తున్న సుభాన్‌బాష

తట్టు, రూబెల్లాను తరిమి కొట్టాలి


ర్యాలీలో పాల్గొన్న అధికారులు

కడప, స్పోర్ట్స్ : 9 నెలల నుంచి 15 సంవత్సరాల పిల్లలందరికీ తట్టు-రూబెల్లా టీకాను వేయించి ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించాలని 30 ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ అంబరీష్‌గులియా పిలుపునిచ్చారు. సోమవారం కడప నగరంలోని గాంధీనగర్ పాఠశాల నుంచి కోటిరెడ్డి సర్కిల్ వరకు ర్యాలీని నిర్వహించి ఆగస్టు 1 నుంచి 9వ తేది వరకు టీకాలు వేయించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారులు, డాక్టర్, ఆర్.నీలయ్య, ఇమామ్‌ఖాసీమ్, ఎన్‌సీసీ సిబ్బంది, క్యాడెట్స్ తదితరులు పాల్గొన్నారు.

స్వరాల మాంత్రికుడు మహమ్మద్‌రఫీ

టీడీపీ రాష్ట్ర మైనార్టీ నాయకుడు అమీర్‌బాబు

కడప, అర్బన్ : భారత సినీ గాయకులలో మేటి గాయకుడు స్వరాల మాంత్రికుడు మధురగాయకుడు మహమ్మద్‌రఫీ అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ నాయకుడు అమీర్‌బాబు అన్నారు. స్థానిక రహమతియా ఫంక్షన్ హాలులో సోమవారం మహాగాయకుడు, మహమ్మద్‌రఫీ, 37వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాయల్‌రషీద్ సంస్థ అధ్యక్షుడు కరీముల్లా, కార్యదర్శి నిజామ్, రఫీ, అభిమానులు అఫ్జల్‌ఖాన్, సలీమ్, బాబ్జీ, జీలాని, అహ్మద్, కరీంబాబా తదితరులు పాల్గొన్నారు.


రఫీ చిత్రపటానికి ఘన నివాళులర్పిస్తున్న అమీర్‌బాబు తదితరులు

సమస్యలను సంఘం దృష్టికి తీసుకురావాలి

కడప, అర్బన్ : రిటైర్డ్ పోలీసు అధికారుల సంఘం సభ్యులు సమస్యలుంటే సంఘం దృష్టికి తీసుకురావాలనిఆ సంఘం అధ్యక్షుడు ఎంవీ ప్రసాద్ అన్నారు. రిటైర్డ్ పోలీసు అధికారులు సంఘం కార్యాలయంలో సోమవారం సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశానికి అధ్యక్షత వహించి ఆయన మాట్లాడుతూ సభ్యులు కాని రిటైర్డ్ పోలీసు అధికారులు సభ్యత్వం తీసుకోవాలన్నారు. సమావేశంలో సంఘం ఉపాధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, కార్యవర్గ సభ్యుడు టీవీ సుబ్రహ్మణ్యం, ఉపకార్యదర్శి అమానుల్లా, ట్రెజరర్ ప్రసాద్, బలరాం, ఖాదర్‌వల్లి, నాగసుబ్బన్న, క్రిష్ణంరాజు, శ్రీనివాసులనాయుడు, సుందరం తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల బంద్ ప్రశాంతం

రాయచోటిరూరల్: అనాధిగా ఎదుర్కొంటున్న పలు సమస్యలపైన సోమవారం ప్రైవేటు పాఠశాలల అసోషియేషన్ పిలుపు మేరకు జరిగిన ప్రైవేటు పాఠశాలల బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా క్రుష్మా జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, కార్యవర్గ సభ్యుడు చోళరాజు రవీంద్రరాజుతో పాటు పలు ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు బంద్‌కు పిలుపునిచ్చారు. పట్టణంలోని అన్ని ప్రైవేటు పాఠశాలలు మూతపడ్డాయి. అనంతరం పలువురు ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు ప్రత్యేక వాహనంలో జిల్లా కేంద్రానికి వెళ్లి అక్కడ జరిగిన ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రైతు పక్షపాతి చంద్రబాబు

రామాపురం: రైతు సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న సీఎం చంద్రబాబు రైతు పక్షపాతిగా ముందుకు పోతున్నాడని టీడీపీ మండల అధ్యక్షుడు శేఖర్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాయలసీమలోని నాలుగు జిల్లాల్లో తీవ్రమైన కరువుతో నష్టపోయిన రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఉండాలని పంట నష్టపరిహారం అందజేశారన్నారు. పంటలు ఎండిపోకుండా కాపాడడం కోసం రెయిన్‌గన్లతో పంటకు నీరు అందించిన అపర భగీరధుడు అన్నారు. రైతుల కోసం ప్రసుత్త ఖరీఫ్‌కు సకాలంలో విత్తనాలు, ఎరువులను ప్రభుత్వం అందజేసినట్లు తెలిపారు. త్వరలో పంటల బీమా రైతుల ఖాతాలో జమ అవుతుందన్నారు. కార్యక్రమంలో మండల ప్రచార కార్యదర్శి రంగారెడ్డి, మండల మైనార్టీ నాయకుడు మహబూబ్‌బాషా, బీసీ సెల్ నాయకుడు నాగన్న తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టీడీపీ మండల అధ్యక్షుడు వై. శేఖర్, తదితరులు

పత్రాలు సరే.. పరిహారం ఏదీ...

● అధికారుల తీరుపై రైతుల ఆగ్రహం

చిన్నమండెం: ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరైనట్లు భరోసా పత్రాలు ఇచ్చారు. ఇప్పుడేమో పరిహారం రాలేదంటున్నారు. మాకు రావాల్సిన పరిహారం ఎక్కడికి వెళ్ళింది. విచారించి న్యాయం చేయాలంటూ దేవగుడిపల్లె గ్రామం కొండమూలకు చెందిన రైతులు సోమవారం వ్యవసాయ శాఖ అధికారులకు, తహశీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. మండలంలోని దేవగుడిపల్లె పంచాయతీ పరిధిలోని కొండమూల గ్రామం చుట్టూ శ్రీమండెం లక్ష్మీనరసింహస్వామి మాన్యం భూములు ఉన్నాయి. సర్వేనెంబరు 11, 12లో 57 ఎకరాల మెట్ట భూమి ఉంది. ఈ పొలాలను కొండమూలకు చెందిన 50 మంది రైతులు కౌలుకు తీసుకొని ఖరీఫ్‌లో వేరుశనగ సాగు చేశారు. వర్షాభావం కారణంగా పంట పూర్తిగా దెబ్బతింది. వీఆర్వో, గ్రామసేవకులు వచ్చి పంట సాగు వివరాలు నమోదు చేసుకు వెళ్ళారు. పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చింది. ఈ మేరకు గ్రామసభలు పెట్టి రైతులకు భరోసా పత్రాలు పంచారు. ఇంత వరకు బాగానే ఉంది. అయితే వారి ఖాతాలలో ఇన్‌పుట్ సబ్సిడీ జమ కాలేదు. ఈ విషయంపై సోమవారం రైతులు ఏఓకు వివరించారు. తహశీల్దార్‌కు తమ గోడు వినిపించారు. తమకు ఇన్‌పుట్ సబ్సిడీ అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఏఓ నాగమణి వీఆర్వో తమకు ఇచ్చిన పంటసాగు వివరాల జాబితా మేరకు 160 మంది రైతుల పేర్లు ఉన్నాయని, వారందరికి ఇన్‌పుట్ సబ్సిడీ వచ్చిందని, నిధులు వారి ఖాతాలలో జమ అయ్యాయన్నారు. కొండమూల రైతుల జాబితా తమకు అందలేదన్నారు. ఇప్పుడు ఈవిషయంపై ఏమీ చేయలేమని, తప్పిదం తమది కాదని వివరించారు. విషయం తహశీల్దార్ మల్లికార్జున దృష్టికి తీసుకుపోవడంతో ఆయన స్పందించి విచారిస్తామన్నారు.


ఇన్‌పుట్ సబ్సిడీ రాలేదని తహశీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న కొండమూల రైతులు

హలో.. ఆంధ్రజ్యోతి
Hello Andhra Jyothi
మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి.

రాయచోటి	9985411187
రాయచోటి టౌన్	9441794427
రాయచోటిరూరల్	9676860131
సంబేపల్లె	9703163108
గాలివీడు	9441049010
చిన్నమండెం	8886297090
లక్కిరెడ్డిపల్లె	8897095884
రామాపురం	9441079032

కుక్కల దాడిలో 17 గొర్రెలు, మూడు మేకలు మృతి

లక్కిరెడ్డిపల్లె: మండలంలోని కస్తూరాజు గారిపల్లె పంచాయతీలోని చాగలగుట్టపల్లెలో సోమవారం ఉదయం కుక్కల దాడిలో 17 గొర్రెలు, మూడు మేకలు మృతి చెందాయి. ఆ వివరాల్లోకి వెళితే... చాగలగుట్టపల్లెకు చెందిన గుర్రయ్య ఉదయాన్నే గొర్రెలను దొడ్డిలో నుంచి బయటకు తోలగా ఒక్కసారిగా కుక్కలు వీరవిహారం చేసి మందపై దాడికి పాల్పడ్డాయి. ఇష్టమొచ్చినట్లు తల, గొంతు కొరకడంతో 17 గొర్రెలు, మూడు మేకలు మృతి చెందగా మరికొన్ని గొర్రెలు కుక్కకాట్లకు గురై చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాయి. దీంతో యజమాని దాదాపుగా రూ.1.50 లక్షల నష్టం వాటిల్లిందని లబోదిబోమంటూ రోధించాడు. ఈ మేరకు పశువైద్యాధికారులు సందర్శించి గాయపడిన వాటికి చికిత్సలు నిర్వహించారు.


కుక్కల దాడిలో మృతి చెందిన గొర్రెలు

మొక్కల పెంపకంపై అవగాహన అవసరం

చిన్నమండెం: మొక్కల పెంపకంపై రైతులకు అవగాహన అవసరం అని ఎంపీడీఓ రమణారెడ్డి పేర్కొన్నారు. ఉద్యానవన మొక్కల పెంపకం, అవెన్యూ ప్లాంటేషన్ లబ్ధిదారులకు మొక్కల పెంపకంపై సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సభాభవనంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యాన తోటల పెంపకానికి మండలంలో 385 ఎకరాలకు అంచనాలు వేశామన్నారు. మొక్కలు నాటుకోవడానికి గుంతలు ఎలా తీయాలి, కొలతలు ఎలా తీసుకోవాలి, కూలీలకు కేటాయింపులు, ఎంపిక చేసిన నర్సరీలలో మొక్కలు ఎలా తీసుకురావాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం చంద్రమోహన్, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఈసీ, రైతులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీఓ రమణారెడ్డి.. రామాపురంలో మాట్లాడుతున్న అధికారిణి

రామాపురంలో...

రామాపురం: వెలుగు ప్రాజెక్టు హార్టికల్చర్ ఆధ్వర్యంలో ఉద్యానశాఖ ద్వారా మొక్కల పెంపకంలో భాగంగా డ్రిప్ వాడకం, ప్లాంటేషన్ అభివృద్ధి కార్యక్రమాలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో సభాభవనంలో సోమవారం లబ్దిదారులైన రైతులతో ఎంపీడీవో అబ్దుల్‌రహీం, ఉద్యానశాఖ అధికారిణి ప్రశాంతి మాట్లాడారు. ఈ పథకంలో మంజూరైన రైతులు గుంతలు తీసి మొక్కలు నాటడం, మొక్కల ఎంపిక, డ్రిప్ వాడకం ఇతరత్రా అంశాలపై వివరించారు. కార్యక్రమంలో ఏపీయం ధర్మరాజు, ఏపీవో పెంచలయ్య, లబ్ధిదారులు పాల్గొన్నారు.

వీరభద్రాలయానికి పోటెత్తిన కన్నడ భక్తులు

రాయచోటిటౌన్: శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా రెండో సోమవారం వీరభద్రాలయానికి కన్నడ భక్తులతో పాటు పట్టణ భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో మంజుల ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు భద్రకాళీ సమేత వీరభద్రస్వామికి 202 అభిషేకాలతో పాటు 9 నంది పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. అలాగే భద్రకాళీ సమేత వీరభద్రుడి ఉత్సవ విగ్రహాలను సర్వాంగ సుందరంగా అలంకరించి పల్లకీ ఉత్సవంపై ఆలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. ఈ పల్లకీ ఉత్సవం సందర్భంగా నిర్వహించిన చెక్క భజన భక్తులను అలరించింది. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.


భక్తిపాటలను ఆలపిస్తున్న భజన గురువుల బృందం

ఎంఆర్ వ్యాక్సిన్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం

రాయచోటిటౌన్: మిజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని తహసీల్దార్ గుణభూషణ్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎంఆర్ వ్యాక్సిన్‌పై స్థానిక ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి నుంచి లయన్స్‌క్లబ్, వైద్య సిబ్బంది, అంగన్వాడీ, ఆశావర్కర్లు పట్టణ పురవీధుల్లో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలందరికీ మిజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్‌ను తప్పనిసరిగా వేయించాలంటూ నినాదాలు చేశారు. ఆగస్టు 1వ తేదీ నుంచి ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో ఉపకేంద్రాల పరిధిలో ఈ వ్యాక్సిన్‌ను అందజేయడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో తట్టు లాంటి ప్రాణాంతక వ్యాధులు పిల్లల జోలికి రాకుండా ఈ వ్యాక్సిన్ వ్యాధి నిరోధక టీకాగా పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శివప్రసాద్‌రాజు, డాక్టర్ బయారెడ్డి, మహేశ్వర్‌రాజు, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కుసుమాకర్, లయన్ నాగేశ్వరరావు, అంగన్వాడీ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

సినిమా గైడ్

రాయచోటి	
ప్రసాద్	: ఫిదా
గౌతమ్	: గౌతమ్‌నంద
సాయి	: డీజే-దువ్వాడ జగన్నాథం
సోనీరాజ్	: ట్యూబ్‌లైట్
గాలివీడు	
పావని	: బాహుబలి-2

ప్రతి ఇంటికి త్వరలో బ్రహ్మంసాగర్ నీరు... మున్సిపల్ చైర్మన్




మున్సిపల్ సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ పార్థసారథి, సమావేశానికి హాజరైన కౌన్సిలర్లు

బద్వేలు : రూ. 110కోట్లతో చేపట్టిన బ్రహ్మంసాగర్ నీటి పథకం పనులను త్వరలో పూర్తి చేసి ప్రతి ఇంటికి నీరు ఇవ్వాలనే ఉద్దేశంతో ముందుకు వెళుతున్నామని మున్సిపల్ చైర్మన్ పార్థసారధి అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సర్వసభ్యసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పార్థసారథి మాట్లాడుతూ బ్రహ్మంసాగర్ నీటి పథకం పనులు అధికారుల నిర్లక్ష్యం వలన ఆలస్యంగా జరుగుతుండటంతో నీటిని సరఫరా చేయలేకపోతున్నామన్నారు. సెప్టెంబర్ నెలకల్లా బ్రహ్మంసాగర్ నీటి పథకం పనులను పూర్తిచేసి, నీటిని సరఫరా చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నామన్నారు. ప్రస్తుతం మున్సిపాలిటీలో నీటి సమస్య అధికంగా ఉన్న మాట వాస్తవమేనని, ఆలస్యం కావడానికి జాతీయ రహదారి పనులు ప్రధాన కారణమన్నారు. పైపులైన్ పనులు ఆలస్యంగా జరుగుతున్నాయని, నీటి సమస్యతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. నీటి పథకం పనులు పూర్తి అయితే ప్రతి ఇంటికి కుళాయిని ఏర్పాటు చేసి, నీరు అందిస్తామన్నారు.

ఆక్రమణల తొలగింపుపై సిఫారసు : పట్టణంలో ఆక్రమణలు తొలగించకుండా జాతీయ రహదారి పనులు చేయడంతో సమస్య అధికమైంది. దీంతో కలెక్టర్‌కు, ఎస్పీకి విన్నవించడంతో వారు స్పందించి పట్టణంలో జాతీయ రహదారి పనులను పరిశీలించామన్నారు. నాలుగురోడ్ల కూడలిలో జంక్షన్ ఏర్పాటుపై దృష్టిపెట్టామన్నారు. అధికారులు 2ప్రతిపాదనలు వివరించారని, మొదటిది ఆర్అండ్‌బీ స్థలం ఎంత వరకు ఉందో ప్రభుత్వం అంత వరకు స్వాధీనం చేసుకోవడం, 2వది జాతీయ రహదారి పనుల ప్రకారం ఆక్రమణలను తొలగించడం జరుగుతుందన్నారు. జాతీయ రహదారి నామ్స్ ప్రకారం ప్రజలకు హక్కు ఉన్న స్థలాన్ని కూడా స్వాధీనం చేసుకుంటే ప్రజలకు నష్టపరిహారం చెల్లించాలనే ఉద్దేశంతో ఈ అంశాన్ని జాతీయ రహదారి అధికారులు ఢిల్లీకి పంపారని, రెండు, మూడు నెలల్లో అనుమతులు వస్తే, దాని ప్రకారం ఆక్రమణలు తొలగిస్తామన్నారు.

అర్హులకు పక్కా గృహాలు : ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన పథకం ప్రకారం అర్హులందరికీ పక్కాగృహాలు మంజూరు చేయడం జరుగుతుందని మున్సిపల్ సమావేశంలో హౌసింగ్‌డీఈ కేవీ ప్రసాద్ అన్నారు. ప్రభుత్వం సూచించిన ప్రకారం 411 చదరపు అడుగుల్లో ఇళ్ల నిర్మాణం చేపట్టాలని, దీనికి కేంద్ర ప్రభుత్వం రూ. 1.50లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం లక్షరూపాయలు, బ్యాంకు రూ. 75వేలు, లబ్ధిదారుడు 25వేలు మొత్తం రూ. 3.50లక్షలు మంజూరు అవుతుందన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ గాజులపల్లె శ్రీదేవి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

బి.కోడూరు : మండలంలో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి శివక్రిష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సీజన్‌లో ఎక్కువగా తట్టు, రుబెల్లా, డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని, దీనివలన అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. అలాగే ఇంటిపరిసరాల్లో శుభ్రతను పాటించి, దోమలను నివారించుకోవాలని ఆయన తెలిపారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ జగదీశ్వరరెడ్డి, ఎంపీహెచ్ఓ నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్రిష్ణమ్మను పరామర్శించిన శివరామ

పోరుమామిళ్ల : రాష్ట్ర మహిళా ఆర్థిక సహకారసంస్థ మాజీ చైర్మన్ క్రిష్ణమ్మను మాజీ ఎమ్మెల్యే శివరామా పరామర్శించారు. ఇటీవల క్రిష్ణమ్మ కాలుకు ఆపరేషన్ జరిగిన విషయాన్ని తెలుసుకున్న శివరామ క్రిష్ణారావు సోమవారం ఆమెను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నాగార్జునరెడ్డి, బి.కోడూరు ఓ జయరామిరెడ్డి పాల్గొన్నారు.

ఇంటిపట్టాలు ఇవ్వండి



ఇంటిపట్టాలు కావాలంటూ తహసీల్దార్‌కు మొరపెట్టుకుంటున్న వృద్ధ మహిళలు

గోపవరం : వృద్ధులమైనప్పటికీ ఇంత వరకు తమకు సొంత ఇల్లులేక ఇబ్బందులకు గురవుతున్నామని, ఇంటిపట్టా ఇచ్చి పుణ్యం కట్టుకోవాలంటూ పలువురు వృద్ధ మహిళలు సోమవారం తహసీల్దార్ నరసింహులుకు మొరపెట్టుకున్నారు. ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా మండలంలోని పలుగ్రామాల ప్రజలు సమస్యలపై తహసీల్దార్‌కు అర్జీలు సమర్పించుకున్నారు. ప్రధానంగా ఇళ్ల పట్టాలు, భూముల కొలతలు, భూముల ఆన్‌లైన్లకు సంబంధించి అర్జీలు ఇచ్చారు. ఈ విషయమై తహసీల్దార్ మాట్లాడుతూ అర్హులకు ఇంటిపట్టాలు ఇచ్చేందుకు నివేదికలు సిద్ధం చేస్తున్నామన్నారు. నాకు పలానా ప్రాంతంలోనే ఇంటిపట్టాలు కావాలంటే వీలుపడదని, ఇచ్చిన దగ్గర తీసుకొని సద్వినియోగం చేసుకొని గృహాన్ని నిర్మించుకోవాలని ఆయన సూచించారు. భూముల ఆన్‌లైన్‌ల విషయం నెట్‌సమస్య కారణంగా ఆలస్యమవుతోందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ దస్తగిరి, సర్వేయర్ ఓబయ్య, ఆర్ఐ హరి, వీఆర్వోలు జగదీశ్వర్‌రెడ్డి, నరసింహులు, సుధాకర్, పాల్గొన్నారు.

ఫిర్యాదులు వస్తే సహించేది లేదు



తాగునీటి సమస్యపై సమీక్ష నిర్వహిస్తున్న ఎంపీడీఓ

గోపవరం : పెన్షన్ల పంపిణీపై ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తే సహించేది లేదని ఎంపీడీఓ ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా మండలంలోని కాలువపల్లె, రాచాయిపేట, బెడుసుపల్లె గ్రామాల ప్రజలు తమ గ్రామాల్లో నీటి సమస్య రోజు రోజుకు తీవ్రతరమవుతుందని, ఈవిషయంలో ప్రత్యేక దృష్టిపెట్టాలని ఎంపీడీఓకు విన్నవించుకున్నారు. ఈవిషయమై ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శులు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈతో సమీక్ష నిర్వహించి గ్రామాల్లో ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా చూడాలన్నారు. జడ్పీటీసీ రమణయ్య పల్లెల్లో అధికారులు పర్యటించి సమస్యలను గుర్తించాలని, చాలా గ్రామాల్లో తాగునీటి, పారిశుధ్య సమస్యలు ఉన్నాయన్నారు. పెన్షన్లు పంపిణీని పారదర్శకంగా నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీఓ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ నరసింహులు, సర్పంచ్‌లు బాలఓబయ్య, కోఆప్షన్ మెంబర్ మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం తరలిస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలి

పోరుమామిళ్ల : ప్రభుత్వభూమి అక్రమంగా ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఐద్వా నాయకులు గౌసియాబేగం, ఆవాజ్ నాయకులు అబ్దుల్, కేవీపీఎస్ నాయకులు బాలగురయ్యలు పేర్కొన్నారు. సోమవారం రంగసముద్రం పంచాయితీ పరిధిలోని 1263 సర్వేనెంబర్‌లో కొందరు ట్రాక్టర్లు, యంత్రాలతో మట్టిని తోలుకుంటున్నారన్నారు. 1263 సర్వేనెంబర్లో గుంటూరు బాపనయ్య కాలనీపై భాగంలో ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తోలుతున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ శేషారామ్‌సింగ్‌కి వినతి పత్రం అందించారు.

160 మంది విద్యార్థులకు పాదరక్షలు పంపిణీ

పోరుమామిళ్ల : హరితా పౌండేషన్ ఆధ్వర్యంలో 160మంది విద్యార్థులకు పాదరక్షలు పంపిణీ చేశారు. సోమవారం కాశినాయన మండలంలోని వరికుంట్ల యూపీ స్కూల్లో హరితా పౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు దాదాపు 40వేలు విలువైన పాదరక్షలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

ఉక్కు పరిశ్రమతోనే సీమ అభివృద్ధి



రాస్తారోకో చేస్తున్న ఉక్కుపోరాట కమిటీ సభ్యులు

బద్వేలు టౌన్ : రాయలసీమలో అన్ని విధాలా అభివృద్ధి జరగాలంటే పరిశ్రమలు నెలకొల్పాలని, కడపలో ఉక్కుపరిశ్రమ ఏర్పాటుకు అన్ని పార్టీలు సహకరించాలని ఉక్కుపోరాట కమిటీ జిల్లా నాయకులు సుంకర రవి, ఇండ్ల ఓబులేసు అన్నారు. కడపలో ఉక్కుపరిశ్రమను స్థాపించాలంటూ సోమవారం పట్టణంలోని జాతీయ రహదారి మైదుకూరురోడ్డులో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లాను అన్ని విధాలా అభివృద్ధివైపు నడిపించాల్సిన పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాయలసీమను విస్మరించడం సరైంది కాదన్నారు. రాయలసీమకు ద్రోహంచేస్తే చరిత్రహీనులుగా మిగిలిపోతారని వారు ఎద్దేవా చేశారు. కడప జిల్లాలో ఉక్కుపరిశ్రమను ఏర్పాటు చేయాలని వంద రోజుల దీక్షలు నేటితో 30 రోజులు అయిన సందర్భంగా జిల్లా వ్యాప్తంగా రాస్తారోకోకు పిలుపు నిచ్చామన్నారు. ఉక్కుపరిశ్రమ ఏర్పాటు చేసేంత వరకు ఉద్యమాలు ఆగవని, ప్రజలందరూ సహకరించి ఉద్యమాన్ని ఉధృతం చేయాలని వారు పిలుపునిచ్చారు. గంగన్న, నరసింహ, దాసు, రమేష్, రమణయ్య, మధు, విజయ్ పాల్గొన్నారు.

గ్రామస్థుల సహకారంతోనే పాఠశాల అభివృద్ధి

అట్లూరు : గ్రామస్థుల సహకారంతోనే పాఠశాల అభివృద్ధి చెందడం జరిగిందని అట్లూరు ప్రధానోపాధ్యాయుడు చాట్ల ఎల్లయ్య పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు జిల్లా అధికారుల బదిలీల్లో భాగంగా అట్లూరు జిల్లాపరిషత్తు పాఠశాల నుంచి 8మంది ఉపాధ్యాయులు వివిధ పాఠశాలలకు బదిలీలపై వెళ్లారు. సోమవారం బదిలీలపై వెళ్లే ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి గ్రామ ప్రజల సహకారం ఉండాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు శ్రీనివాసులు, సునీల్‌కుమార్, ఎల్లేశ్వరరావు, వసంత్‌కుమార్, సుదర్శన్ పాల్గొన్నారు

నేటినుంచి హౌసింగ్ గ్రామ సభలు

ఎర్రగుంట్ల: పల్స్ సర్వేలో ఇళ్లు లేవని తేలినవారి జాబితాను గ్రామసభ ముందుంచి గ్రామసభ తీర్మానం చేయాలని ఎంపీడీవో శివకుమారి సోమవారం తెలిపారు. 1వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ఈ సభలు జరుగుతాయన్నారు. కలమల్ల నుంచి ప్రారంభించి 10వ తేదీ తుమ్మలపల్లెలో జరిగే సభతో ముగుస్తుందన్నారు. లబ్ధిదారులు కూడా తమ పేర్లను అధికారుల ముందు తెలియజేయాలన్నారు.

వచ్చే సమావేశంలో అజెండా ఆమోదించండి

• కౌన్సిలర్ జంభాపురం లక్ష్మిమహేశ్వరి

జమ్మలమడుగు: జమ్మలమడుగు నగర పంచాయతీ పరిధిలోని నాగులకట్ట తదితర ప్రాంతాల్లో తాము చెప్పిన ప్రజా సమస్యలు పరిష్కరించకుంటే వచ్చే నెలలో నిర్వహించే సర్వసభ్య సమావేశంలో అజెండాలోని అంశాలు ఆమోదించాలని కౌన్సిలర్ జంబాపురం లక్ష్మిమహేశ్వరి డిమాండ్ చేశారు. సోమవారం జమ్మలమడుగు నగర పంచాయతీ కార్యాలయ సభాభవనంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ కౌన్సిలర్ మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల నుంచి అధికారులకు, మున్సిపల్ చైర్‌పర్సన్‌కు సమస్యలు పరిస్కరించాలని కోరుతున్నా పరిష్కరించే నాథుడు లేరని వాపోయారు. వెంటనే చైర్‌పర్సన్ తులసి మాట్లాడుతూ అధికారులు మున్సిపల్ సమావేశానికి రావడానికి ఇబ్బంది పడుతున్నార ని, కౌన్సిలర్లు అంతా వచ్చి మీటింగ్ హాలులో కూర్చున్నా సిబ్బంది మాత్రం సక్రమంగా హాజరుకాకపోవడం దారుణమని చెప్పారు. పట్టణంలోని సమస్యలను పరిశీలించి వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆమె సిబ్బందిని కోరారు. కౌన్సిలర్లు ఎప్పుడు ఎక్కడ చెప్పినా సమస్య ఉంటే తన దృష్టికి తెస్తే లేదా కమిషనర్ దృష్టికి తెచ్చినా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అజెండాలో పొందుపరచిన 20 అంశాలను ఆమోదించారు. వెంటనే మున్సిపల్ వైస్ చైర్మన్ ముల్లాజానీ మాట్లాడుతూ కూరగాయల మార్కెట్‌లో తండ్రి, కొడుకు, మనవడు, మనవరాళ్లు, బంధువుల పేర్లు చెప్పి జాబితా తయారు చేయించారన్నారు. వెంటనే పరిశీలించి ఎవరెవరు మార్కెట్‌లో ఉన్నారో అధికారులు తనిఖీలు చేయాలని, తమను కూడా పిలవాలని డిమాండ్ చేశారు. వెంటనే చైర్‌పర్సన్ మాట్లాడుతూ తయారు చేసిన జాబితా ఇదే కరెక్టు కాదని, మళ్లీ ఎవరైనా కావాలని వచ్చినా పరిశీలించి మార్కెట్ వ్యాపారులను ఎవ్వరినీ ఇబ్బంది పెట్టబోమన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ లక్ష్మిరాజ్యం, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.


సమస్యలు తెలుపుతున్న కౌన్సిలర్లు, (ఇన్‌సెట్‌లో) సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ తులసి

సమన్వయంతో పనిచేయాలి : ఎంపీడీఓ

ఎర్రగుంట్ల: వెలుగు, ఉపాధి హామీ, వ్యవసాయశాఖ, ఏపీఎంఐపీ శాఖలు సమన్వయంతో పనిచేసి హార్టీకల్చర్, ప్లాంటేషన్‌ను ముందుకు తీసుకెళ్లాలని ఎంపీడీవో కె.శివకుమారి తెలిపారు. మంగళవారం ఆమె తన కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి అందరికీ అవగాహన కల్పించారు. ఉపాధిహామీ వారు మార్కింగ్, గుంతలు తీయుట, మొక్కలు నాటించాలన్నారు. హార్టీకల్చర్‌శాఖ వారు నర్సరీలను గుర్తించి మొక్కలను ఇవ్వడంలో లబ్ధిదారులకు సహకరించాలన్నారు. వెలుగు సిబ్బంది మస్టర్స్ సక్రమంగా వేసి ఎం బుక్ రికార్డ్ చేయడంలో లబ్ధిదారులకు సహకరించాలన్నారు. ఎలాంటి అవకతవకలకు పాల్పడరాదన్నారు. ఏపీ ఎంఐపీ (సూక్ష్మబిందు సేద్యం) డ్రిప్ ఇరిగేషన్ చేయాలన్నారు. వ్యవసాయశాఖవారు భూసార పరీక్షలు నిర్వహించి అవసరమైన పోషకాలు అందించాలని తెలిపారు. ఈ విధంగా అందరూ సమన్వయంతో పని చేసి పతకాన్ని పురోగతిలో నడిపించాలని కోరారు. సి.రాజుపల్లెలో, మాలేపాడు, చిలమకూరు, చిన్నదండ్లూరు, హనుమనగుత్తి, ఇల్లూరులో హార్టీకల్చర్ పనులు మంగళవారం నుంచి ప్రారంభ అవుతున్నట్లు తెలిపారు. మొక్కలు నాటే కార్యక్రమం రోడ్డుకు ఇరువైపులా 21కి.మీ నాటుతున్నట్లు ఎంపీడీవో తెలిపారు. వెలుగు ఏపీఎం అపర్ణ, ఉపాధి ఏపీవో హరిక్రిష్ణ, హార్టికల్చర్ అధికారి భరత్, టెక్నికల్ అసిస్టెంట్స్, ఈసీ జగన్, వెలుగు సీసీలు, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

ప్రజా సమస్యలకు వెంటనే పరిష్కారం


ప్రజావాణిలో మాట్లాడుతున్న ఆర్డీవో దేవేంద్రారెడ్డి

జమ్మలమడుగు రూరల్: జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్ పరిధిలో వచ్చిన ప్రజా సమస్యలను వెంటనే విచారించి పరిష్కరించేందుకు కృషి చేస్తూ ఇతర మండల అధికారులకు కూడా ఆదేశాలు ఇచ్చినట్లు ఆర్డీవో దేవేంద్రారెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కొండాపురం మండలంలోని మునక గ్రామాలకు చెందిన ప్రజలు సుమారు 50 మందికి పైగా వారి వారి సమస్యలను పరిష్కరించాలని అర్జీలు అందజేశారు. అలాగే పట్టణంలోని వాసవి మహిళా డిగ్రీ కళాశాల వద్ద బ్రాందీషాపు వద్దని కళాశాల డైరెక్టర్ ప్రసాద్‌రావు తదితరులు ఆర్డీవోకు అర్జీ అందజేశారు. వెంటనే ఆర్డీవో స్థానిక ఎక్సైజ్ సీఐని పిలిపించి విచారించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అలాగే జమ్మలమడుగు - ముద్దనూరు రోడ్డులో రోడ్డు వెడల్పు కార్యక్రమంలో స్థలాలు పోయిన వారికి ఆర్డీవో చెక్కులు అందజేశారు. రైతులు పాస్‌పుస్తకాల సమస్య, తమ పొలాలు ఆన్‌లైన్‌లో ఎక్కలేదని తదితర సమస్యలపై అర్జీలు అందజేశారు.

ఉపాధ్యాయుల టీం వర్క్ మరువలేనిది

• పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ రవిప్రసాద్‌రెడ్డి

ఎర్రగుంట్ల: ఎర్రగుంట్ల బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఎంతో కష్టపడ్డారని మాజీ సర్పంచి, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ రవిప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఉపాధ్యాయుడు బాలక్రిష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బదిలీపై వెళ్లిన 11 మంది ఉపాధ్యాయులను మంగళవారం ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా వచ్చిన రవిప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు ఈ పాఠశాలలో చేరాలంటే ఇక్కడి ఉపాధ్యాయుల టీం వర్క్ ఎలా వుందో చెప్పవచ్చన్నారు. రఘురామయ్యయాదవ్, చంద్రశేఖర్‌రెడ్డి, విజయ, తిరుపాల్‌రెడ్డి, బయ్యారెడ్డి, చెన్నకేశవరెడ్డి, చాంద్‌బాషా, ఏ.సుజాతమ్మ, సుజాత, అమరావతి, అల్తాఫ్ హుస్సేన్ ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లారు. విద్యార్థుల సంఖ్య బాగా పెరగడంతో జిల్లాలో ఎక్కడా లేని విధంగా ఒకే పాఠశాలకు ఇద్దరు హెచ్ఎంలు, 25 మంది ఉపాధ్యాయులు ఇక్కడికి బదిలీపై వచ్చారు. వారు మంగళవారం ఉదయం నుంచి విధుల్లో చేరుతున్నట్లు సమాచారం. ఉపాధ్యాయులు చంద్ర ఓబుళరెడ్డి, రిటైర్డ్ హెచ్ఎం శ్రీనివాసరెడ్డి, పాల్గొన్నారు.


బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సత్కరిస్తున్న స్కూల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎస్.రవిప్రసాద్‌రెడ్డి

బ్రాందీ షాపును తొలగించాలి

జమ్మలమడుగు రూరల్: జమ్మలమడుగు పట్టణంలోని వాసవీ మహిళా డిగ్రీ కళాశాల సమీపాన ఏర్పాటు చేసిన బ్రాందీషాపును వెంటనే తొలగించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు వినయ్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు డేవిడ్‌రాజు, డీవైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం బ్రాందీషాపు తొలగించాలని పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాల సమీపాన మద్యం షాపు ఏర్పాటు చేయడం వలన మహిళా విద్యార్థినులకు రక్షణ ఉండదన్నారు. అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. అనంతరం ఆర్డీవో దేవేంద్రారెడ్డికి వారు వినతిపత్రం అందజేశారు.

విద్యార్థులకు తిథి భోజనం

ఎర్రగుంట్ల: ఎర్రగుంట్ల మండలంలోని చిలమకూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు ఆ పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళుతున్న 11 మంది ఉపాధ్యాయులు తిథి భోజనాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఒకరినొకరు చివరి సారిగా వీడ్కోలు తెలుపుకున్నారు. ఇక్కడ ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తున్న గంగాభవాని ఇనగలూరు జడ్పీ హైస్కూల్‌కు బదిలీ అయ్యారు.


మధ్యాహ్న భోజనాన్ని వడ్డిస్తున్న దృశ్యం

24 గంటల కరెంటు ఇవ్వాలి : సర్పంచు

కొండాపురం : గ్రామాల్లో మంచి నీటి సమస్య తీర్చేందుకు 24 గంటల కరెంటు ఇవ్వాలని తాళ్లప్రొద్దుటూరు సర్పంచు రామసుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. కొండాపురం ఆర్‌అండ్‌బీ బంగ్లాలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లో నిరంతర విద్యుత్ సరఫరా లేక పోవడంతో మంచినీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం నీరు-చెట్టు కోసం కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేస్తూ గ్రామాల్లో నీటి సమస్యను పట్టించుకోవడం లేదన్నారు. తమ పంచాయతీ పరిధిలో నిరంతర కరెంటు లేక తీవ్ర మంచినీటి ఎద్దడి ఉందన్నారు. మంచినీటి కొరత తీర్చేందుకు జనరేటర్‌ను కూడా ఏర్పాటు చేసుకొని మంచినీటిని ప్రజలకు అందిస్తున్నామన్నారు. తక్షణమే మంచినీటి అవసరాలకు నిరంతర విద్యుత్‌ను ఇవ్వాలని ఆయన డిమాడ్ చేశారు.


విలేకరులతో మాట్లాడుతున్న సర్పంచు రామసుబ్బారెడ్డి

ర్యాగింగ్ భూతాన్ని అంతం చేయండి


ర్యాగింగ్ పోస్టర్ విడుదల చేస్తున్న టీఎన్ఎస్ఎఫ్

జమ్మలమడుగు రూరల్: ర్యాగింగ్ భూతాన్ని ప్రతి విద్యార్థి అంతం చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జంబాపురం రమణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ముల్లా జానీ, పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం జమ్మలమడుగులోని టీడీపీ కార్యాలయంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గజ్జెల గోవిందు ఆధ్వర్యంలో ర్యాగింగ్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకోవాలన్నారు. ర్యాగింగ్ భూతాన్ని పక్కనబెట్టి చదవాలన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గ కళాశాలలో ర్యాగింగ్ నిరోధక చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ర్యాగింగ్ నిరోధించడానికి అనేక చర్యలు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గట్టు మాధవి, రాజేశ్వరి, రజియాబేగం, మహేశ్వరి, నూర్జహాన్, లక్ష్మీదేవి, పుల్లమ్మ, సరస్వతి, జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

జంతువులపై క్రూరత్వాన్ని అరికట్టడానికి జిల్లా స్థాయి సొసైటీ

కడప సిటీ, ఆంధ్రజ్యోతి : జంతువులపై క్రూరత్వాన్ని అరికట్టడానికి జిల్లాస్థాయిలోసొసైటీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు 19 మంది సభ్యులతో కూడిన గవర్నరింగ్ బాడీ విధి విధానాలు తయారు చేయాలని కలెక్టర్ బాబూరావు నాయుడు పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని మీకోసం సమావేశ మందిరంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జంతువులపై క్రూరత్వ నివారణ సొసైటీలో వైస్ ప్రెసిడెంట్‌గా వున్న స్వామి స్వయంభగవాన్‌దాస్ 13 జిల్లాలకు నాన్ అఫీషియల్ సభ్యులుగా వుండేవారని ప్రభుత్వం ప్రస్తుతం జిల్లాస్థాయిలో లయన్‌క్లబ్, రోటరీ క్లబ్ నుంచి ఒకరిని ఎంపిక చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు తెలిపారు. జిల్లాలో జీవకారుణ్యం కలిగిన స్వచ్ఛంధ సంస్థలను గుర్తించి వారి ద్వారా జంతువులకు మెరుగైన సేవలందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కమిటీ సభ్యులతో కలిసి ప్రణాళికతో ముందుకు పోవాలని పశుసంవర్ధకశాఖ జేడీ జయకుమార్‌కు సూచించారు. జిల్లాలో పశువుల వసతి గృహాలకు కడప, సీకేదిన్నెలో స్థలాలు గుర్తించామన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ శ్వేత, డీఎస్పీ నాగేంద్రుడు, ఆర్డీవో మురళీధర్, డిప్యూటీ డీఈవో జిలానీబాష, సీటీవో వెంకటేశ్వర్లు, నాన్ అఫీషియల్ సభ్యులు బాబు, రమేష్, వెంకటరత్నం పాల్గొన్నారు.

జాతీయ పోటీలకు జిల్లా తైక్వాండో క్రీడాకారులు


క్రీడాకారులను అభినందిస్తున్నతోటక్రిష్ణ, డీఎస్‌డీవో

కడప, స్పోర్ట్స్ : విశాఖపట్నంలోని ఉక్కు స్టేడియంలో జులై 28, 29వ తేదీలలో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో జిల్లాకు చెందిన క్రీడాకారులు బంగారు,రజత పతకాలు సాధించారు. వీరు ఈ నెల 3 నుంచి 6వరకు ఆగ్రాలో జరుగే జాతీయ పోటీల్లో పాల్గొననున్నారు. జిల్లా రాష్ట్రస్థాయి పోటీల్లో ఓవరాల్ ఛాంపియన్‌లో ద్వితీయ స్థానంలో నిలిచారు. బంగారు పతకాలు సాధించిన క్రీడాకారులను డీఎస్‌డీవో ఎంఎస్ ఉమాశంకర్ జిల్లా ఒలంపిక్ అడ్‌హక్ కమిటీ చైర్మన్‌తోటక్రిష్ణ అభినందించారు.సోమవారం డీఎస్‌ఏ కార్యాలయంలో జిల్లా తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి నాయబ్‌రసూల్ ఆధ్వర్యంలో క్రీడాకారులను సన్మానించారు. గురుసాయికుమార్, గణేష్, తహసీన్, షాహిద్, రిజ్వానా, వినయ్‌బాబు, పునీత్ పతకాలు సాధించారు. వీరిని అధ్యక్షుడు సాంబశివయ్య, ట్రెజరర్ భాస్కర్‌రెడ్డి అభినందించారు.

ఇసుక ధరల నియంత్రణపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం


మాట్లాడుతున్న కలెక్టర్

కడప సిటీ, ఆంధ్రజ్యోతి : ఇసుక ధరల నియంత్రణపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జరిగింది. కలెక్టర్ బాబూరావునాయుడు, ఎస్పీ బాబూజీ అట్టాడ, జాయింట్ కలెక్టర్ శ్వేత, ఇరిగేషన్,మైనింగ్, రవాణాశాఖాధికారులు సభ్యులుగా వున్న కమిటీ సమావేశం జరిగింది. ఇందులో ఇసుక ధరలు, లోడింగ్ అన్‌లోడింగ్ విషయంపై చర్చించారు. అలాగే జిల్లా, మండల స్థాయిలో ఇసుక ధరల నియంత్రణ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ట్రాక్టర్‌కు లోడింగ్‌కు రూ.300లు, రవాణా చార్జీలు 0-5 కి.మీ. వరకు రూ.400లు, 5కిమీ నుంచి 10కిమీ వరకు రూ.600, 10కిమీ తరువాత ప్రతి కిలోమీటరుకు రూ.28లు అదనంగా రవాణా చార్జీలు వసూలు చేయాలని కమిటీలో నిర్ణయించారు. కమిటీ నిర్ణయం మేరకు జిల్లాలో ఇసుక రవాణా జరగాలని అలాకాక నిబంధనలు అతిక్రమిస్తే రూ2 లక్షలు జరిమానా, రెండేళ్ల జైలుశిక్ష ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో మైనింగ్ ఏడీ ఉమామహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

వివిధ అంశాలపై ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ వీడియో కాన్ఫరెన్స్




పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ, జేసీ, వీడియోకాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న చీఫ్ సెక్రటరీ

కడప సిటీ, ఆంధ్రజ్యోతి : రాష్ట్రంలో నిర్వహిస్తున్న వివిధ విషయాలపై రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ దినేష్ కుమార్ సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. తొలుత జిల్లాలో ఇసుక ధరల నియంత్రణ కమిటీ ఆధ్వర్యంలో ఇసుక ధరలు నిర్ణయించాలని సూచించారు. బెల్టుషాపుల పై దాడులు నిర్వహించి కేసు నమోదు చేయాలన్నారు. గ్రామీణ గృహనిర్మాణాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. కేంద్రం దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలకు 20లక్షలు గృహాలు మంజూరు చేయగా మన రాష్ట్రానికి 4.18లక్షల గృహాలు మంజూరయ్యాయని, వీటిని త్వరితగతిన గ్రౌండింగ్ చేసి పూర్తి చేయాలన్నారు. ఎంఆర్ వ్యాక్సిన్‌పై విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ సమాధానమిస్తూ ఇసుక కమిటీలను వేసి ఇసుక ధరలు నిర్ణయించామని లోడింగ్‌కు రూ.300లు, రవాణా ఛార్జీలు 5కి.మీకు రూ.400లు, 5 నుంచి 10కిమీలకు రూ.600లు నిర్ణయించామన్నారు. నేటి నుంచి పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించడానికి అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టామని మైనార్టీలు వున్న ప్రాంతంలో వ్యాక్సిన్ వేయించుకునేందుకు విముఖత చూపుతున్నారని పత్రికల్లో వార్తలు రావడంతో వెంటనే మైనార్టీ గల ప్రాంతాల్లో వైద్యాధికారుల ద్వారా వ్యాక్సిన్‌పై అవగాహన పెంచామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ బాబూజీ అట్టాడ, జేసీ శ్వేత, డీఆర్‌డీఏ, డ్వామా పీడీలు రామచంద్రారెడ్డి, విజయకుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కడప వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏర్పాటు

చైర్మన్‌గా శివారెడ్డి, వైస్ చైర్మన్‌గా గంధంమోహన్‌బాబు ● 13 మంది డైరెక్టర్ల నియామకం

కడప, సెవెన్‌రోడ్స్ : కడప వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఇందిరెడ్డి శివారెడ్డి, వైస్ చైర్మన్‌గా గంధం మోహన్‌బాబుతో పాటు 13 మంది డైరెక్టర్లతో ఏర్పాటైంది. ఈ మేరకు సోమవారం వ్యవసాయశాఖ కమిషనర్ జీవోఆర్‌సీ నెంబర్ 473 ద్వారా ఉత్తర్వులు జారీ చేశారు. కాగా చైర్మన్‌గా నియమితులైన శివారెడ్డి టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీలో కొనసాగుతూ వస్తున్నారు. కాగా వైస్ చైర్మన్‌గా నియమితులైన గంధం మోహన్‌బాబు కూడా పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో వుంటూ పార్టీ ఆదేశాలను శిరసావహిస్తూ వస్తున్నారు. కాగా పి.అయ్యవారరెడ్డి, సి.క్రిష్ణమోహన్‌రెడ్డి, ఎం.మోహన్‌రెడ్డి, బి.సత్యనారాయణరెడ్డి, పి.రామమూర్తిరెడ్డి, బీఎస్ జాఫర్ హుసేన్, నిమ్మకాయల పద్మావతి, ఎం.సుబ్బయ్య, పి.మనోహర్, పి.రామునాయక్, వై.రాజారావ్, ఎన్.కిరణ్, జి.రెడ్డిప్రసాద్ డైరెక్టర్లుగా నియమితులయ్యారు. కాగా ఈ కమిటీలో అధికారులు కూడా భాగస్వాములుగా వుంటారు.

నాయకుల నమ్మకాన్ని వమ్ముచేయను... పార్టీ పట్ల తాను అంకితభావంతో పనిచేస్తూ వస్తున్నానని కమలాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పుత్తానరసింహారెడ్డి సహకారంతో తనకు ఈ పదవి లభించిందని అలాగే జిల్లా పార్టీ నాయకత్వం తనకు అన్నివిధాలా సహకారం అందించిందని వారి నమ్మకాన్ని వమ్ము చేయనని చైర్మన్ శివారెడ్డి పేర్కొన్నారు.

వైవీయూకు బదలాయించిన భూములను సర్వే చేయించండి


రెవెన్యూ అధికారులతో చర్చిస్తున్న వీసీ రామచంద్రారెడ్డి

కడప, వైవీయూ : వైవీయూనివర్శిటీ ఉపకులపతి అభ్యర్ధన మేరకు కలెక్టర్ ఆదేశానుసారం సోమవారం రెవెన్యూ అధికారులు వైవీయూ భూములను పరిశీలించారు. పెండ్లిమర్రి తహసీల్దార్ ఆంజనేయులు, గంగనపల్లె వీఆర్‌వో వెంకటసుబ్బయ్య, ప్రసాద్, సర్వేయర్లు సోమశేఖర్, చంద్రశేఖర్ పాల్గొని రిజిస్ట్రార్‌తో చర్చించారు. రెవెన్యూ విభాగంలోని దస్త్రాలను వైవీయూ ఇంజనీరింగ్‌విభాగం దస్త్రాలను పోల్చిచూసుకున్నారు. వైవీయూకు ఇప్పటి వరకు 652.34ఎకరాల భూమిని ప్రభుత్వం నుంచి బదలాయించడం జరిగిందని, తహసీల్దార్ ఆంజనేయులు వీసీకి వివరించారు. 2011 నాటికి వైవీయూ ఆధీనంలో రంపతాడు గ్రామంలో 116ఎకరాలు, గంగనపల్లెలో 365 ఎకరాలు వుండగా అదనంగా గంగనపల్లెలో 133 ఎకరాలు, తిప్పిరెడ్డిపల్లెలో 24 ఎకరాలు, రంపతాడులో 48 ఎకరాలు, కొప్పర్తిలో 2.84 ఎకరాలు డీకేటీ ప్రభుత్వ భూమిని గుర్తించి వైవీయూకు బదలాయించారని ఆయన తెలిపారు. 2018లో వైవీయూ కోరిన విధంగా 385.93 ఎకరాల భూమిని బదలాయించాల్సి వుందని ఆయన స్పష్టం చేశారు. పై అధికారులకు విషయాలు తెలిపి త్వరలో భూముల సర్వే మొదలుపెడతామని తెలిపారు. బదలాయించిన భూములకు కాంపెన్‌జేషన్‌ను చెల్లిస్తామన్నారు. కంచెను కూడా ఏర్పాటు చేస్తామని అందుకు చర్యలు తీసుకుంటున్నామని వీసీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్‌ప్రొఫెసర్ చంద్రయ్య, ఇంజనీర్ రామచంద్రారెడ్డి, నవాజ్, మురళి పాల్గొన్నారు.

'కిడ్నాప్‌లు చేయడం పిరికి పంద చర్య'

కడప, ఎర్రముక్కపల్లె : నంద్యాల 12వ వార్డు కౌన్సిలర్ మహ్మద్ ఆరీఫ్‌ను కిడ్నాప్ చేయించడం పిరికి పంద చర్య అని వైఎస్‌ఆర్‌సీపీ ముస్లిం మైనార్టీ, యువజన భాగం నాయకులు షఫి, చల్లారాజశేఖర్ ఆరోపించారు. కడప వైఎస్‌ఆర్‌సీపీ జిల్లా కార్యాలయంలో సోమవారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు షబ్బీర్, రహీం, ఆజామ్‌బుకారి, మస్తాన్ పాల్గొన్నారు.

టైపిస్టు పార్వతి సేవలు మరువలేనివి

కడప రూరల్ : జిల్లా ప్రజాపరిషత్ కేంద్ర కార్యాలయంలోని ఎస్టాబిలిస్‌మెంట్ సెక్షన్‌లో టైపిస్టుగా పార్వతి ఎనలేని సేవలను అందించి రిటైర్డ్ పొందారని జడ్పీ ఛైర్మన్ గూడూరు రవి పేర్కొన్నారు. సోమవారం టైపిస్టు పార్వతి పదవీవిరమణ చెందారు. ఈ సందర్భంగా ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆర్. నాగిరెడ్డి, లంకా మల్లేశ్వర్‌రెడ్డి సూపరింటెండెంట్లు లక్ష్మి, తాయారమ్మ,, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, టైపిస్టులు, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

పోలీసుశాఖలో మీ సేవలు చిరస్మరణీయం: ఎస్పీ

కడప, క్రైం : పోలీసుశాఖలో అంకితభావంతో విధులు నిర్వహించి శాఖ కీర్తిని ఇనుమడింపచేసిన వారి సేవలు చిరస్మరణీయంగా వుంటాయని జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) ఎ.శ్రీనివాసులరెడ్డి అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో పదవీవిరమణ పొందిన ఎస్ఐ చాంద్‌బాష, ఏఎస్ఐలు ప్రసాద్, యు.రాజగోపాల్‌రెడ్డిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అగ్రహారం శ్రీనివాసుల శర్మ, ఏఆర్ డీఎస్పీ మురళీధర్, డీటీసీ డీఎస్పీ వెంకటేశ్వరనాయక్, అడ్మిన్ సూపరింటెండెంట్ అబ్దుల్ ఖాదర్ పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు

కడప, క్రైం : కడప నగరం వక్కలపేటలో జూదమాడుతున్న 8 మంది జూదరులను టూటౌన్ ఎస్ఐ అమరనాధరెడ్డి ఆధ్వర్యంలో అరెస్టు చేశారు. జూదరుల నుంచి రూ.12,180లు నగదును స్వాధీనం చేసుకున్నారు. అల్మాస్‌పేటలోని యానాదికాలనీకి చెందిన మొక్కాయాన్, సాయిపేటకు చెందిన పి.రోమిని, పాండుహరి, తంగరాజన్, సెల్వరాజ్, సురేష్, చిన్నవీరన్న, రామయ్య, ధనేష్ జూదమాడుతున్నట్లు సమాచారం రావడంతో సీఐ భాస్కర్‌రెడ్డి ఆదేశాల మేరకు సిబ్బందితో దాడులు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు వారి నుంచి రూ.12180లు నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు.

మండిసయ్యద్ వీధిలో చోరీ

మూడున్నర తులం బంగారం అపహరణ

కడప, క్రైం : కడప నగరం మండిసయ్యద్‌సాబ్ వీధిలో ఆదివారం రాత్రి ఓ ఇంట్లో దొంగలు పడి బీరువాలో వుంచిన మూడున్నర తులాల బంగారునగలు అపహరించినట్లు టూటౌన్ పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాలమేరకు షేక్ షంషాద్‌పర్వీనా భర్త ఇటీవల మరణించాడు. అయితే ఆమె కడపలోనే సోదరుడు ఇంటికి 24వ తేదీన వెళ్లింది. తిరిగి ఆదివారం రాత్రి ఇంటికి వచ్చి చూసే సరికి దొంగలు ఇంటి తాళాలు పగులకొట్టి ఇంట్లోని మూడున్నర తులాల బంగారు నగలు అపహరించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

పండ్ల తోటలను సద్వినియోగం చేసుకోవాలి

వేంపల్లె : ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న పండ్ల తోటల పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం ఖాదర్ వల్లి తెలిపారు. వేంపల్లె వెలుగు కార్యాలయంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు 109 మంది రైతులు 260 ఎకరాల్లో పెంపకానికి దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. హార్టికల్చర్ ఏపీఎం వెంకటేశ్వర్‌రావు, వెలుగు, వ్యవసాయశాఖ సిబ్బంది రాజన్న, బాబు, తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

పులివెందుల	
మారుతి	: ఫిదా
లక్ష్మీ	: వాసుకి
రాఘవేంద్ర	: వైశాఖం
శ్రీనివాస	: గౌతంనంద
సుజాత	: నిన్నుకోరి
వేంపల్లె	
తిరుమల	: డి.జే.
వెంకటేశ్వర	: ఫిదా
నూర్జహాన్	: పటేల్ సర్

నీరుగారుతున్న 'మీకోసం'!

● రోజురోజుకు పెరుగుతున్న అధికారుల నిర్లక్ష్యం ● విధులకు గైర్హాజరు
● నిరాశతో వెనుదిరుగుతున్న లబ్ధిదారులు


మీకోసం కార్యక్రమంలో అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దార్ ప్రసాద్

పులివెందుల టౌన్: ప్రజా సమస్యల పరిష్కారానికి మీకోసం కార్యక్రమం చక్కటి వేదిక. అయితే అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ కార్యక్రమం రోజురోజుకు నీరుగారిపోతోంది. పులివెందుల మున్సిపాలిటీ, మండల పరిధిలోని గ్రామాలలో లక్ష జనాభాకు పైగా ఉన్నారు. ప్రతి గ్రామంలోనూ సమస్యలు, ఆ సమస్యల పరిష్కారం కోసం మీకోసం ఒక వేదికగా భావించి ప్రజలు వస్తుంటారు. తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంఈఓ, విద్యుత్, వైద్యం, హౌసింగ్, వెటర్నరీ, ఆర్‌డబ్ల్యూఎస్, వ్యవసాయం ఇలా అన్ని శాఖల అధికారులు విధిగా మీకోసం కార్యక్రమానికి హాజరుకావాల్సి ఉంది. హాజరుకాని పక్షంలో తహసీల్దార్‌కు తెలియజేయాలి. అయితే సోమవారం పరిస్థితి అందుకు విరుద్ధంగా కనిపించింది. తహసీల్దార్ ఎల్వీ ప్రసాద్ మాత్రమే ఉదయం 10 గంటలకు మీకోసం కార్యక్రమానికి హాజరయ్యారు. వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. 12 గంటలు అవుతున్నా ఏ ఒక్క శాఖకు సంబంధించిన అధికారి కూడా రాకపోవడంతో బాధితులు అక్కడి నుంచి నిరాశతో వెనుదిరిగి వెళ్లారు. సోమవారం ఒక్కరోజు ఇంటి స్థలాల కోసం, పింఛన్ల కోసం, రేషన్‌కార్డుల కోసం వినతిపత్రాలు అందించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి అధికారులు అనాసక్తి కనబరచడం బాధాకరమని ప్రజలు అంటున్నారు. అంతేకాకుండా మీకోసం కార్యక్రమంలో రేషన్‌కార్డులు, పింఛన్లు తదితర సమస్యలపై ఎన్నిమార్లు దరఖాస్తు చేసుకున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. సమస్య పరిష్కరించలేని మీకోసం కార్యక్రమం ఎందుకని పలువురు ప్రశ్నిస్తున్నారు.

ఐదుసార్లు దరఖాస్తు చేసుకున్నా...



ఇప్పటి వరకు ఐదు సార్లు రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నా. అయినప్పటికీ అధికారుల నుంచి ఎటువంటి సమాచారం రావడం లేదు. ఒక సారైతే రేషన్‌కార్డు వచ్చిందని అధికారులు చెప్పారు. అక్కడకు వెళ్లేసరికి రాలేదని చెప్పడంతో వెనుదిరిగాను. మరలా మీకోసం కార్యక్రమంలో అర్జీ పెట్టుకోవాలని తెలిపారు. ఇప్పటి వరకు ఐదు సార్లు దరఖాస్తు చేసుకున్నా ఫలితం లేదు.

– నాగేంద్ర, పులివెందుల.

వందశాతం సబ్సిడీతో జిప్సం, జింక్ పంపిణీ

సింహాద్రిపురం: వందశాతం సబ్సిడీతో రైతులకు జిప్సం, జింక్‌ను పంపిణీ చేయనున్నట్లు ఏఓ బాలగంగాధర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సబ్సిడీ పొందాలంటే రైతులు 2017లో భూసార పరీక్ష కార్డు కలిగి ఉండాలన్నారు. ఆధార్‌కార్డు జిరాక్సుతో వచ్చినట్లయితే ఒక్కొక్కరికి రెండు ప్యాకెట్ల జిప్సం, లేదా ఒక ప్యాకెట్ జింక్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ పంపిణీ బుధవారం ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమవుతుందన్నారు. సింహాద్రిపురంలోని చెన్నారెడ్డి గోడౌన్ వద్ద రైతులు తీసుకోవచ్చన్నారు. 75 టన్నుల జిప్సం, 5 టన్నుల జింక్ మండలానికి అందినట్లు ఏఓ తెలిపారు. ఈ సబ్సిడీ విధానం బయోమెట్రిక్ ద్వారా జరుగుతుందన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌పై ర్యాలీ

వేముల: మండల కేంద్రమైన వేములలో మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్‌పై అవగాహన ర్యాలీ చేపట్టారు. సోమవారం ఎంపీపీ ఉషారాణి ఆధ్వర్యంలో స్థానిక పీహెచ్‌సీ సెంటర్ నుంచి వేముల పురవీధుల్లో ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులతో కలిసి ఎంపీపీ ఉషారాణి, డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, ఎంపీడీఓ రాజశేఖర్‌రెడ్డి, ఎంఈఓ రామ్మోహన్‌రెడ్డిలు ఒకే టీకాతో రెండు వ్యాధులు దూరమవుతాయని నినాదాలు చేశారు. 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలందరికీ ఈ టీకా తప్పనిసరిగా వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

రెండు రోజుల శిక్షణ



సామాజిక తనిఖీ బృందం శిక్షణ కార్యక్రమం

సింహాద్రిపురం: ఉపాధి హామీ పథకంలో పనులను తనిఖీ చేసే సామాజిక తనిఖీ బృందానికి సోమ, మంగళవారాలు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ సోమశేఖర్‌రెడ్డి, ఏపీఓ విజయభాస్కర్‌లు తెలిపారు. ఈ తనిఖీ బృందంలోని వీఎస్‌ఏలకు డీఆర్పీలు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉపాధి హామీలో జరిగిన పనుల పర్యవేక్షణ, పింఛన్లు, స్కాలర్‌షిప్‌లు తదితర వాటిపై సోషల్ ఆడిట్ బృందం తనిఖీ నిర్వహిస్తారు. ఏమైనా లోటుపాట్లు, అవకతవకలు ఉన్నట్లయితే ఈ సామాజిక తనిఖీ బృందం ద్వారా బయటపెట్టడం జరుగుతుంది.

మీజిల్స్, రూబెల్లాను అరికట్టాలి


కరపత్రాలు విడుదల చేస్తున్న తహసీల్దార్ నాగేశ్వర్‌రావు

చక్రాయపేట : మీజిల్స్, రూబెల్లాను అరికట్టాలని డాక్టర్ జ్వాలాపతి, తహసీల్దార్ నాగేశ్వర్‌రావులు తెలిపారు. సోమవారం తట్టుపై కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ తట్టుపై ప్రతిఒక్కరూ అవగాహన కల్పించుకోవాలని, అందరికీ తెలియజేయాలన్నారు. డాక్టర్ జ్వాలాపతి మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు ఉన్న ప్రతిఒక్కరూ ఈ టీకాలు వేయించుకోవాలని, ఆగష్టు 1వ తేదీ నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు నిర్వహిస్తామన్నారు. సీహెచ్ వేణుగోపాల్, సుమత, నాగరత్నమ్మ, విద్యార్థులు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల కృషి ప్రశంసనీయం



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయుల సన్మానంలో జడ్పీటీసీ, హెచ్‌ఎం తదితరులు

సింహాద్రిపురం: ఉపాధ్యాయుల కృషి ప్రశంసనీయమని జడ్పీటీసీ పోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం హిమకుంట్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుల సన్మాన సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ మన పాఠశాలలో గతేడాది ఉపాధ్యాయులు చేసిన అమోఘమైన కృషితో ట్రిపుల్‌ఐటీ సీట్లు సాధించడంలో డివిజన్ స్థాయిలో ప్రథమంగానూ జిల్లా స్థాయిలో తృతీయస్థానంలో నిలిచామన్నారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఉపాధ్యాయుల కృషి ఎంతో అవసరమన్నారు. అలాంటి కృషితోనే ఉత్తమ పంచాయతీగా ఎంపికైన మన పంచాయతీకి ఇది కూడా ఒక గీటురాయి అన్నారు. ఏదేమైనా ఇలాంటి ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లడం బాధాకరమన్నారు. హెచ్‌ఎం రామకృష్ణయ్య మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచడానికి అలాగే పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు తనతో పాటు కృషి చేసిన తోటి ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లడం బాధాకరమన్నారు. అనంతరం బదిలీపై వెళ్తున్న సన్మాన గ్రహీతలు మాట్లాడారు. బదిలీపై వెళ్తున్న వెంకటసతీష్, వెంకటవేమాదేవి, మహబూబ్ బాష, ప్రదీప్, ముసలయ్యలను పూలమాలలతో, మెమెంటోలతో సన్మానించారు. అంతకంటే ముందు ప్రత్యేక విందు భోజనాన్ని ఈ సందర్భంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం

● శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ సతీష్‌రెడ్డి

వేంపల్లె: సీఎం సహాయనిధి పేదలకు వరం లాంటిదని శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ సతీష్‌రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన ఏడుగురు బాధితులకు రూ. 5.72 లక్షల సీఎం సహాయ నిధి నుంచి మంజూరైంది. వేంపల్లెలో ఉన్న సతీష్‌రెడ్డి సోమవారం లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. రోగ పీడితులకు, ప్రమాద బాధితులకు సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతోందన్నారు. పార్టీలకతీతంగా ముఖ్యంగా సహృదయంతో ఆర్థిక సాయం అందిస్తున్నారన్నారు.


చెక్కులు పంపిణీ చేస్తున్న సతీష్‌రెడ్డి

సబ్ సర్ఫేస్ డ్యాం పనులు పరిశీలన


సబ్‌సర్ఫేస్ డ్యాం నిర్మాణ పనులను పరిశీలిస్తున్న తులసిరెడ్డి

వేంపల్లె : వేంపల్లె పాపాగ్ని నదిలో నిర్మిస్తున్న సబ్ సర్ఫేస్ డ్యాం పనులను పీసీసీ ఉపాధ్యక్షుడు తులసిరెడ్డి పరిశీలించారు. సోమవారం పనులు జరుగుతున్న ప్రాంతాన్ని తులసిరెడ్డి సందర్శించి అక్కడి సిబ్బందితో వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాపాగ్నిలో నీటి ప్రవాహాన్ని నదీ గర్భంలో నిల్వ చేసేందుకు సబ్‌సర్ఫేస్ డ్యాంలు నిర్మిస్తున్నట్లు తులసిరెడ్డికి నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న ఇంజనీర్లు వివరించారు. అక్కడి నుంచి గవిమల్లేశ్వరాలయం వద్ద దోబీఘాట్‌ను పరిశీలించి రజకుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ఆంధ్రజ్యోతి
మైదుకూరు
12
కడప ● మంగళవారం 1 ఆగస్టు 2017
మైదుకూరు ● దువ్వూరు ● ఖాజీపేట ● బ్రహ్మంగారిమఠం ● చాపాడు

ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలి

దువ్వూరు : ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా ఉద్యాన పంటలు సాగు చేసేందుకు ప్రోత్సాహక నిధులను సద్విని యోగం చేసుకోవాలని ఉద్యానవన శాఖ దువ్వూరు మండల ఎఈవో కల్యాణ్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఎంపీ డీవో సభాభవనంలో ఉపాధి, వెలుగు ఆధ్వర్యంలో పండ్ల తోటలు నాటేందుకు గుర్తించిన లబ్ధిదారులతో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా తక్కువ పెట్టుబడితో ఉద్యానవన పంటలు సాగు విధానం, పంట సస్యసంరక్షణ చర్యలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో లక్ష్మీనారాయణ, వెలుగు సీసీ జయరాజు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బీపీ సుధాకర్‌రెడ్డి




చైర్మన్‌గా ఎంపికైన బీపీ సుధాకర్, వైస్ చైర్మన్‌గా సయ్యద్ గౌస్ పీర్

మైదుకూరు : మైదుకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా తెలుగుదేశం పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు భూమిరెడ్డి పెద్దిరెడ్డిగారి సుధాకర్‌రెడ్డి ఎంపికయ్యారు. గతంలో అధ్యక్షుడిగా ఉన్న మాచనూరు చంద్ర పదవి కాలం ముగియడంతో 6 నెల లుగా అధికారులు పాలన నిర్వహించారు. కాగా బీపీ పీకుటుంబంలో పెద్దిరెడ్డి కుటుం బంగా మంచి పేరుండేది. ఆయన కుమా రుడు దీపక్‌రెడ్డి జడ్పీటీసీ సభ్యుడిగా పదవి చేపట్టారు. అలాగే మనోహర్‌రెడ్డి గ్రామ సర్పంచ్‌గా కొనసాగారు. కాగా బీపీ సుధా గతంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షు లుగా వ్యవహరిస్తుండేవారు. కాగా ఇప్పుడు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బీపీ సుధా, వైస్ చైర్మన్‌గా సయ్యద్ గౌస్‌పీరా, సభ్యు లుగా చెల్లా రామయ్య, పాపయ్యగారి జయ రాముడు, నాగినేని పుల్లయ్య నాయుడు, మొగిలి రామాంజనేయులు, దకిరేంగుల ఈశ్వరయ్య, గడ్డ జయమ్మ, శకం రామసు బ్బారెడ్డి, పెద్దపోతుల విజయ ప్రతాప్‌నా యుడు, పెరుగు వీరరాఘవులు, బేరి వెంకట రమణారెడ్డి, బాసిరెడ్డి దుగ్గిరెడ్డి, మల్లం వెంకట సుబ్బయ్య, యలవలి వెంకట గోపా ల్‌లు ఎంపిక అయ్యారు. వీరి కాల పరిమితి ఏడాది ఉంటుందని ఈ మేరకు గుంటూరు లోని వ్యవసాయ మార్కెటింగ్ విభాగం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. కాగా విషయం తెలుసుకున్న ఆయన అభిమా నులు మైదుకూరులోని రాయల్ సర్కిల్‌లో సోమవారం సాయంత్రం బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంపిణీ చేపట్టి సంబరాలు జరు పుకున్నారు.

బీపీ సుధా ఎంపికపై పలువురు హర్షం : మైదుకూరు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బీపీ సుధాకర్‌రెడ్డి ఎంపిక పట్ల పలువురు నాయ కులు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు, కార్యదర్శి యస్ యమ్ షరీప్, ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షుడు పిల్లి నాగయ్య, కార్యదర్శి శాంతినగర్ ప్రసాద్, నాయకులు పసల బాల సుందరం, పార్టీ సాంస్కృతికశాఖ జిల్లా అధ్యక్షుడు కొండపల్లి ఉమాకాంత్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు. పార్టీలో ఉంటూ కష్టపడి పని చేసే వారికి ఎప్పుడైన గుర్తింపు ఉంటుందన్నారు.

ఎంఆర్ టీకాలపై అవగాహన ర్యాలీ



చాపాడులో ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

ఖాజీపేట: ఎంఆర్ టీకాలపై ఉద్యమంలా ప్రచారం చేసి బాల బాలికలందరికి టీకా వే యించి ఆరోగ్య వంతులను చేయాలని మం డల వైద్యాధికారి ఎ.ఫణీంద్ర పేర్కొన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నుంచి బస్టాండు కూడలి వరకు ఎంఆర్ టీకాపై వైద్య, ఆశ, అంగన్వాడీ సిబ్బంది సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9నెలలు పూర్తి అయి 15 ఏళ్ల లోపు బాల బాలికలందరికి తప్ప కుండా యంఆర్ టీకా వేయించాలన్నారు. అనంతరం మండలాభివృద్ధి అధికారి టి.ఎస్ అజీముద్దీన్ మాట్లాడుతూ యంఆర్ టీకా వేయించడం వల్ల పిల్లల్లో రెండు వ్యాధు లను దూరం చేయవచ్చన్నారు. ఆగష్టు 1 నుంచి సెప్టెంబర్ 8 వరకు టీకాల కార్య క్రమం జరుగుతుందన్నారు. ప్రతి పిల్లవా డికి టీకా అందించి వారి భవిష్యత్తును కాపాడాలన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్త రణాధికారులు ఎమ్.రాఘవయ్య, పి.శివశం కర్ రెడ్డి, సిహెచ్.ఓ భారతి, అంగన్వాడి సూపర్‌వైజర్లు రెడ్డెమ్మ, సరిత, సావిత్ర తది తరులు పాల్గొన్నారు.

ఎంఆర్ టీకాలు తప్పనిసరి

దువ్వూరు: 9నెలల నుండి 15 సంవత్సరాల లోపు పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిస రిగా వేయించాలని దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఎంఆర్ వ్యాక్సిన్‌పై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు స్థానిక ఆరోగ్య కేంద్రం నుంచి దువ్వూరు ప్రధాన కూడలి వరకు మండల అధికార యం త్రాంగం విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లా డుతూ ప్రభుత్వం తట్టు, రూబెల్లా వ్యాధులు ప్రబలకుండా, వాటి ద్వారా సంక్రమించే వ్యాధులను పూర్తిగా నయం చేసేందుకు ఎంఆర్ టీకాలను ప్రవేశపెట్టిందని, ఆగష్టు 1 నుంచి సెప్టెంబరు 8 వరకు టీకాలు వేయడం జరుగుతుందన్నారు. మండలం లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి టీకాలు వేస్తారని, ఈ అవకాశాన్ని వినియో గించుకోవాలన్నారు. తహసీల్దారు రవిశంకర్ రెడ్డి, ఎంపీడీవో ఏవీ రమణారెడ్డి, ఎంఈవో సుబ్బరాయుడు, సర్పంచ్ దండు విజయ మ్మ, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంఆర్‌టీకాతో పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం

బ్రహ్మంగారిమఠం : ప్రభుత్వం ఇటీవల పిల్లల భవిష్యత్తుకొరకు ప్రవేశపెట్టిన ఎంఆర్ టీకాను పిల్లలకు తప్పక వేయించాలని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం హెల్త్‌అసిస్టెంట్ రామతీర్థం పేర్కొన్నారు. సోమవారం చెంచ య్యగారిపల్లె పాఠశాలలో వారు ప్రధానోపా ధ్యాయుడు ఖదీర్‌బాషా పర్యవేక్షణలో గ్రామం లోని అంగన్వాడీ, ఆశ వర్కర్లచేత ర్యాలీ నిర్వ హించారు. గ్రామంలోని పిల్లలందరికీ ఎంఆ ర్‌టీకాను కచ్చితంగా వేయించాలని గ్రామప్ర జలకు వారు అవగాహన సదస్సు కల్పించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్వాడీటీచర్లు, విద్యా ర్థులు పాల్గొన్నారు.

టీకాపై వైద్య సిబ్బంది ర్యాలీ

చాపాడు: మండల కేంద్రమైన చాపాడులో సోమవారం వైద్యాధికారిణి రేఖా, సూపర్‌వై జర్లు సరస్వతి, రాజన్నలు ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా రేఖా మాట్లాడుతూ తల్లిదండ్రులు వారి పిల్లలకు రూబెల్లా టీకాను వేయించాలన్నారు. ఒకే టీకాతో రెండు వ్యాధులు నయం అవుతాయన్నారు. మండలంలో మొత్తం 6,637 మంది విద్యా ర్థులు ఉన్నట్లు చెప్పారు. వైద్య సిబ్బంది బిడ్డలను కాపాడాలి, ఆరోగ్యం పొందాలి అనే నినాదాలు చేశారు. ఆగస్టు 1 నుంచి సెప్టెం బరు 8వ తేదీ వరకు గ్రామాల్లో టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం 15 బూతులు, 60 మంది సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ ఎంలు బాస్కర్, రమేష్ తదితరులు పాల్గొ న్నారు.

నకిలీలపై కొరడా ఝులిపిస్తాం....!



తనిఖీ చేస్తున్న ఎ.డి.శ్రీనివాసులు, ఏవో ఓబులేసు

ఖాజీపేట: నకిలీ ఎరువులు, విత్తనాలపై నిఘాపెట్టామని, వాటిని ప్రోత్సహించిన, అమ్మినవారిపై కఠిన చర్యలు తప్పవని బద్వే ల్ ఎ.డి.శ్రీనివాసులు పేర్కొన్నారు. ఖాజీపేట లోని ఎరువులు, విత్తనాల షాపులను సోమ వారం మండల వ్యవసాయాధికారి జి.పి.ఓ బులేసుతో కలిసి ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన గ్రోమోర్ సెంటర్‌లో అనుమతి లేని 73 క్యారీబ్ 96 బ్యాగులు ట్యామ్ కాపర్ ఎరువు లను సీజ్ చేశామన్నారు. వీటి విలువ దాదాపు లక్షకు పైగా వుంటుందన్నారు. అనుమతి పొందిన తర్వాత వాటిని అమ్ముకోవాల న్నారు. ఎవరైనా రైతులను మోసం చేస్తే లైసెన్సులు రద్దుచేయడమే కాకుండా కేసు నమోదు చేస్తామన్నారు. నకిలీ పురుగు మందులు గాని, విత్తనాలు కాని అమ్మినట్లు రుజులు అయితే వారిని జైలుకు పంపిస్తామన్నారు.

నేటి నుంచి గ్రామసభలు

దువ్వూరు : ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం ద్వారా ఇళ్లు మంజూరైన లబ్ధిదారులను గుర్తించేందుకు నేటి నుంచి 7వ తేదీ వరకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఏవీ రమణారెడ్డి తెలిపారు. మండల వ్యాప్తంగా 23 గ్రామ పంచాయతీ ల్లోని లబ్ధిదారులను గుర్తించేందుకు ఎంపీ డీవో, తహసీల్దారు రెండు టీంలుగా ఏర్పడి నిజమైన లబ్ధిదారులను గుర్తించేందుకు గ్రామసభలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి.

మైదుకూరు	9985402559
మైదుకూరు రూరల్	9966229965
ఖాజీపేట	9440925739
దువ్వూరు	9908951022
చాపాడు	8143585271
బ్రహ్మంగారిమఠం	8008965652

యలవలి గోపీ ఎంపికపై పలువురు హర్షం



యలవలి గోపి

మైదుకూరు : మైదుకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరక్టర్‌గా ఆర్యవైశ్యసంఘం మాజీ మండల అధ్యక్షుడు యల వలి వెంకట గోపాల్ ఎంపికపై ఆ సంఘం నాయకులు వేర్వేరు ప్రకటనలల్లో హర్షం వ్యక్తం చేశారు. ఆర్యవైశ్య సభ అధ్యక్షుడు తల్లం వెంకట సుబ్బయ్య, యువజన సంఘం అధ్యక్షుడు సూరిశెట్టి ప్రసాద్, వాసవీక్లబ్ డిప్యూటీ గవర్నర్ తల్లం సుధాకర్, వాసవీ, వనితా క్లబ్ అధ్యక్షులు ఇమ్మడిశెట్టి సతీష్, తల్లం శ్రీదేవి, ఆర్యవైశ్యసభ సహాయ కార్యదర్శి టీవీ యన్ ప్రసాద్‌లు యలవలి గోపి ఎంపికపై హర్షం వ్యక్తం చేశారు. ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించిన పార్టీ ఇన్‌ఛార్జ్ పుట్టా సుధాకర్‌యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రం



ఉపాధ్యాయురాలను సన్మానిస్తున్న డీఎల్ సుభద్రమ్మ

ఖాజీపేట: ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైన దని, పిల్లలు భవిష్యత్తు వారి చేతుల్లోనే వుంటుందని మాజీ మండలాధ్యక్షురాలు డీఎల్ సుభద్రమ్మ పేర్కొన్నారు. స్థానిక బాలి కల ఉన్నతపాఠశాలలోని 14మంది ఉపాధ్యా యులు బదిలీలపై వెళ్లారు. వారికి సోమ వారం వీడ్కోలు సన్మానసభ ఏర్పాటు చేశారు. ఈ సభకు ఆమె ముఖ్య అతిథిగా హాజర య్యారు. బదిలీపై వెళ్లే ఉపాధ్యాయురాలను ఆమె సన్మానించారు. విద్యార్థులకు కష్టపడి విద్యాబుద్ధులు నేర్పించాలన్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరాలన్న ఉపాధ్యాయుల కృషి అవసరం అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

మైదుకూరు	
విజయ్	: నిన్నుకోరి
భారత్	: శమంతకమణి
వెంకటేశ్వర : డీజే (దువ్వాడ జగన్నాథం)	
ఖాజీపేట	
రాజ్	: ఫిదా
దువ్వూరు	
రాయల్	: శతమానం భవతి

విద్యార్థుల అభివృద్ధే ఉపాధ్యాయుల లక్ష్యం



బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

బ్రహ్మంగారిమఠం : పాఠశాలల్లో చదువు తున్న విద్యార్థుల అభివృద్ధే ఉపాధ్యాయుల లక్ష్యమని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఓబులరెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక జిల్లాపరిషత్తు బాలుర ఉన్నత పాఠశాలలో ఇటీవల బదిలీఅయిన 9మంది ఉపాధ్యాయు లకు ఘనంగా వీడ్కోలు సభను నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది ఒక్క బడిపంతులేనని ఆయన తెలిపారు. అనంతరం బదిలీ అయిన ఉపాధ్యాయులు ఆర్ఎం నరసింహారెడ్డి పీసీపల్లె జడ్పీహెచ్ఎ స్ పాఠశాలకు, వై.సుబ్బరాయుడు రేఖల కుంట, పి. వీరనారాయణ చెంచయ్యగారి పల్లె, పి. నరసింహులు వనిపెంట, ఎస్. సుధాకర్‌రావు మల్లేపల్లె, ఎం. శేషయ్య, వని పెంట, పి.సరస్వతమ్మ ఖాజీపేట, ఎంఎల్ రామ్‌నాయక్ పిడి వనిపెంటకు 9మంది ఒకే సారి బదిలీకావడం పాఠశాలలో 3వ సారి అని ఆయన తెలిపారు. ఓబుళరెడ్డి ఆధ్వ ర్యంలో బదిలీ అయిన టీచర్లకు ఘనంగా సన్మానకార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

నేటి నుంచి హౌసింగ్ గ్రామసభలు

మైలవరం: మండలంలో జరిగిన స్మార్ట్‌పల్స్, ఇంటింటి సర్వేలలో భాగంగా మండలానికి సంబంధించి 5,122 మంది ఇళ్లు కావాలని తెలిపారని, ఇందుకు గ్రామసభలు నిర్వహించనున్నట్లు హౌసింగ్ ఏఈ బ్రహ్మానందరెడ్డి తెలిపారు. ఆగస్టు 1న దొమ్మరనంద్యాల, వేపరాల, 2న కర్మలవారిపల్లె, చిన్నకొమెర్ల, 3న పెద్దకొమెర్ల, నవాబుపేట, 4న కల్లుట్ల, తలమంచిపట్నం, 5న బెస్తవేముల, వద్దిరాల, 7న ముద్రపంది, దొండియం, 8న రామచంద్రాయపల్లె, ఎం.కంబాలదిన్నె, 9న లింగాపురం, పొన్నంపల్లె, 10న తొర్రివేముల, నార్జాంపల్లె, 11న మైలవరంలలో గ్రామసభలుంటాయని తెలిపారు.

ఎంఆర్ టీకాను తప్పక వేయించండి

జమ్మలమడుగు రూరల్: ప్రతి తల్లి దండ్రులూ తమ పిల్లలకు ఎంఆర్ టీకాను తప్పక వేయించాలని జమ్మలమడుగు నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ తాతిరెడ్డి తులసి సూచించారు. ఇందులో భాగంగా సోమవారం ఉదయం జమ్మలమడుగులో విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది, డాక్టర్లు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తట్టు, పొంగు టీకాలు 9 నెలల చిన్నారుల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలకు తప్పక వేయించాలన్నారు. ఈ మందులు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లలో ఉచితంగా అందిస్తారన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో కూడా ఈ టీకాలు వేస్తారన్నారు. మెడికల్ ఆఫీసర్ సుజాత మాట్లాడుతూ రూబెల్లా గర్భస్థ, నవజాత శిశువులపై అధిక ప్రభావం చూపుతుందన్నారు. నగర పంచాయతీ కమిషనర్ లక్ష్మిరాజ్యం, తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీడీవో మల్లయ్య, ఎంఈవో చిన్నయ్య, సీడీపీవో ముంతాజ్ బేగం, ప్రభుత్వ బాలికల హైస్కూలు విద్యార్థినులు, వైద్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఎంఆర్ టీకా విజయవంతానికి అందరూ సహకరించాలి

ముద్దనూరు: మిజల్స్, రూబెల్లా టీకా కార్యక్రమం విజయవంతానికి ప్రతి ఒక్కరు సహకరించాలని డాక్టర్ సృజన తెలిపారు. మిజల్స్, రూబెల్లాపై సోమవారం వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయ సూపరెంటెండెంట్ రమణయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి, సీహెచ్ చంద్రశేఖర్, హెల్త్ సూపర్‌వైజర్ వరప్రసాద్, రాహేలమ్మ, ఏఎన్ఎంలు, అంగన్వాడీవర్కర్లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

కొండాపురం భూమిని స్థానికులకే ఇవ్వాలని వినతి



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉపసర్పంచు తదితరులు

కొండాపురం : కొండాపురం పంచాయతీ పరిధిలో ఉన్న భూమిని స్థానికులకే ఇవ్వాలంటూ కొండాపురం ఉపసర్పంచు విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో కొండాపురం గ్రామస్థులు సోమవారం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందించారు. ప్రస్తుతం కొండాపురం పంచాయతీలో ముచ్చుమర్రి పునరావాస కేంద్రానికి భూమిని కేటాయించారన్నారు. కొండాపురం మేజర్ పంచాయతీ కాబట్టి ఈ భూమిని తమకే కేటాయించాలని గ్రామస్థులు కోరారు. కొండాపురం చుట్టుపక్కల ప్రాంతంలో స్థలాలన్నీ ఖాళీ అవుతున్నందున తమ పంచాయతీ పరిధిలోనే భూమిని కొండాపురం వారికే పునరావాసం కేటాయించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. కొండాపురం పట్టణంలో అన్ని వర్గాల వారికి చెందిన సుమారు 2వేల కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, తమ పంచాయతీకి చెందిన భూమిని మరొకరికి కేటాయిస్తే తాము వేరే చోటికి వలస వెళ్లే పరిస్థితి ఉంటుందన్నారు. ఈనెల 3వ తేదీ జిల్లా కలెక్టర్‌తో మరోసారి మాట్లాడతామని ఆ తర్వాత తమ కార్యచరణను ప్రకటిస్తామని ఉపసర్పంచు, గ్రామస్థులు తెలిపారు. మాల మహానాడు ప్రధాన కార్యదర్శి మనోహర్ బాబు, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, పాత కొండాపురం, కొండాపురానికి చెందిన సుమారు 300 మంది ప్రజలు పాల్గొన్నారు.

కళాశాలల అభివృద్ధికి చెక్కుల పంపిణీ



చెక్కును అందజేస్తున్న దృశ్యం

జమ్మలమడుగు రూరల్: జమ్మలమడుగు పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో సోమవారం సాయంత్రం టాస్ సంస్థ సభ్యుడు గుద్దేటి నరసింహారెడ్డి, శ్రీనివాసరెడ్డి, గంగిరెడ్డి రామమోహన్‌రెడ్డి, డాక్టర్ ఎం.ఎల్.నారాయణరెడ్డి కళాశాలలో కంప్యూటర్లు ఏర్పాటుకు రూ.60 వేలు చెక్కును ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ బండారు శ్రీనివాసులకు అందజేశారు ఈ సందర్భంగా వారు మట్లాడుతూ పేద విద్యార్థులకోసం టాస్ సంస్థ మంచి కార్యక్రమాలు చేపడుతోందన్నారు. అలాగే పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాలలో సమావేశం ఏర్పాటు చేసి కళాశాల ప్రిన్సిపాల్ హనుమంతరావుకు రూ.40 వేలు చెక్కును అందజేశారు. కళాశాల ప్రాంగణంలో జంతువులు రాకుండా నిరోధానికి గేటు ఏర్పాటు కోసం ఈ డబ్బులు అందజేసినట్లు వారు తెలిపారు. మెడిసిన్‌లో ప్రభుత్వ కళాశాలలో టైలర్ కుమార్తె సీటు సాధించినందుకు రూ.25 వేల చెక్కును అందజేశారు. అందరూ బాగా చదువుకోవాలని ప్రభుత్వ కళాశాలలకు మంచి ర్యాంకులు సాధించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

జమ్మలమడుగు రూరల్: ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం జమ్మలమడుగులో తహసీల్దారు కార్యాలయం ఎదురుగా చేస్తున్న ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్ష 12వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు ఆర్.రామారావు, అంబవరం పెద్ద గురప్ప, చెన్నప్ప, ఓబులేసు, చిన్న అంకాలుతో పాటు మరికొంత మంది దీక్షలో కూర్చున్నారు. సీఎం చంద్రబాబు కళ్లు తెరచి ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉండాలన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు చంద్రకుమార్, పుల్లన్న, వెంకటేష్, పాపోడు తదితరులు పాల్గొన్నారు.

బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేసిన గ్రామ ప్రజలు

ముద్దనూరు: ఉప్పలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బదిలీ అయిన ఉపాధ్యాయులకు సోమవారం గ్రామస్థులు ఘన సన్మానం చేశారు. ఉన్నత పాఠశాలలో 10 మంది ఉపాధ్యాయులు ఉండగా 7 మంది ఉపాధ్యాయులు బదిలీ అయ్యారు. ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరనాయక్, సోషియల్ ఉపాధ్యాయుడు వెంకటరెడ్డి ,గణితం ఉపాధ్యాయులు గొల్లమందల వెంకటరమణ, గిద్దలూరు వెంకటరమణ, ఆంగ్లం ఉపాధ్యాయురాలు మహబూబ్ బీ, హింధీ ఉపాధ్యాయురాలు మదీనాబీ, పీడీ మాధవరెడ్డిలు బదిలీ అవగా ప్రజలు ,విద్యార్థులు ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేసి, వీడ్కోలు పలికారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని ఇరువురికి గాయాలు

మైలవరం:మండలంలోని జమ్మలమడుగు-తాడిపత్రి ప్రధాన రహదారిలోని దన్నవాడ గ్రామ సమీపంలో ఆదివారం రాత్రి ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న సంఘటనలో కర్నూలుజిల్లా కొలిమిగుండ్ల మండలం నాగిశెట్టిపల్లె గ్రామానికి చెందిన ధనుంజయ నాయక్, భీముడునాయక్, రాముడు నాయక్‌లకు గాయాలు అయినట్లు తలమంచిపట్నం పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం మేరకు జమ్మలమడుగు ఆర్టీసీ డిపోకు చెందిన ఎపి.29.జెడ్.2019 నంబరుగల బస్సు కొలిమిగుండ్ల నుంచి జమ్మలమడుగుకు వస్తుండగా అలాగే జమ్మలమడుగు వైపు నుంచి మూడె రాముడునాయక్, ధనుంజయనాయక్, భీముడు నాయక్‌లు ద్విచక్ర వాహనంపై తమ స్వ గ్రామం అయిన నాగిశెట్టిపల్లెకు వెళుతుండగా దన్నవాడ గ్రామ సమీపంలోకి రాగా ముందు ట్యాంకు తగిలించుకుని వెళుతున్న ట్రాక్టర్ అడ్డు రాగా తప్పించబోయి బస్సు డ్రైవరు సుబ్బరాయుడు ద్విచక్ర వాహనాన్ని ప్రమాదవశాత్తు ఢీకొనడంతో ఒకరికి కాళ్లు విరిగిపోగా మరొకరికి గాయాలు అయ్యాయి. వెంటనే జమ్మలమడుగు ప్రభుత్వ ఆస్పత్రికి 108 ద్వారా తరలించారు. వారికి చికిత్సలు చేసి మెరుగైన చికిత్సల కోసం కడపకు తరలించారు. ప్రమాదానికి గురైన ఆర్టీసీ బస్సును తలమంచిపట్నం పోలీసుస్టేషన్ ఆవరణంలో ఉంచారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తలమంచిపట్నం ఏఎస్ఐ పి.సుబ్బారెడ్డి తెలిపారు.

హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhra Jyothi

● మీ సమస్యలుంటే ఈ కింది నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరు.

- ఎర్రగుంట్ల - 9441112349
- ముద్దనూరు - 8099575259
- జమ్మలమడుగుటౌన్ - 9948300003
- జమ్మలమడుగురూరల్- 9848855313
- మైలవరం - 9912265711
- పెద్దముడియం - 9494835608
- కొండాపురం- 9440941345

సినిమా గైడ్

జమ్మలమడుగు

టీపీఆర్:	దండుపాళ్యం
టీఎన్ఆర్:	ఫిదా
సాయిరాం :	దువ్వాడ జగన్నాథమ్

భార్యను హత్యచేసిన భర్త?



చిత్రావతి నదిలో బయటపడ్డ నాగమ్మ అస్థిపంజరం, (ఇన్‌సెట్) నాగమ్మ (ఫైల్)

కొండాపురం : పట్టణంలోని ఏకలవ్యనగర్‌కు చెందిన నాగమ్మ (30) అనే వివాహితను తన భర్త నాగేష్ హత్య చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నాగమ్మ జూలై 11న తప్పిపోయినట్లు ఫిర్యాదు చేశారు. వాస్తవంగా సంవత్సరం కిందటే నాగమ్మను హత్యచేసినట్లు పోలీసులు కనుగొన్నారు. కొన్ని ఆధారాల ద్వారా సోమవారం పొట్టిపాడు - బెడుదూరు మధ్యగల చిత్రావతి నదిలో ఆమె మృతదేహాన్ని పూడ్చిన ప్రదేశాన్ని కనుగొన్నారు. దీంతో పూడ్చిన ప్రదేశంలో నుంచి అస్థిపంజరం బయటపడింది. భర్త నాగేష్ చేతిలోనే ఆమె సంవత్సరం కిందట హత్యకు గురైనట్లు పోలీసులు భావిస్తున్నారు. ఇందుకు వివాహేతర సంబంధమే కారణమై ఉండవచ్చునని పోలీసులు అభిప్రాయపడుతున్నారు. నాగమ్మ భర్త నాగేష్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

8న మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం

పెండ్లిమర్రి: మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 8వ తేదీన జరుగుతుందని ఎంపీపీ అనురాధ తెలిపారు. అలాగే సంబంధిత మండల అధికారులందరూ వారి శాఖలకు సంబంధించిన తగు సమాచారంతో హాజరు కావాలని కోరారు.

హలో.. ఆంధ్రజ్యోతి
Hello Andhra Jyothi

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి.

కమలాపురం రూరల్	9618839425
వల్లూరు	7989554548
పెండ్లిమర్రి	9550811311
వీఎన్‌పల్లె	9490987063
సీకే దిన్నె	9866078351
చెన్నూరు	9966813830

ఎంఆర్ వ్యాక్సిన్‌తో సంపూర్ణ ఆరోగ్యం

15ఏళ్లలోపు చిన్నారులందరికీ అందాలి ● అపోహలొద్దు.. దుష్పరిణామాలుండవు...

చెన్నూరు: మీజల్స్, రూబెల్లా (ఎంఆర్) వ్యాక్సిన్‌తో 15ఏళ్లలోపు చిన్నారులకు ప్రాణాంతకవ్యాధులు రావడాన్ని అరికట్టి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందిస్తుందని సీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసులరెడ్డి అన్నారు. ఎంపీడీవో సభాభవనంలో సోమవారం ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ, ఆశ, వైద్యఆరోగ్యసిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అందించే ఎంఆర్ వ్యాక్సిన్‌ను 9 నెలలనుంచి 15 ఏళ్లలోపు చిన్నారులకు ఇవ్వాలన్నారు. తట్టు, గవదబిల్లలు వైరస్ వల్ల వస్తాయని, ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తాయన్నారు. సాధ్యమైనంతవరకు పూర్తిస్థాయిలో ఈ వ్యాధులు ఎంఆర్ వ్యాక్సిన్‌తో నివారించవచ్చన్నారు. ఎంపీడీవో మహబూబ్‌బీ మాట్లాడుతూ ఎంఆర్ వ్యాక్సిన్‌పై అపోహలు వద్దన్నారు. వ్యాధులను అరికట్టడమే తప్ప ఎలాంటి దుష్పరిణామాలు వుండవన్నారు. ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు దగ్గరుండి ఈ వ్యాక్సిన్ వేయించాలన్నారు. ఎంఈవో క్రిష్ణమూర్తి మాట్లాడుతూ మండలంలో 9నుంచి 15ఏళ్లలోపు చిన్నారులు 11470మంది వున్నారన్నారు. అలాగే ఉపాధ్యాయులు ఎంఆర్ వ్యాక్సిన్‌పై ఆయా పాఠశాలలో సమావేశాలు ఏర్పాటుచేసి విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ నేత బుజ్జన్న, హెల్త్ ఎడ్యుకేటర్ జయరాం, సూపర్‌వైజర్ రామాంజులరెడ్డి, మాధవీలత పాల్గొన్నారు. అనంతరం వ్యాక్సిన్‌పై ర్యాలీ నిర్వహించారు.

ప్రతి పిల్లవాడికి వేయించాలి

వల్లూరు: మీజిల్స్, రూబెల్లా టీకాను ప్రతి ఒక్క పిల్లవాడికి తప్పనిసరిగా వేయించాలని ఎంపీడీవో సాంబశివారెడ్డి అన్నారు. సోమవారం ఎంఆర్ టీకా గురించి ర్యాలీని, సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కస్తూరిబా పాఠశాల సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ జిల్లాలో తట్టు మరణాలు ఎక్కువగా సంభవిస్తున్నాయని, ఈ టీకా వేస్తే చాలా మంచిదని, పిల్లవానికి ఒక వజ్రాయిధంలాంటిదన్నారు. వేసిన టీకాకు సంబంధిత వైద్య అధికారి ద్వారా ధృవీకరణ పత్రాన్ని తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ లక్ష్మీప్రసన్న, స్థానిక డాక్టర్ లక్ష్మీ, ఎంఈవో లిల్లెమ్మ, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



వల్లూరులో ర్యాలీ చేస్తున్న విద్యార్థినులు, అధికారులు

మీజల్స్‌ను తరిమికొట్టండి

పెండ్లిమర్రి: మీజల్స్‌ను తరిమికొట్టి రూబెల్లాను అరికట్టాలని పెండ్లిమర్రి వైద్యాధికారి బాలకొండ్రాయుడు, ఎంపీడీవో మల్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఎంఆర్ టీకాను పిల్లలకు వేయించాలని విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తట్టును తరిమికొడదాం

సికెదిన్నె: తట్టు, రూబెల్లా వ్యాధులను దేశం నుంచి తరిమికొడదామని తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీవో రామచంద్రారెడ్డి, వైద్యాధికారి శ్రీనివాసులు తెలిపారు. మండల కేంద్రమైన చింతకొమ్మదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ర్యాలీ నిర్వహించి సోమవారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఎంఆర్ టీకాతో పిల్లల బంగారు భవిష్యత్తు ఆనందమయంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపటి నుంచి అర్హుల ఎంపికకు గ్రామసభలు

చెన్నూరు: స్మార్ట్ పల్స్ సర్వేలో ఇళ్లు లేవంటూ చెప్పిన వారిలో అర్హుల ఎంపికకు ఆగస్టు 2వ తేదీ నుంచి ఆయా గ్రామ పంచాయతీలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మహబూబ్‌బీ తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గృహనిర్మాణ శాఖ ఏఈ గోపాలక్రిష్ణతో కలిసి సోమవారం ఆమె మాట్లాడారు. మండల వ్యాప్తంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు సంబంధించి సర్వేలో 2367 మంది తమ పేర్లు నమోదు చేసుకున్నారన్నారు. కాగా 2016-17 సంవత్సరానికిగాను 259 పక్కా ఇళ్లు, 2017-18కు గాను 403ఇళ్లు మంజూరయ్యాయన్నారు. అయితే స్మార్ట్ పల్స్ సర్వేలో ఇళ్లు లేవని చెప్పిన 2367 మందిలో ఎంత మంది అర్హులో గ్రామసభల్లో తెలియపరచడం జరుగుతుందన్నారు. గ్రామసభలు ఆగస్టు 2న కొక్కరాయపల్లె, శివాలపల్లె, ఉప్పరపల్లె, 5న బయనపల్లె, బలసింగాయపల్లె, 7న గుర్రంపాడు, ముండ్లపల్లె, 8న రామనపల్లె, రాచినాయపల్లె, చెన్నూరు గ్రామాల్లో నిర్వహిస్తామన్నారు.

కమలాపురంలో చోరీ

కమలాపురం రూరల్: మండలంలోని పాత స్టేట్‌బ్యాంకు వద్ద కాలనీలో నివాసముంటున్న రిటైర్డు ఉపాధ్యాయుడు శివరామశర్మ ఇంట్లో చోరీ జరిగినట్లు స్థానికులు గుర్తించారు. వారి సమాచారం మేరకు శివరామశర్మ తన భార్యకు అనారోగ్యంగా వుండడంతో గత వారం చికిత్స కోసం హైదరాబాద్‌కు వెళ్లాడని, సోమవారం ఉదయం ఇంటి తలుపులు తెరిచి వుండటంతో విషయాన్ని స్థానికులు గమనించి బంధువులకు సమాచారమిచ్చారు. విషయం తెలుసుకున్న పోలీసులు పరిశీలించారు. చోరీపై కుటుంబ యజమానులు వచ్చిన అనంతరం పూర్తి వివరాలు తెలియనున్నట్లు సమాచారం.

సినిమా గైడ్

కమలాపురం	
ప్రదీప్	: అంధగాడు
చెన్నూరు	
కృష్ణ	: గౌతమ్‌నంద

సమస్యలు పరిష్కరించకుంటే
భారతి పరిశ్రమ వద్ద ఆందోళన

కమలాపురం రూరల్: మండలంలోని నల్లింగాయపల్లెలో భారతి సిమెంట్ పరిశ్రమకు భూమి కోల్పోయిన రైతుల న్యాయమైన సమస్యలను 15రోజులలోపు పరిష్కరించకుంటే పరిశ్రమ ఎదుట ఆందోళనకు సిద్ధంగా వున్నామని ఎంపీటీసీ సభ్యుడు మల్లారెడ్డి, ఇన్‌చార్జి సర్పంచ్ వెంకటరమణమ్మ, కాంట్రాక్టు ఉద్యోగులు గణపతి, ఓబుల్‌రెడ్డి, ఉత్తమారెడ్డి పేర్కొన్నారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించాలని యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చినా విఫలం చెందారన్నారు. సమస్యలు పరిష్కరిస్తామని అంగీకరించి కొంతమేర పరిష్కరించి మెజారిటీ సమస్యలను పరిష్కరించకుండా నాన్చుతున్నారన్నారు.

ఎర్రగుంట్ల జువారి సిమెంట్ పరిశ్రమ ఇచ్చిన విధంగా రూ.7.50 లక్షలు నష్ట పరిహారం ఎకరాకు అందించాలన్నారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, లేదంటే జరగబోవు పరిణామాలకు భారతి పరిశ్రమ యాజమాన్యం బాధ్యత వహించాల్సి వుంటుందని తెలిపారు.

వర్గీకరణ సాధన ధ్యేయంగా ఉద్యమాలు

కమలాపురం రూరల్: ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని, ఎస్సీవర్గీకరణ సాధించేవరకు ఉద్యమాలు చేపడతామని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గురప్ప మాదిగ అన్నారు. సోమవారం రిలే నిరాహారదీక్షలు 7వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీవర్గీకరణ బిల్లుకు చట్టబద్దత కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు టీడీపీ అధికారంలోకి రాగానే ఎస్సీవర్గీకరణ చేపడుతామని చంద్రబాబు తెలిపారని, కానీ ఇప్పుడు ఆ ఊసే ఎత్తలేదన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో ఎమ్మార్పీఎస్ తరపున అభ్యర్థిని నిలిపి గెలుపునకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో క్రిష్ణయ్య, జయనరసింహులు, బాలస్వామి, గంగయ్య, కదిరయ్య, మల్లేష్, ఆరోగ్యం పాల్గొన్నారు.

పాలిటెక్నికల్ కళాశాలకు సొంత భవనాలు నిర్మించాలి

కమలాపురం రూరల్: ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు సొంత భవనం నిర్మించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కమలాపురం డివిజన్ కార్యదర్శి సాయిసురేష్ మాట్లాడుతూ కమలాపురం ప్రభుత్వ పాలిటెక్నిక్‌కు స్థానిక డిగ్రీకళాశాల సమీపంలో స్థలం కేటాయించిందని, ఇంతవరకు ఎలాంటి పనులు చేపట్టలేదన్నారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ప్రిన్సిపాల్ ఆర్‌జేడీతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు గౌతమ్, రాజశేఖర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉక్కుసాధించే వరకు ఉద్యమం ఆగదు

చెన్నూరు: జిల్లా ఉక్కు కర్మాగారం నిర్మించే వరకు ఉద్యమం ఆగదని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు రాజు అన్నారు. స్థానిక కొత్తరోడ్డు వద్ద హైవే రహదారిపై సోమవారం రాస్తారోకో నిర్వహించారు. ఉక్కు సాధన కోసం ఆర్‌సీపీ 25 రోజులుగా దీక్షలు చేస్తుంటే ప్రభుత్వం ఇంతవరకు స్పందించకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో శివకిశోర్, కిరణ్, ఆర్‌సీపీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఉపాధి పనులపై గ్రామసభలు

పెండ్లిమర్రి: మండల పరిధిలోని 19 గ్రామ పంచాయతీలలో 2016-17 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీ బృందం గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఏపీవో వసుధ తెలిపారు. ప్రజలకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే గ్రామసభల్లో తనిఖీ బృందానికి ఫిర్యాదు చేయాలన్నారు. ఈనెల 2వ తేదీన చెర్లోపల్లె, రంపతాడు, మొయిల్లకాల్వ, నాగాయపల్లె, చీమలపెంట, తుమ్మలూరు, తిప్పిరెడ్డిపల్లె, 4న పాత సంగటిపల్లె, కొత్తగంగిరెడ్డిపల్లె, 5న గంగనపల్లె కొండూరు, కొత్త గిరియంపల్లె, కొత్త సంగటిపల్లె, ఇసుకపల్లె, పెండ్లిమర్రి, వెల్లటూరు, మాచునూరు, 6న గొందిపల్లె, నందిమండలం గ్రామాలలో జరుగుతుందని ఏపీవో తెలిపారు.

ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పనిసరి

వల్లూరు: మండల పరిధిలోని బీచువారిపల్లె ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ బదిలీ అయిన సందర్భంగా గ్రామస్తులు, విద్యార్థులు సన్మానం చేశారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులు తమ బీచువారిపల్లె పాఠశాలను ఎంతో అభివృద్ధి పరిచారని, జిల్లా స్థాయిలో ఎన్నో అవార్డులను తీసుకున్న ఘనత తమ పాఠశాలకే చెందుతుందని, అలాగే గ్రామంలో ఆయన చేసిన సేవలు చాలా అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం గ్రామస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సుధాకర్‌ను సన్మానించారు.

ఓటు నమోదుకు 596 దరఖాస్తులు

వల్లూరు: జూలై నెలలో జరిగిన ప్రత్యేక ఓటర్ల నమోదులో భాగంగా మండల స్థాయిలో 596 దరఖాస్తులు వచ్చాయని డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్ తెలిపారు. అందులో భాగంగా మొత్తం ఓటర్ల దరఖాస్తులు 335 వచ్చాయని, తొలగింపులకు 228 వచ్చాయని, సవరణల కోసం 33 దరఖాస్తులు వచ్చాయని డీటీ ఒక ప్రకటనలో తెలిపారు.

చెన్నూరులో 471 దరఖాస్తులు

చెన్నూరు: మండల వ్యాప్తంగా జూలై 1 నుంచి ఓటు నమోదుకు వచ్చిన దరఖాస్తులు 471 వున్నాయని తహసీల్దార్ సత్యానందం తెలిపారు. ఇందులో ఫారం-6 కింద 281, ఫారం-7లో 70, ఫారం-8లో 120 దరఖాస్తులు వచ్చాయన్నారు.

ఎస్‌డబ్ల్యూఎం కోసం స్థలం గుర్తింపు

చెన్నూరు: చెత్త నుంచి సంపద సృష్టిద్దామన్న దానికి నిదర్శనంగా మండలంలో సాలీడ్ వెల్త్ మేనేజ్‌మెంట్ కోసం స్థలాన్ని ఎంపిక చేసి తహసీల్దార్ వైఎస్ సత్యానందం తనకు అందించినట్లు ఎంపీడీవో మహబూబ్‌బీ తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలో ఇంతవరకు ఎస్‌డబ్ల్యూఎంకు స్థలం కొరత వుండేదన్నారు. తహసీల్దార్ ప్రస్తుతానికి ఉప్పరపల్లె, బయనపల్లె, శివాల్‌పల్లె గ్రామాల్లో 20 సెంట్లు వంతున కొక్కిరాయపల్లెలో,15 సెంట్లు వంతున స్థలాలు అందించారన్నారు. ప్రస్తుతం అందించిన స్థలాల్లో రేకుల షెడ్డు, వర్మీకంపోస్టు ఏర్పాటు చేస్తామని ఎంపీడీవో తెలిపారు.

పేద విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

చక్రాయపేట : సురభి నాగులగుట్టపల్లె జడ్పీ హైస్కూల్‌లో వేంపల్లె మండలం ముసల్‌రెడ్డిపల్లెకు చెందిన తిరుపతిరెడ్డి పేద విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ దుప్పట్ల పంపిణీ కార్యక్రమం సోమవారం ప్రధానోపాధ్యాయురాలు అనిత చేతులమీదుగా పంపిణీ నిర్వహించారు. దాదాపు 80 మంది పేద విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. దుప్పట్ల పంపిణీ కార్యక్రమంతో పాటు పేద విద్యార్థులకు యూనిఫాం కూడా పంపిణీ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహిళాభ్యున్నతికి విద్య ఎంతో అవసరం

● బీజేవైఎం జాతీయ నాయకుడు నాగోతు రమేష్ నాయుడు ● అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

వేంపల్లె : మహిళల అభ్యున్నతికి విద్య ఎంతో అవసరమని ప్రతి మహిళ సక్రమంగా చదువుకుంటే ఎన్నో అవకాశాలు ఉన్నాయని బీజేవైఎం జాతీయ నాయకుడు నాగోతు రమేష్ నాయుడు తెలిపారు. వేంపల్లెలోని అక్షర బాలికల జూనియర్ కళాశాలలో సోమవారం ఏర్పాటు చేసిన కొత్త విద్యార్థులకు ఆహ్వాన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రమేష్‌నాయుడు మాట్లాడుతూ మహిళలు చదువుకు ప్రాధాన్యత ఇస్తూనే సమాజ హితానికి ఉపయోగపడాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అనంతరం అక్షర జూనియర్ కళాశాలలో కొత్త విద్యార్థులకు ఆహ్వాన సమావేశం అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. పిరమిడ్ ఆకృతుల్లో విద్యార్థుల పరిరక్షణ ఎంతో ఆకట్టుకుంది. చందమామ ఒకటి అన్న షాజియా బృందం చేసిన నృత్యానికి చప్పట్లు మ్రోగాయి. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ విజయభారతి, ప్రిన్సిపల్ భారతి, శ్రీనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాగోతు రమేష్‌నాయుడు, పిరమిడ్ ఆకారంలో విద్యార్థుల ప్రదర్శన

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

ఎరువుల దుకాణాల్లో నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని, రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని మండల వ్యవసాయాధికారి శ్రీవాణి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడారు.

వేముల



ప్ర: మండలంలోని ఎరువు దుకాణాలను తనిఖీ చేస్తున్నారా ?
జ: ప్రతి మూడు నెలల ఒకసారి తనిఖీ చేస్తున్నాం. వేములలో రెండు దుకాణాలున్నాయి. వాటిలో పురుగు మందులు, విత్తనాల దుకాణాలు ఉన్నాయి.
ప్ర: ఈ ఏడాది ఎన్ని క్వింటాళ్ల వేరుశనగ కాయలు మంజూరయ్యాయి?
జ: మండలానికి 3400 క్వింటాళ్ల వేరుశనగ కాయలు మంజూరయ్యాయి. అందులో 1530 క్వింటాళ్లు పంపిణీ చేశాం.
ప్ర: ఇప్పటి వరకు ఎన్ని భూసార పరీక్షలు నిర్వహించారు, ఏఏ గ్రామాల్లో నిర్వహించారు?
జ: ఇప్పటి వరకు భూసార పరీక్ష 10 హెక్టార్ల విస్తీర్ణంలో 2880 మంది మొత్తం 3600 భూసార పరీక్షలు చేశారు. 12 రెవెన్యూ గ్రామాలలో చేశాం.
ప్ర: వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో రైతులకు ఏఏ పరికరాలు ఇచ్చారు ?
జ: ఈ ఏడాది రైతు రథం కింద పెద్ద ట్రాక్టర్లు ఒక్కొక్క రైతుకు టువీల్‌డ్రైవ్ రూ.1.50లక్షల సబ్సిడీ, ఫోర్ వీల్ డ్రైవ్‌కు రూ.2లక్షల సబ్సిడీతో అందించారు. అలాగే గొర్రు, గుంటక, 7 చెక్కలు, 9 చెక్కలు, విత్తనాలు, ఎరువులు మంజూరు చేశారు.
ప్ర: రైతులకు కందులు, మినుములు ఎప్పుడు పంపిణీ చేశారు ?
జ: 20 క్వింటాళ్లు మంజూరయ్యాయి. దాదాపు 9 క్వింటాళ్లు పంపిణీ చేశారు. మినుములు ప్రత్యామ్నాయంగా ఆగష్టు 15 తర్వాత పంటల కింద అలసందలు, మినములు, పెసలు, ఉలవలు పంపిణీ చేశాం.

ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

లింగాల: ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరిగా ఉంటుందని ఎంపీపీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. లింగాల పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న కొండారెడ్డి సోమవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆయనకు ఎంపీడీఓ కార్యాలయంలో ఘనసన్మానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శిగా మండల ప్రజలకు కొండారెడ్డి ఎన్నో సేవలు చేశారన్నారు. ఎంపీడీఓ మాట్లాడుతూ ఇన్నాళ్లు తమతో కలిసి పనిచేసిన కొండారెడ్డి పదవీ విరమణ చేయడం బాధగా ఉందన్నారు. అనంతరం కొండారెడ్డి దంపతులను మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పలువురు నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా కొండారెడ్డి లింగాల, లోపట్నూతల పింఛన్ పొందుతున్న ఎస్సీలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు ఈసీ గంగిరెడ్డి, లింగాల ఎస్ఐ మల్లికార్జునరెడ్డి, ఎంపీడీఓలు మురళీమోహన్, అక్రంబాష, జడ్పీటీసీ అనసూయమ్మ, ఎంపీటీసీ లక్ష్మినారాయణమ్మ, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు

● వార్డుల్లో స్ప్రే చేస్తున్న పంచాయతీ సిబ్బంది

వేంపల్లె : దోమల నివారణకు పంచాయతీ అధికారులు స్ప్రే చేస్తున్నారు. ఇటీవల కాలంలో దోమల బెడద ఎక్కువ కావడంతో స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు రెండు రోజులుగా మురుగుకాల్వల్లో దోమల నివారణకు సంబంధించిన మందును పిచికారీ చేస్తున్నారు. ఒకటో వార్డు నుంచి ఐదో వార్డు వరకు ఈ స్ప్రే చేయించినట్లు ఉపసర్పంచు మునీర్, ఈఓ నాగభూషణంరెడ్డి తెలిపారు. పట్టణంలోని అన్ని మురుగుకాల్వల్లో దోమల మందు పిచికారీ చేయించనున్నట్లు తెలిపారు.

పందుల తరలింపు

వేంపల్లె పట్టణంలో సంచరిస్తున్న పందులను తమిళనాడుకు చెందిన సెల్వమణి బృందం సోమవారం పట్టుకొని తీసుకెళ్లారు. పంచాయతీ అధికారులు సెల్వమణి బృందంను పిలిపించి పోలీసుల బందోబస్తుతో పందులను పట్టించారు.

మొక్కల పెంపకం త్వరగా చేపట్టండి

లింగాల: మండలంలో పండ్లతోటల మొక్కలను త్వరగా నాటుకోవాలని మండల స్పెషలాఫీసర్ నాగరాజు తెలిపారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద మండలంలోని రైతులకు పండ్లతోటలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలంలో మొక్కలు నాటితే తక్కువ నీటితో నాటుకోవచ్చన్నారు. అలాగే మండలానికి మంజూరైన ఫారంపాండ్స్‌ను త్వరగా పూర్తి చేయాలన్నారు. రైతులు మాట్లాడుతూ తమకు ప్రభుత్వం సబ్సిడీతో అందిస్తున్న చీనీ, నిమ్మ, మామిడి తదితర మొక్కలు 200 కి.మీ దూరంలో ఉన్న రైల్వే కోడూరుకు వెళ్లి తెచ్చుకోవాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నామని అధికారులకు తెలిపారు. దీంతో నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో కోడూరు మినహా మరెక్కడా మొక్కలు ఇచ్చేందుకు అవకాశం లేదని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఓ రాఘవేంద్రారెడ్డి, తహసీల్దార్ ఖాసీంఖాన్, వెలుగు ఏపీఎం వెంకటప్ప, ఉపాధి ఏపీఓ జయభారతి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలంటూ వినతి

వేంపల్లె : మూడు రోజులుగా అంధకారంలో ఉన్నామని, విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని మండలంలోని నేలవరం తాండా ప్రజలు ఏడీఈ శ్రీకాంత్‌కు సోమవారం విజ్ఞప్తి చేశారు. ఆ గ్రామంలో గత కొన్నేళ్లుగా విద్యుత్ బిల్లులు చెల్లించకపోవడంతో బకాయిలు పేరుకుపోయాయి. మూడు రోజుల క్రితం విద్యుత్ అధికారులు బిల్లులు చెల్లించలేదని గ్రామానికంతటికి కరెంట్ సరఫరాను నిలిపివేశారు. సోమవారం ఏడీఈ శ్రీకాంత్‌ను కలిసి కరెంటు సరఫరా పునరుద్ధరించాలని విన్నవించారు. ప్రస్తుతం ఉన్న బకాయిలను నెలవారీగా చెలిస్తూ 75 యూనిట్లకు మించి విద్యుత్‌ను ఉపయోగించుకునే వారు నెలనెల బిల్లు చెల్లిస్తామని హామీ ఇస్తే విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తామని స్పష్టం చేశారు. ఆ మేరకు గ్రామస్థులు నెలవారీ పద్ధతుల్లో చెల్లించేందుకు అంగీకరించారు. చెల్లించిన వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తానని ఏడీఈ తెలిపారు. ఏఈ శ్రావన్‌కుమార్ పాల్గొన్నారు.

చైనా వస్తువులను బహిష్కరించాలి

వేంపల్లె : మనదేశ భద్రతకు ఇబ్బందికరంగా వ్యవహరిస్తున్న చైనా వస్తువులను బహిష్కరించాలని, చైనా ఆర్థిక వనరులపై దెబ్బ కొట్టాలని బీజేవైఎం జాతీయ నాయకుడు నాగోతు రమేష్‌నాయుడు ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం వేంపల్లెకు వచ్చిన ఆయన స్థానిక బీజేపీ నాయకులను కలిసి మాట్లాడారు. స్థానిక సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. దేశ ప్రజలంతా దేశ అభ్యున్నతిలో, భద్రతలో భాగస్వామ్యులు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాలి హరిప్రసాద్, డాక్టర్ సుబ్బారెడ్డి, రామచంద్రారెడ్డి, గుణరాజు, మేడా ప్రదీప్, శంకర్‌రెడ్డి, మహిళా నాయకురాలు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న నాగోతు రమేష్‌నాయుడు

విద్యార్థి సంఘాల జోలికి వస్తే...

పులివెందుల టౌన్: విద్యార్థి సంఘాలను విమర్శిస్తూ సంఘాలను తప్పుపడితే విద్యాసంస్థల యజమానులు తమ విద్యా సంస్థలను మూసుకోవాల్సిందేనని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. చాలా వరకు విద్యాసంస్థల యజమానులు ప్రభుత్వ ఉపాధ్యాయులు, వ్యాపారస్తులు పాఠశాలలను నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలో ఒక్క పాఠశాల కూడా ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్వహించడం లేదన్నారు. వీటిపై విద్యాసంస్థలు వారిని ప్రశ్నిస్తే వారు బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని అనడం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా పాఠశాలల యజమానులు నిబంధనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ మహిళా అధ్యక్షురాలు గౌసియా, డిసిసి కార్యదర్శి అశిత్తురెడ్డి, సేవాదళ్ కార్యదర్శి వెంకటేష్ వేముల మండలాధ్యక్షుడు మహేంద్ర, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ విశ్వనాథ్, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి మల్లికార్జునయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఉచితంగా చీనీ మొక్కలు

వేముల: మండలంలోని రైతులకు చీనీ మొక్కలతో పాటు 8 రకాల పండ్ల తోటలకు సంబంధించిన మొక్కలను ఉచితంగా అందిస్తామని ఏపీఓ గురురాజ్ అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సభాభవనంలో పండ్ల తోటల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తప్పకుండా భూసార పరీక్షలు చేయించుకోవాలన్నారు. అలాగే చీనీ పెంపకంలో ఆసక్తి గల రైతులకు చీనీమొక్కలు ఉచితంగా అందిస్తామన్నారు. కావున రైతులు చీనీతోటల సాగుకు సంబంధించి అర్జీలు అందజేయాలన్నారు. అలాగే ఉపాధి హామీ పథకానికి సంబంధించిన పనులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజశేఖర్‌రెడ్డి, ఏఓ శ్రీవాణి, ఏపీఎం ఐపి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పులివెందుల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి చైర్మన్‌గా హేమాద్రిరెడ్డి

పులివెందుల టౌన్: పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రి చైర్మన్‌గా హేమాద్రిరెడ్డి నియమితులయ్యారు. ఎన్నో ఏళ్లుగా టీడీపీలో ఉంటూ పార్టీకి సేవ చేసినందుకు పార్టీ గుర్తించి ఆయనకు పదవి కట్టబెట్టింది. చైర్మన్‌గా హేమాద్రిరెడ్డి ఎన్నికవడం పట్ల టీడీపీ అభిమానులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. త్వరలోనే ఆయన బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే ఆసుపత్రి అభివృద్ధి సభ్యులుగా అంకాళ్‌రెడ్డి, ఎర్రగుడిపల్లె మునెయ్యలను నియమించినట్లు ఆయన పేర్కొన్నారు. తనను నియమించడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.